Published by Telangana
TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. రిపోర్టర్లుగా అపాయింట్మెంట్ అయిన తర్వాత వారికి లైన్ అకౌంట్ కూడా ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9959479375

సంపుటి : 01 సంచిక : 236 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్, ఆదివారం 21-09-2025 పేజీలు : 12 వెల : 2/-

## ప్రజల ఐక్యతకు

# బతుకమ్మ పండుగ నిదర్శనం



- సిఎం రేవంత్ రెడ్డి
- ఆడబిడ్డలందరికీ సిఎం రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు
- వరంగల్‌లోని వెయ్యి స్తంభాల గుడిలో నేడు బతుకమ్మ సంబురాలు ప్రారంభం
- సర్వాంగ సుందరంగా ముస్తాబు
- ఈ వేడుకలకు హాజరు కానున్న మంత్రులు

తెలంగాణ సాముహిక జీవన విధానానికి, కష్టసుఖాలను కలిసి పంచుకునే ప్రజల ఐక్యతకు బతుకమ్మ పండుగ నిదర్శనమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. పూలను పూజిస్తూ ప్రకృతిని ఆరాధిస్తూ మహిళలు అత్యంత వైభవంగా నిర్వహించుకునే గొప్ప పండుగ బతుకమ్మ అని పేర్కొన్నారు. ఆదివారం నుంచి ప్రారంభమవుతున్న బతుకమ్మ పండుగ సందర్భంగా తెలంగాణ ఆడబిడ్డలందరికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయలకు ఆడపడుచుల ఔన్నత్యానికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగను ఆడపడుచులందరూ కలిసి సంతోషంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఎంగిలిపూల నుంచి సద్దుల వరకూ తొమ్మిది రోజులు బతుకమ్మ ఆట పాటలతో అందరూ ఆనందోత్సాహాల మధ్య ఈ పండుగను జరుపుకోవాలన్నారు. రాష్ట్ర ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని, అందరూ ఆనందంగా ఆరోగ్యంగా ఉండాలని గౌరమ్మను రేవంత్‌రెడ్డి ప్రార్థించారు. ప్రకృతితో మమేకమైన తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల ఔన్నత్యాన్ని బతుకమ్మ పండుగ విశ్వవ్యాప్తంగా చాటుతోందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా.దనసరి సీతక్క, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. తెలంగాణ ఆడబిడ్డలందరికీ ఈ సందర్భంగా బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రజలందరి బతుకుల్లో వెలుగులు నింపుతూ, మరింతగా సుఖ సంతోషాలతో జీవించేలా దీవించాలని కోరారు. బతుకమ్మ పండగను సంప్రదాయ బద్ధంగా జరుపుకోవాలని అన్నారు. కాగా ఆదివారం నుంచి ఆడబిడ్డల ఆత్మగౌరవ అడ్డ ఓరుగల్లు గడ్డ మీద బతుకమ్మ సంబురాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోంది. బతుకమ్మ ప్రారంభ వేడుకలకు చారిత్రక వేయి స్తంభాల గుడి సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. ఈ ఆరంభ వేడుకల్లో మంత్రులు జూపల్లి, కొండా సురేఖ, సీతక్క పాల్గొననున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించనున్న బతుకమ్మ వేడుకలు వరంగల్ పట్టణంలోని వెయ్యి స్తంభాల గుడిలో ప్రారంభం కానున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తమ ప్రభుత్వం ఈ ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసిందని వారు తెలిపారు. సకల జనులు, సబ్బండ వర్ణాలు కలిసి ఐక్యత స్ఫూర్తిని చాటేలా రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాలు రూపొందించిందని అన్నారు. చారిత్రక ప్రదేశాలు, ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు, వారసత్వ కట్టడాలు, పర్యాటక ప్రాంతాల్లో తొమ్మిది రోజుల పాటు బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం సన్నహాలు చేసిందని మంత్రులు తెలిపారు. మన తల్లులు, అక్కాచెల్లెళ్లు భక్తి శ్రద్దలతో అలంకరించే బతుకమ్మలు కేవలం పూల సమాహారమే కాదని, అవి తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, సామూహిక జీవన సౌందర్యానికి సజీవ రూపమని పేర్కొన్నారు. చారిత్రక ప్రదేశాలు, ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు, వారసత్వ కట్టడాలు, పర్యాటక ప్రాంతాల్లో 9 రోజుల పాటు బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం సన్నహాలు చేసిందని మంత్రులు పేర్కొన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా ఇదీ బతుకమ్మ ఉత్సవాల షెడ్యూల్ ఈ నెల 21న వరంగల్‌లోని వేయి స్తంభాల గుడిలో సాయంత్రం %-% బతుకమ్మ ఉత్సవాలు ప్రారంభోత్సవం, హైదరాబాద్ శివారులో ఉదయం మొక్కలు నాటడం, ఈ నెల 22న హైదరాబాద్‌లోని శిల్పరామం, మహబూబ్‌నగర్‌లోని పిల్లలమర్రి, ఈ నెల 23న నాగార్జునసాగర్ బుద్ధవనం, ఈ నెల 24న భూపాలపల్లి కాళేశ్వర ముక్తేశ్వర ఆలయం, కరీంనగర్ సిటీ సెంటర్, 25న భద్రాచలం ఆలయంలో, జోగులాంబ అలంపూర్, గద్వాల, హైదరాబాద్ %-% బతుకమ్మ ఆర్ట్ క్యాంప్ స్టేట్ ఆర్ట్ గ్యాలరీ, 26న నిజామాబాద్ అలీ సాగర్ రిజర్వాయర్, ఆదిలాబాద్, మెదక్, నెక్లెస్ రోడ్, హైదరాబాద్‌లో ఉదయం %-% సైకిల్ ర్యాలీ, 27న నెక్లెస్ రోడ్, ట్యాంక్‌బండ్ వద్ద ఉదయం మహిళల బైక్ ర్యాలీ, సాయంత్రం ఐటి కారిడార్, హైదరాబాద్‌లో - బతుకమ్మ కార్నివల్, 28న హైదరాబాద్‌లోని ఎల్బి స్టేడియంలో- గిన్నీస్ వరల్ రికార్డ్ కార్యక్రమం కింద 10,000కి పైగా

మిగతా 2లో



## మహిళాశక్తికి

# వందనం

- త్వరలో మరిన్ని మహిళా సంఘాలకు అవకాశం
- కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం
- మహిళా ' శక్తి' కి ఎన్ని కోట్లయినా ఖర్చు చేస్తాం

మెప్మా ద్వారా 41.51 కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణాలు మొత్తం చెక్కు రూపంలో అందచేస్తున్నామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 8,130 మంది మహిళలు ఈ కార్యక్రమం ద్వారా లబ్ధి పొందుతున్నారని డిప్యూటీ సీఎం వివరించారు. ౧- మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకొని అత్యంత శక్తివంతులుగా ఇదిగేందుకు ఎన్ని కోట్లయినా ఖర్చు చేసేందుకు ఇందిరమ్మ ప్రభుత్వం సిద్ధంగా ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. శనివారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం యూసఫ్ గూడాలో స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పాల్గొన్నారు. హైదరాబాద్ నగరానికి సంబంధించి 63 లక్షల మంది సభ్యులు ఉంటే జిహెచ్ఎంసి పరిధిలో 30 సర్కిల్స్‌లో 50,764 సంఘాల్లో 5,09,957 మంది సభ్యులు ఉన్నారని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ సంఖ్యను రాబోయే రోజుల్లో గణనీయంగా

మిగతా 2లో



# వీసా ఛార్జీల పెంపుదల తెలంగాణకు తీవ్ర నష్టం

- హెచ్-1బీ వీసా రుసుంను ఏటా లక్ష డాలర్లకు పెంచితే కేంద్రం ఎందుకు మౌనం
- హెచ్ 1బీ వీసా పొందేవారిలో 72 నుంచి 73 శాతం మంది భారతీయులే
- ట్రంప్ ఆలోచన తీరు ఆయన ప్రియ మిత్రుడు మోదీకే తెలియాలి
- హెచ్-1బీ వీసా ఫీజును పెంచితే స్పందించకపోవడం వెనుక మర్మమేంటి..?

**హైదరాబాద్:** అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆలోచన తీరు ఆయన ప్రియ మిత్రుడు ప్రధాని మోదీకే బాగా తెలుసని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. హెచ్-1బీ వీసా రుసుంను ఏటా లక్ష డాలర్లకు పెంచితే కేంద్రం ఎందుకు మౌనంగా ఉంటుంది దీని వెనుకున్న మర్మమేంటి? అని శనివారం డా. బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో ఆయన ప్రశ్నించారు. హెచ్ - 1బీ వీసా పొందేవారిలో సుమారు 72 నుంచి 73 శాతం మంది భారతీయులేనని, ఈ ప్రభావం భారత్ పైనే అధికం ఉంటుందని

మిగతా 2లో

# భారత్ యుద్ధానికి దిగితే పాక్‌కు అండగా సౌదీ పోరాటం: ఖవాజ్ ఆసిఫ్

న్యూఢిల్లీ : పాకిస్థాన్-సౌదీ అరేబియా మధ్య ఇటీవలే రక్షణ ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. ఈ ఒప్పందంపై పాక్ రక్షణ మంత్రి ఖవాజ్ ఆసిఫ్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్‌తో ఉద్రిక్తతల సమయంలో సౌదీ అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆసిఫ్ మాట్లాడారు. పాక్‌భారత్ మధ్య ఉద్రిక్తతలు తలెత్తినప్పుడు సౌదీ దళాలు మీకు తోడుగా నిలబడతాయా అన్న ప్రశ్నకు కచ్చితంగా అందులో ఎలాంటి సందేహం లేదని బదులిచ్చారు. పాక్, సౌదీ ఏ దేశాన్ని దురాక్రమణదారుగా పేర్కొనలేదు. ఈ ఒప్పందం కేవలం ఇరువైపులా ఒక రక్షణ గోడలాంటిది. ఇరుదేశాల్లో దేని మీదైనా మరో దేశం దురాక్రమణకు పాల్పడితే సంయుక్తంగా కలిసి పరిష్కరించుకుంటాం. ఈ ఒప్పందం దురుద్దేశంతో చేసుకున్నది కాదు. కానీ ఎవరైనా తమను బెదిరించాలని చూసినప్పుడు కూడా ఇది అమల్లోకి వస్తుంది అని ఆసిఫ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాక్ అణ్వాయుధాలను సౌదీ కూడా ఉపయోగించుకోవచ్చని తెలిపారు. ఈ ఒప్పందంపై భారత విదేశాంగ శాఖ కూడా స్పందించింది. జాతీయ భద్రతతో పాటు ప్రాంతీయ, ప్రపంచ స్థిరత్వంపై ఈ ఒప్పందం పరిణామాలు ఎలా ఉంటాయనే దానిపై అధ్యయనం చేస్తున్నామని

మిగతా 2లో

# భారతీయులకు షాక్ ఇచ్చిన ట్రంప్



2లో

# ప్రజల జేబులు కొట్టడానికే 'రోడ్ సేఫ్టీ సెస్': కేటీఆర్

- కొత్త వాహనాలపై రోడ్ సేఫ్టీ సెస్ విధింపుపై కేటీఆర్ ఆగ్రహం
- ప్రభుత్వ ఖజానా నుంచి నిధులు ఇవ్వకుండా ప్రజలపై భారం మోపడం ఏంటని ఫైర్
- వాహనాన్ని బట్టి రూ. 2 వేల నుంచి రూ. 10 వేల వరకు అదనపు వసూలు



2



# బలహీన ప్రధాని నిర్వాకంతోనే వీసా పిడుగుపాటు: ఖర్గే

**హైదరాబాద్ :** హెచ్1బి వీసాలపై అమెరికా అధ్యక్షులు ట్రంప్ పిడుగుపాటు నిర్ణయం బలహీన ప్రధాని చేతకానితనమే అని కాంగ్రెస్ పార్టీ ఘాటుగా స్పందించింది. ప్రధాని మోడీ తరచూ కీలక విషయాలపై ఏదో వ్యూహాత్మకం అన్నట్లు నిమ్మకునీరెత్తినట్లుగా వ్యవహరించడం, వాగ్ధాడంబర ప్రేలాపనలకు దిగడం పరిస్థితిని విషమింపచేసిందని కాంగ్రెస్ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే విమర్శించారు. మోడీ వ్యవహార శైలి దేశానికి భారం అవుతోందని, యువతపై ప్రభావం

మిగతా 2లో

# రాజకీయాల్లో తొక్కుకుంటూ వెళ్లాల్సిందే:



2

# ప్రజల ఐక్యతకు బతుకమ్మ పండుగ నిదర్శనం

మహిళలతో 50 అడుగుల బతుకమ్మ ఏర్పాటు, ఈ నెల 29న హైదరాబాద్‌లోని పీపుల్స్ ప్లాజా వద్ద %-% ఉత్తమ బతుకమ్మ పోటీలు, నరస్ ఫెయిర్‌లో, రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్స్, హైదరాబాద్ సాఫ్ట్‌వేర్ ఎంటర్‌ప్రైజెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్, రంగారెడ్డి ప్రాంతంలో %-% బతుకమ్మ కార్యక్రమం, పోటీలు నిర్వహిస్తారు. ఈ నెల 30న ట్యాంక్‌బండ్‌పై %-% గ్రాండ్ ఫ్లోరల్ పరేడ్, వింటేజ్ కారు ర్యాలీ, బతుకమ్మ లైటింగ్ ఫ్లోట్స్, ఐకెబానా %-% జపనీయుల ప్రదర్శన, సెక్రటేరియట్ వద్ద 3డి మ్యాప్ లేజర్ షో నిర్వహించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. ఈ నెల 23 న మేడారంకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెళ్లనున్నారు. అభివృద్ధిపై క్షేత్రస్థాయిలో సందర్శించి సమ్మక్క సారలమ్మ పూజారులను సిఎం సంప్రదించనున్నారు. శనివారం మేడారం అభివృద్ధి ప్రణాళికపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. పూజారుల సూచనల మేరకు వారి ఆమోదంతో అభివృద్ధిపై డిజైన్లను ముఖ్యమంత్రి విడుదల చేస్తారు. మేడారం జాతర పనులకు సంబంధించి టెక్నికల్ కమిటీని ఏర్పాటు చేయాలని సిఎం అధికారులను ఆదేశించారు. పూజారులు కోరిన విధంగా ప్రస్తుతం ఉన్న ఆలయ ఆవరణను మరింత విస్తరించాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది. గద్దెలను యథాతథంగా ఉంచి సంప్రదాయాలకు తూచా తప్పకుండా గౌరవించాలని సిఎం రేవంత్‌రెడ్డిఆదేశించారు. గిరిజన సంప్రదాయం ఉట్టిపడేలా స్వాగత తోరణం డిజైన్లు ఉండాలని, ఆలయం పరిసర ప్రాంతాల్లో ఆ ప్రాంత సంప్రదాయ వృక్షాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని సీఎం అధికారులను ఆదేశించారు. 23న సీఎంతో పాటు మేడారం కు మంత్రులు, గిరిజన ఎంపీలు, ఎంఎల్సీలు, ఎమ్మెల్యేలు, సంబంధిత అధికారులు వెళ్లనున్నారు. మేడారం జాతర పనులపై 23 న మేడారంలో సీఎం రేవంత్ రెడ్డి సమీక్షించనున్నారు. ఇప్పటికే స్పెషల్ పార్టీ పోలీసులు, గ్రేహౌండ్స్ దళాలు దట్టమైన అటవీ ప్రాంత జల్లెడ పడుతుండగా, జిల్లా పోలీస్ యంత్రాంగం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. ఈ నెల 16 న ముఖ్యమంత్రి మేడారంలో పర్యటించాల్సి ఉండగా అనివార్య కారణాలవల్ల సీఎం పర్యటన వాయిదా వేశారు.

# వీసా ఛార్జీల పెంపుదల తెలంగాణకు తీవ్ర నష్టం

వివరించారు. 2024- 2025 ఆర్థిక సంవత్సరంలో భారత్ కు రికార్డు స్థాయిలో 135.46 బిలియన్ డాలర్ల రెమిటెన్స్ వచ్చాయని ఇందులో అమెరికా వాటా 27.7 శాతం అన్నారు. ట్రంప్ తాజా నిర్ణయంతో మనకొచ్చే రెమిటెన్స్ తగ్గిపోతాయని, ఆ ప్రభావం మన విదేశీ మారక ద్రవ్య నిల్వలపై పడుతుందని చెప్పారు. ఈ విషయం తెలిసినా ముందస్తుగా అమెరికాతో సంప్రదింపులు జరిపి సమస్యను పరిష్కరించేందుకు కేంద్రం చొరవ చూపలేదని, కనీసం ప్రస్తుతం ఉన్న అమెరికాలో ఉన్న హెచ్- 1బీ వీసాదారులకు మినహాయింపులను సాధించడంలోనూ విఫలమయ్యిందని విమర్శించారు. భారత్ కు నష్టం చేకూర్చేలా ఇప్పటికే 50 శాతం టారిఫ్ : నష్టం చేకూర్చేలా ట్రంప్ ఇప్పటికే 50 శాతం టారిఫ్ విధించారని, ఇప్పుడేమో హెచ్ %-% 1బీ వీసా ఫీజును పెంచారని అన్నారు. మన ఆర్థిక వ్యవస్థకు నష్టం జరుగుతున్నా ప్రధాని నరేంద్ర మోదీ మాత్రం స్పందించడం లేదన్నారు. పైగా ఇది మన మంచికే అంటూ వ్యాఖ్యానించడం దురదృష్టకరమని అన్నారు. ఇప్పటికైనా ప్రధాని మోదీ, విదేశాంగ మంత్రి మేల్కొని సమస్య పరిష్కారానికి నేరుగా అమెరికాతో చర్చించాలని కోరారు. కనీసం ఇప్పటికే అక్కడున్న హెచ్1బీ వీసాదారులకు తాత్కాలిక మినహాయింపు కల్పించడంపై దృష్టి సారించాలని, భారతీయ ఐటీ నిపుణులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని విజ్ఞప్తి చేశారు. రెమిటెన్స్ పై ఆధారపడే కుటుంబాలు, సంస్థల పట్ల సానుకూల నిర్ణయం తీసుకోవాలని, భారతదేశానికి వచ్చే మొత్తం రెమిటెన్స్ లో తెలంగాణ దేశంలో 8.1 శాతం వాటాతో నాలుగో స్థానంలో ఉందని, ట్రంప్ నిర్ణయం వల్ల అధికంగా ప్రభావం పడే రాష్ట్రాల్లో మనది ఒకటని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున కేంద్రం దృష్టికి తీసుకెళుతూ ప్రత్యేకంగా లేఖ రాస్తామని వివరించారు. రాష్ట్రాల హక్కులను హరించడంలో బిజీగా ఉన్న కేంద్రానికి మన భారతీయుల గురించి ఆలోచించే తీరిక లేదని ఆరోపించారు. రాజ్యాంగం ప్రకారం భారతదేశం అంటే రాష్ట్రాల సమూహం అని, కేంద్రానికి మాత్రం బీజేపీ అధికారంలో ఉన్న వాటినే రాష్ట్రాలుగా పరిగణిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.

# ప్రజల జేబులు కొట్టడానికే 'రోడ్ సేఫ్టీ సెస్': కేటీఆర్

తెలంగాణలో కొత్తగా వాహనాలు కొనుగోలు చేసేవారిపై 'రోడ్ సేఫ్టీ సెస్' పేరుతో ప్రభుత్వం అదనపు భారం మోపడాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ తీవ్రంగా తప్పుపట్టారు. ఇది పేద, మధ్యతరగతి ప్రజలను దగా చేయడమేనని ఆయన మండిపడ్డారు. రహదారి ప్రమాదాల నివారణకు సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను అమలు చేయాల్సింది పోయి, ఆ భారాన్ని ప్రజలపైకి నెట్టడం ప్రభుత్వ ప్రజా వ్యతిరేక వైఖరికి నిదర్శనమని విమర్శించారు. రాష్ట్ర బడ్జెట్ నుంచి నిధులు కేటాయించి రహదారుల భద్రతా ప్రమాణాలను పెంచాల్సిన బాధ్యతను విస్మరించి, అమాయక ప్రజల నుంచి డబ్బులు వసూలు చేయాలని చూడటం దారుణమని కేటీఆర్ అన్నారు. కొత్తగా కొనే ప్రతి వాహనంపై రూ. 2 వేల నుంచి రూ. 10 వేల వరకు సెస్ వసూలు చేయాలన్న నిర్ణయం అత్యంత దుర్మార్గమైన చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు.'హైడ్రా' వంటి తప్పుడు విధానాలతో ప్రభుత్వ ఖజానాకు గండికొట్టి, ఇప్పుడు ఆ లోటును పూడ్చుకోవడానికే ఇలాంటి పన్నులు వేస్తున్నారని ఆయన ఆరోపించారు. అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నా ఇచ్చిన గ్యారెంటీలను గాలికొదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు ప్రజల నుంచి రూ. 270 కోట్లు ముక్కుపిండి వసూలు చేసేందుకు కుట్ర పన్నుతోందని దుయ్యబట్టారు. కష్టపడి పైసా పైసా కూడబెట్టుకుని, అప్పు చేసి వాహనాలు కొనే సామాన్యుల జేబులు కొట్టే ఇలాంటి చర్యలను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. లేకపోతే ప్రజలు కాంగ్రెస్ సర్కారును క్షమించరని ఆయన హెచ్చరించారు.యువత ఆకాంక్షలను ప్రభుత్వాలు విస్మరిస్తే, ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు వచ్చే ప్రమాదం ఉందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కె.టి. రామారావు హెచ్చరించారు. దేశ యువత ఆకాంక్షలు ఆకాశాన్ని తాకుతుంటే, పాలకుల ఆలోచనలు మాత్రం పాకిస్థాన్, బంగ్లాదేశ్‌ల చుట్టూనే తిరుగుతున్నాయని విమర్శించారు. ప్రజల మౌలిక భావోద్వేగాలను రెచ్చగొడుతూ, మందిర్-మసీద్, ఎవరు ఏం తింటున్నారు.. ఎవరేం కట్టుకుంటున్నారన్న అంశాలపై ప్రజల దృష్టిని మళ్లించడంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విజయం సాధించారని ఆరోపించారు. దేశ భవిష్యత్తుకు కీలకమైన అభివృద్ధి, ఆవిష్కరణలను మోడీ గాలికొదిలేశారన్నారు. చైనా, జపాన్, అమెరికా వంటి పశ్చిమ దేశాలతో పోటీపడి వారిని అధిగమించే ప్రయత్నం చేయాలే తప్ప, మనకన్నా వెనుకబడిన దేశాలతో పోల్చుకుని సంతృప్తి చెందడం సరికాదని పేర్కొన్నారు.సోషల్ మీడియాలో చురుగ్గా ఉండే యువత, రాజకీయాల్లోకి కూడా రావాలని కెటిఆర్ చెప్పారు. రాజకీయాలు యువత భవిష్యత్తును నిర్ణయిస్తున్నప్పుడు, యువత ఎందుకు రాజకీయాలను నిర్ణయించలేరు..? అని యువతకు పిలుపునిచ్చారు. ప్రపంచం అంతా ముసలితనంలో ఉంటే భారతదేశం మాత్రం యవరక్తంతో ఉరకలెత్తుతోందని అన్నారు. ఈ యువశక్తిని దేశ నిర్మాణానికి వాడుకోవడంలో పాలకులు విఫలమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 1985లో చైనా, భారత ఆర్థిక వ్యవస్థలు దాదాపు సమానంగా ఉండేవని, అప్పుడు చైనా తలసరి ఆదాయం 300 డాలర్లు అయితే మనది 500 డాలర్లు అని పేర్కొన్నారు. కానీ, 40 ఏళ్ల తర్వాత చూస్తే, ఇండియా ఆర్థిక వ్యవస్థ 4 ట్రిలియన్ డాలర్లకే పరిమితం అయితే, చైనా 20 ట్రిలియన్ డాలర్లకు ఎదిగిందని వివరించారు. ఇప్పుడు చైనా తలసరి ఆదాయం 13,000 డాలర్లు అయితే మనది కేవలం 2,700 డాలర్లే అని పేర్కొన్నారు. చైనా మనల్ని ఎలా దాటిపోయిందో ప్రతి ఒక్కరూ ఆలోచించాలని కోరారు. అమెరికా, యూరప్‌లతో చైనా పోటీపడితే, మనం మాత్రం పాకిస్థాన్, బంగ్లాదేశ్‌లతో పోల్చుకుని మురిసిపోతున్నామని అన్నారు. అణుబాంబు దాడితో సర్వనాశనమైన జపాన్, కేవలం 23 ఏళ్లలోనే విధ్వంసం నుంచి వికాసం వైపు పయనించిందని గుర్తుచేశారు. 1945లో హీరోషిమా, నాగసాకిలపై అణుదాడి జరిగి లక్షలాది మంది చనిపోయినా జపాన్ కుంగిపోలేదన్నారు. ఎన్నో భౌగోళిక అననుకూలతలు ఉన్నా, ప్రకృతి వైపరీత్యాలు ముంచెత్తినా వాటన్నింటిని తట్టుకుని అద్భుత ఆవిష్కరణలు, పారిశ్రామికీకరణతో నేడు ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా జపాన్ ఎదిగిందని పేర్కొన్నారు. జపాన్ సాధించినప్పుడు భారతదేశం ఎందుకు సాధించలేకపోయిందో ప్రతీ ఒక్కరు ఆలోచించాలని కోరారు. గత పదేళ్లలో తెలంగాణ సాధించిన ప్రగతిని కెటిఆర్ సోదాహరణలతో వివరించారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకం కాళేశ్వరం తెలంగాణలో ఉందని, ప్రపంచంలోనే అమెజాన్‌కు అతిపెద్ద క్యాంపస్ హైదరాబాద్‌లో ఉందని తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఇన్నోవేషన్ క్యాంపస్ (టీ-హబ్) హైదరాబాద్‌లో ఉందని, కేవలం 10 సంవత్సరాల్లోనే తెలంగాణ ఇన్ని చేయగలిగినప్పుడు, మిగతా భారతదేశం ఎందుకు చేయలేకపోయిందని నిలదీశారు.యువత ఆకాంక్షలను ప్రభుత్వాలు విస్మరిస్తే, ప్రభుత్వాలకు వ్య తిరేకంగా ఉద్యమాలు వచ్చే ప్రమాదం ఉందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కె.టి.రామారావు హెచ్చరించారు. దేశ యువత ఆకాంక్షలు ఆకాశాన్ని తాకుతుంటే, పాలకుల ఆ లోచనలు మాత్రం పాకిస్థాన్, బంగ్లాదేశ్‌ల చు ట్టూనే తిరుగుతున్నాయని విమర్శించారు. ప్రజల మౌలిక భావోద్వేగాలను రెచ్చగొడుతూ, మందిర్-మసీద్, ఎవరు ఏం తింటున్నారు.. ఎవరేం కట్టుకుంటున్నారన్న అంశాలపై ప్రజల దృష్టిని మళ్లించడంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విజయం సాధించారని ఆరోపించారు. దేశ భవిష్యత్తుకు కీలకమైన అభివృద్ధి, ఆవిష్కరణలను మోడీ గాలికొదిలేశారన్నారు. చైనా, జపాన్, అమెరికా వం టి పశ్చిమ దేశాలతో పోటీపడి వారిని అధిగమిం చే ప్రయత్నం చేయాలే తప్ప, మనకన్నా వెనుకబడిన దేశాలతో పోల్చుకుని సంతృప్తి చెందడం సరికాదని పేర్కొన్నారు. ఓ ప్రైవేట్ ఛానల్‌లో నిర్వహించిన 'యువ' 2025 ది ముంబయి చాప్టర్' సదస్సులో కెటిఆర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. జెన్-జీ ఆలోచనలు, దేశ యువత ఆకాంక్షలు, ప్రభుత్వాల పాత్ర వంటి అంశాలపై తనదైన శైలిలో అద్భుతంగా ప్రసంగించి సభికులను ఆకట్టుకున్నారు. ప్రస్తుత తరం యువత (జెన్-జీ) కేవలం డిజిటల్ మీడియాకే పరిమితం కావద్దని, సమాజం పట్ల అపారమైన బాధ్యతతో పనిచేయాలని అన్నారు. జెన్-జీ శక్తిని తక్కువ అంచనా వేయద్దని పాలకులను హెచ్చరించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం 400 ఎకరాల అటవీ భూమిని అమ్మాలని ప్రయత్నిస్తే, సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు అద్భుతంగా పోరాడి ప్రభుత్వ మెడలు వంచిన విషయాన్ని గుర్తుచేశారు. చివరికి సుప్రీంకోర్టు జోక్యం చేసుకుని ఆ భూముల విక్రయాన్ని నిలిపివేసిందన్నారు. దే జెన్-జీ పవర్ అని వ్యాఖ్యానించారు.సోషల్ మీడియాలో చురుగ్గా ఉండే యువత, రాజకీయాల్లోకి కూడా రావాలని కెటిఆర్ చెప్పారు. రాజకీయాలు యువత భవిష్యత్తును నిర్ణయిస్తున్నప్పుడు, యువత ఎందుకు రాజకీయాలను నిర్ణయించలేరు..? అని యువతకు పిలుపునిచ్చారు. ప్రపంచం అంతా ముసలితనంలో ఉంటే భారతదేశం మాత్రం యవరక్తంతో ఉరకలెత్తుతోందని అన్నారు. ఈ యువశక్తిని దేశ నిర్మాణానికి వాడుకోవడంలో పాలకులు విఫలమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 1985లో చైనా, భారత ఆర్థిక వ్యవస్థలు దాదాపు సమానంగా ఉండేవని, అప్పుడు చైనా తలసరి ఆదాయం 300 డాలర్లు అయితే మనది 500 డాలర్లు అని పేర్కొన్నారు. కానీ, 40 ఏళ్ల తర్వాత చూస్తే, ఇండియా ఆర్థిక వ్యవస్థ 4 ట్రిలియన్ డాలర్లకే పరిమితం అయితే, చైనా 20 ట్రిలియన్ డాలర్లకు ఎదిగిందని వివరించారు. ఇప్పుడు చైనా తలసరి ఆదాయం 13,000 డాలర్లు అయితే మనది కేవలం 2,700 డాలర్లే అని పేర్కొన్నారు. చైనా మనల్ని ఎలా దాటిపోయిందో ప్రతి ఒక్కరూ ఆలోచించాలని కోరారు. అమెరికా, యూరప్‌లతో చైనా పోటీపడితే, మనం మాత్రం పాకిస్థాన్, బంగ్లాదేశ్‌లతో పోల్చుకుని మురిసిపోతున్నామని అన్నారు.అణుబాంబు దాడితో సర్వనాశనమైన జపాన్, కేవలం 23 ఏళ్లలోనే విధ్వంసం నుంచి వికాసం వైపు పయనించిందని గుర్తుచేశారు. 1945లో హీరోషిమా, నాగసాకిలపై అణుదాడి జరిగి లక్షలాది మంది చనిపోయినా జపాన్ కుంగిపోలేదన్నారు. ఎన్నో భౌగోళిక అననుకూలతలు ఉన్నా, ప్రకృతి వైపరీత్యాలు ముంచెత్తినా వాటన్నింటిని తట్టుకుని అద్భుత ఆవిష్కరణలు, పారిశ్రామికీకరణతో నేడు ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా జపాన్ ఎదిగిందని పేర్కొన్నారు. జపాన్ సాధించినప్పుడు భారతదేశం ఎందుకు సాధించలేకపోయిందో ప్రతీ ఒక్కరు ఆలోచించాలని కోరారు. గత పదేళ్లలో తెలంగాణ సాధించిన ప్రగతిని కెటిఆర్ సోదాహరణలతో వివరించారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకం కాళేశ్వరం తెలంగాణలో ఉందని, ప్రపంచంలోనే అమెజాన్‌కు అతిపెద్ద క్యాంపస్ హైదరాబాద్‌లో ఉందని తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఇన్నోవేషన్ క్యాంపస్ (టీ-హబ్) హైదరాబాద్‌లో ఉందని, కేవలం 10 సంవత్సరాల్లోనే తెలంగాణ ఇన్ని చేయగలిగినప్పుడు, మిగతా భారతదేశం ఎందుకు చేయలేకపోయిందని నిలదీశారు.సుందర్ పిచాయ్, సత్య నాదెళ్ల వంటి వారు అమెరికన్ కంపెనీలకు సిఇఒలు అయితే మనం సంతోషిస్తాం కానీ, మన దేశం నుంచి ఒక్క ప్రపంచ స్థాయి ఆవిష్కరణ కూడా రాలేదన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని కెటిఆర్ అన్నారు. మనకు వెంచర్ క్యాపిటల్ కాదు, అడ్వెంచర్ క్యాపిటల్ కావాలని ఆకాంక్షించారు. మనదేశంలోని 38 కోట్ల జెన్-జీ యువత సరికొత్త ఆలోచనలతో ప్రపంచ గతిని మార్చేందుకు ప్రభుత్వాలతో కలిసి పనిచేయాలని పేర్కొన్నారు. పెట్టుబడి లేకపోవడం కాదు..యువత ఊహాశక్తి, ఆశయాలే వారిని ఆపుతున్నాయంటూ యువతలో కెటిఆర్ స్ఫూర్తి నింపారు. ప్రస్తుతం తెలంగాణలో రీకాల్, రిగ్రెట్, రివోల్ట్ నడుస్తోందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరును బిఆర్ఎస్ ప్రభుత్వ పనితీరుతో ప్రజలు పోల్చి చూసుకుంటున్నారని చెప్పారు. బిఆర్ఎస్‌ను గెలిపించుకోనందుకు బాధపడుతున్నారని, త్వరలోనే అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వంపై తిరగబడే అవకాశం ఉందని అన్నారు.క్షలను ప్రభుత్వాలు విస్మరిస్తే, ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు వచ్చే ప్రమాదం ఉందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కె.టి. రామారావు హెచ్చరించారు. దేశ యువత ఆకాంక్షలు ఆకాశాన్ని తాకుతుంటే, పాలకుల ఆలోచనలు మాత్రం పాకిస్థాన్, బంగ్లాదేశ్‌ల చుట్టూనే తిరుగుతున్నాయని విమర్శించారు. ప్రజల మౌలిక భావోద్వేగాలను రెచ్చగొడుతూ, మందిర్-మసీద్, ఎవరు ఏం తింటున్నారు.. ఎవరేం కట్టుకుంటున్నారన్న అంశాలపై ప్రజల దృష్టిని మళ్లించడంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విజయం సాధించారని ఆరోపించారు

# మహిళాశక్తికి వందనం

పెంచుతామని వెల్లడించారు.హైదరాబాద్ పట్టణంలో పేద మధ్యతరగతి వర్గానికి చెందిన అనేక కుటుంబాలు భర్తతోపాటు భార్య ఏదో ఒక చిరు వ్యాపారం చేస్తూ కుటుంబానికి అండగా నిలబడుతున్నారని తెలిపారు. పెట్టుబడి కోసం వడ్డీ వ్యాపారుల దగ్గర పది రూపాయల వడ్డీకి పెట్టుబడులు తెచ్చుకుంటున్నారని, వీరు చేసిన వ్యాపారం వడ్డీలు కట్టడానికే సరిపోతుందన్నారు. ఐదు సంవత్సరాల్లో రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ క్యాబినెట్ లక్ష్యంగా పెట్టుకుని ముందుకు పోతుందని తెలిపారు. అందులో భాగంగా ప్రతి సంవత్సరం 20 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు అందించాలని నిర్ణయిస్తే ప్రతిపక్షాలు, కొద్దిమంది వ్యక్తులు ఇది సాధ్యమేనా అంటూ అవహేళన చేశారని గుర్తు చేశారు. వారందరి అంచనాలు తలకిందులు చేస్తూ మొదటి సంవత్సరమే 21,632 కోట్ల వడ్డీ లేని రుణాలు మహిళా సంఘాలకు అందించి రికార్డు సృష్టించామని, ఇది మా సంకల్పబలం అన్నారు.మీ శ్రమ వృథా కాదు : రాబోయే రోజుల్లో మహిళా సంఘాల సభ్యులు పెట్టుబడుల కోసం ఏ వడ్డీ వ్యాపారి దగ్గరకు వెళ్లాల్సిన పనిలేదన్నారు. మీ శ్రమ వృథా కాదని, డ్వాక్రా సంఘాల్లో ఎంతమంది సభ్యులుగా చేరాలనుకుంటే వారందరినీ చేర్చుకుంటామని భట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్ మహానగరం తోపాటు రాష్ట్రవ్యాప్తంగా గత పది సంవత్సరాలు వడ్డీ లేని రుణాల అంశాన్ని, మహిళా సాధికారతను గాలికి వదిలేశారని అన్నారు. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిన వడ్డీ లేని రుణాల కార్యక్రమాన్ని ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి రాగానే తిరిగి ప్రారంభించిందని వివరించారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో హైదరాబాదులో ఖరీదైన శిల్పారామం మహిళలు వ్యాపారం చేసుకునేందుకు వీలుగా వద్ద వంద దుకాణాలను ప్రజా ప్రభుత్వం కేటాయించిందని తెలిపారు.మరో 450 బస్సులు త్వరలోనే లీజుకు : మహిళా సంఘాల ద్వారా బస్సులు కొనుగోలు చేయించి ఆర్టీసీకి లీజుకు ఇప్పిస్తుందని, ఇప్పటికే 150 బస్సులు లీజుకు ఇప్పించామని, మరో 450 బస్సులు త్వరలోనే లీజుకు కు ఇప్పించే కార్యక్రమం జరుగుతుందన్నారు. మహిళలను మహాలక్ష్మిలుగా చూడాలన్నదే ప్రభుత్వం ఆలోచన అందుకే వారు రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ప్రయాణించేందుకు ఉచిత బస్సు రవాణా సౌకర్యం కల్పించామని డిప్యూటీ సీఎం తెలిపారు. పిల్లలను బడికి పంపడం వైద్యం కోసం ఆసుపత్రికి, గుడికి ఇలా ఏ అవసరం కోసం అయినా మహిళలు ఉచితంగా ప్రయాణం చేయవచ్చని తెలిపారు. ఇది ఉచితంగా జరిగే కార్యక్రమం కాదు ఇప్పటివరకు 222.50 కోట్ల ఉచిత ప్రయాణాలు మహిళలు చేశారని, వారి పక్షాన అందుకు సంబంధించిన 7,422 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించిందని వివరించారు. ఉచిత బస్సు ప్రయాణాలతో మహిళలకు ఈ రాష్ట్రంలో 7,000 కోట్ల రూపాయలు ఇప్పటివరకు ఆదా అయ్యాయని భట్టి విక్రమార్క వెల్లడించారు.

పది లక్షల వరకు ఉచిత వైద్యం : రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద ఏ కార్పొరేట్ ఆసుపత్రిలోనైనా పది లక్షల వరకు ఉచిత వైద్యం చేయించుకునే సౌకర్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందని భట్టి విక్రమార్క అన్నారు. బహిరంగ మార్కెట్లో కిలో 50 రూపాయలు పలుకుతున్న సన్నబియ్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున ఉచితంగా అందచేస్తుందని భట్టి వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 96 లక్షల కుటుంబాలకు సన్నబియ్యం పంపిణీ జరుగుతుందన్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం, రేషన్ కార్డుల్లో పేర్ల మార్పు కోసం పది సంవత్సరాలుగా తిరిగి తిరిగి అలసిపోయారని, ప్రజా ప్రభుత్వం రాగానే కొత్త కార్డులు మంజూరు చేయడంతో పాటు పేర్ల మార్పులు చేర్పులు చేపట్టిందని చెప్పారు. పేద మధ్యతరగతి కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తున్నామని, పేదల పక్షాన రాష్ట్ర ప్రభుత్వమే విద్యుత్ సంస్థలకు నెల నెలా కరెంటు బిల్లులు చెల్లిస్తుందని భట్టి విక్రమార్క తెలిపారు.

## రాజకీయాల్లో తొక్కుకుంటూ వెళ్లాల్సిందే: కవిత

హైదరాబాద్: సుప్రీం కోర్టు స్టే ఉన్నప్పటికీ ఆల్మట్టి ఆనకట్ట ఎత్తు పెంచేందుకు కర్ణాటక సిద్ధమైందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత తెలిపారు. ఆల్మట్టిపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సుప్రీంకోర్టుకు వెళ్లాలని అన్నారు. ఈ సందర్భంగా కవిత మీడియాతో మాట్లాడుతూ..ప్రభుత్వం వెళ్లకుంటే జాగృతి తరపున సుప్రీంకోర్టును ఆశ్రయిస్తానని, మహారాష్ట్ర ఇప్పటికే స్పందించి కోర్టును ఆశ్రయిస్తామని ప్రకటించిందని తెలియజేశారు. ఆల్మట్టి ఎత్తు పెంచితే కృష్ణాలో క్రికెట్ ఆడుకోవడం తప్ప ఏమీ ఉండదని రేవంత్ ప్రభుత్వానికి చురకలంటించారు. పదేళ్లలో ఆర్డిఎస్ తుమ్మిళ్ల, పాలమూరు-రంగారెడ్డి పూర్తి చేసుకోలేకపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. సిఎం రేవంత్ రెడ్డి కూడా కృష్ణా ట్రిబ్యునల్ విచారణకు వెళ్లాలని సూచించారు.బిఆర్ఎస్ పార్టీ, మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు, సంతోష్ సోషల్ మీడియా తన పైనే దాడి చేస్తున్నాయని, సోషల్ మీడియాలో తనపై దాడిని ప్రజలు గమనిస్తున్నారని కవిత పేర్కొన్నారు. బిసి రిజర్వేషన్లపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోకపోతే నిరసనలు తెలుపుతామని, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశానని..ఆమోదించాలని ఛైర్మన్ ను కోరానని చెప్పారు. ప్రజాస్వామ్యంలో ఎన్ని పార్టీలు ఉంటే అంత మంచిదని, ప్రజాస్వామ్యంలో కొత్త పార్టీలు వస్తే స్వాగతిస్తామని చెప్పారు. రేపు చింతమడకలో జరిగే బతుకమ్మ వేడుకల్లో పాల్గొంటానని స్పష్టం చేశారు.కాంగ్రెస్ లోకి వెళ్లాలన్న ఆలోచన తనకు లేదని, కాంగ్రెస్ పెద్దలు ఎవరూ నన్ను తనను సంప్రదించలేదని అన్నారు. సిఎం ఎందుకలా అంటున్నారో తెలియదని.. భయపడుతున్నారేమో? నని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం అంశం లో తప్పు మాజీ మంత్రి హరీష్ రావుపై తనకు వేరే కోపం లేదని, ఇరిగేషన్ పై 2016 లోనే బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసింట్ కెటిఆర్ కు సూచించానని అన్నారు. నేరుగా సిఎంకే ఫైళ్లు వెళ్తున్నాయని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసింట్ కెటిఆర్ కు చెప్పానని తెలిపారు. కిందిస్థాయి కమిటి పరిశీలన, ఆమోదం లేకుండానే సిఎంకు ఫైళ్లు వెళ్లాయని, జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ నివేదిక చూస్తే అవన్నీ అర్థమవుతాయని అన్నారు. రాజకీయాల్లోఎవరూ స్పేస్ ఇవ్వరు.. తొక్కుకుంటూ వెళ్లాల్సిందేనని కవిత హెచ్చరించారు.రాజకీయాల్లో ఎవరూ ఎవరికీ చోటివ్వరు అని, తొక్కుకుంటూ ముందుకు వెళ్లాల్సిందేనని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. కొత్త పార్టీ ఏర్పాటు విషయమై ఇంకా ఆలోచించలేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్‌లోకి వెళతారన్న ప్రచారాన్ని కవిత తిప్పికొట్టారు. తనకు ఆ ఆలోచనే లేదని స్పష్టం చేశారు. ఈ విషయంలో కాంగ్రెస్ పెద్దలు ఎవరూ తనను సంప్రదించలేదని తేల్చిచెప్పారు. సిఎం ఎందుకలా అంటున్నారో తెలియదు అని, భయపడుతున్నారేమో%ూ%? అని పేర్కొన్నారు. తనతో టచ్‌లో ఉన్న బిఆర్ఎస్ నేతలు లిస్టు చాలా పెద్దది అని కవిత అన్నారు. తెలంగాణ జాగృతి కార్యాలయంలో శనివారం కల్వకుంట్ల కవిత మీడియా సమావేశం నిర్వహించారు.అనంతరం మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ, కీలక అంశాలపై స్పందించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ, కాళేశ్వరం అంశంలో తప్పు హరీష్‌రావుపై తనకు వేరే కోపం లేదని అన్నారు. ఇరిగేషన్‌పై 2016లోనే తన అన్న కెటిఆర్ సూచించానని గుర్తు చేశారు. కిందిస్థాయి కమిటీ పరిశీలన, ఆమోదం లేకుండానే నేరుగా సిఎంకే ఫైళ్లు వెళ్తున్నాయని కెటిఆర్‌కు చెప్పానని అన్నారు. జస్టిస్ పిసి ఘోష్ కమిషన్‌కు హరీష్‌రావు అదే విషయం చెప్పారని, ఆ కమిషన్ నివేదిక చూస్తే అన్నీ అర్థమవుతున్నాయని చెప్పారు.బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా, హరీష్ రావు సోషల్ మీడియా, సంతోష్ రావు సీక్రెట్ మీడియా తన మీద దాడి చేస్తున్నాయని కవిత ఆరోపించారు. అందరూ తననే.. టార్గెట్ చేస్తున్నారని పేర్కొన్నారు. బిసి రిజర్వేషన్లపై ప్రభుత్వం తగిన నిర్ణయం సిఎం తీసుకోపోతే నిరసనలు తెలుపుతామని హెచ్చరించారు. 42 శాతం బిసి రిజర్వేషన్లపై నిర్ణయం తీసుకోకుంటే.. ముఖ్యమంత్రి, మంత్రుల ఇళ్లను ముట్టడిస్తామని ఆమె హెచ్చరించారు. ఎమ్మెల్సీ పదవికి స్పీకర్ ఫార్మాట్‌లోనే రాజీనామా చేసినట్లు చెప్పారు. తన రాజీనామాను ఆమోదించాలని చైర్మన్‌ను కోరినట్లు పేర్కొన్నారు. రాజీనామాకు వారెందుకు ఆలస్యం చేస్తున్నారో తనకు తెలియదని తెలిపారు.బిఆర్ఎస్ ద్వారా వచ్చిన పదవి ఆనాడు ఇప్పుడు వద్దనుకుంటున్నానని అన్నారు.ఎవరైనా రాజకీయ పార్టీ పెట్టుకోవచ్చని, ప్రజాస్వామ్యంలో ఎన్ని పార్టీలుంటే అంత మంచిదని అభిప్రాయపడ్డారు. ఎంతమంది జై బిసి అంటే..అంత మంచిదని పేర్కొన్నారు. బిసిల కోసం అందరం కలసి కొట్లాడుదామని పిలపునిచ్చారు. ఇష్యూ మీద మాట్లాడితే సమాధానం ఇస్తాను.. వ్యక్తిగతంగా విమర్శలు సరికావని పేర్కొన్నారు. సొంత ఊరు ఆహ్వానం ఎప్పుడూ ప్రత్యేకమే అని.. చింతమడకలో బతుకమ్మ వేడుకలకు వెళ్ళటం వెనుక రాజకీయం ఏమీ లేదని స్పష్టం చేశారు. గతేడాది రాజకీయంగా క్లిష్టమైన పరిస్థితుల్లో ఉన్నానని, అందుకే బతుకమ్మ వేడుకల్లో పాల్గొనలేదని వివరించారు. బతుకమ్మ పండుగకు ఒకటి కాదు.. రెండు బతుకమ్మ చీరలు ఇస్తామని సిఎం రేవంత్ అన్నారని గుర్తు చేశారు. బతుకమ్మ పేరుతో మహిళలకు చీరలు ఇవ్వాలి%ూ%కానీ, ఇందిరమ్మ పేరుతో మాత్రం ఇవ్వొద్దని కవిత డిమాండ్ చేశారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే ఆల్మట్టి డ్యాం హైట్ పెరగకుండా అప్పుడే సుప్రీం కోర్టు స్టే విధించిందని, సుప్రీంకోర్టు స్టే ఉన్నప్పటికీ ఆల్మట్టి ఆనకట్ట ఎత్తు పెంచేందుకు కర్ణాటక ప్రభుత్వం సిద్ధమైందని కవిత తెలిపారు. ఈ విషయంపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వెంటనే సుప్రీంకోర్టుకు వెళ్లాలని సూచించారు. ప్రభుత్వం వెళ్లకుంటే జాగృతి తరపున అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని హెచ్చరించారు. మహారాష్ట్ర ఇప్పటికే స్పందించి కోర్టును ఆశ్రయిస్తామని ప్రకటించిందని గుర్తు చేశారు. ఆల్మట్టి ఎత్తు పెంచితే కృష్ణా నదిలో క్రికెట్ ఆడుకోవడం తప్ప ఏమీ ఉండదని విమర్శించారు.బనకచర్లపై కోర్టుకు వెళతామని అన్నారు. పదేళ్లలో ఆర్‌డిఎస్, తుమ్మిళ్ల, పాలమూరు- రంగారెడ్డి పూర్తి చేసుకోలేకపోయామన్నారు. కృష్ణా ట్రిబ్యునల్ విచారణకు సిఎం రేవంత్ రెడ్డి వెళ్లాలని చెప్పారు.

## భారత్ యుద్ధానికి దిగితే పాక్‌కు అండగా సౌదీ పోరాటం: ఖవాజ్ ఆసిఫ్

తెలిపింది. జాతీయ ప్రయోజనాలను పరిరక్షించేందుకు కట్టుబడి ఉన్నట్టు వెల్లడించింది. కొన్ని నెలల క్రితం పాక్, భారత్ మధ్య ఉద్రిక్తతలు చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో పాక్, సౌదీల మధ్య రక్షణ ఒప్పందం జరగడం ప్రాధాన్యం సంతరించుకుంది.

### భారతీయులకు షాక్ ఇచ్చిన ట్రంప్

న్యూయార్: భారతీయులకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ షాక్ ఇచ్చారు. కొత్త వీసా దరఖాస్తుల రుసుము పెంపుతో టెక్ సంస్థలపై పెను భారం పడనుంది. హెచ్-1బి వీసా దరఖాస్తులపై వార్షిక రుసుంను లక్ష డాలర్లుగా నిర్ణయిస్తూ కార్యనిర్వాహక ఉత్తర్వుపై ట్రంప్ సంతకం చేశారు. హెచ్1బి వీసా లబ్ధిదారులలో 70 శాతం కన్నా ఎక్కువమంది భారతీయులు ఉన్నారు. హెచ్1బి వీసా ద్వారా భారతీయులు అమెరికాలోకి ఎక్కువగా ప్రవేశిస్తున్నారు. 1990లో అమెరికా హెచ్1బీ వీసా విధానం తీసుకరావడంతో మూడేళ్ల నుంచి ఆరేళ్ల మధ్య కాలానికి మంజూరు చేసింది. ప్రతి సంవత్సరం 85 వేల వీసాలను లాటరీ విధానం ద్వారా జారీ చేస్తుంది. ఇకపై అమెరికా వేదికగా పని చేస్తున్న కంపెనీలు విదేశీ నిపుణులను నియమించుకునేందుకు జారీ చేసే ఒక్కొక్క వీసాపై ఏడాదికి లక్ష డాలర్లు చెల్లించాలని ఉత్తర్వులు జారీ చేశారు. కొత్త హెచ్1బి వీసా విధానంతో భారత్‌తో పాటు చైనాపై తీవ్ర ప్రభావం చూపనుంది.

ఈ సందర్భంగా అమెరికా కామర్స్ సెక్రటరీ హోవర్డ్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. పనికిరాని వ్యక్తులు అమెరికా రావొద్దని, హెచ్1బి అప్లికేషన్ ఫీజు పెంచే సమయంలో ఘాటు విమర్శలు చేశారు. ఐటి కంపెనీలు అమెరికన్లనే నియమించుకోవాలని, పనికి రాని వ్యక్తులను అమెరికాలోకి రావడాన్ని ఆపేయాల్సిందేనని హోవర్డ్ స్పష్టం చేశారు. హెచ్1బి వీసాలతో అమెరికా వెళ్లేది ఎక్కువగా భారతీయులే ఉండడంతో హోవర్డ్ వ్యాఖ్యలు వారినే అవమానించే విధంగా ఉన్నాయని నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## ఐరోపా విమానాశ్రయాలపై సైబర్ దాడి




న్యూఢిల్లీ: లండన్‌లోని హిత్రో, బెల్జియంలోని బ్రస్సెల్స్, జర్మనీలోని బెర్లిన్ సహా అనేక యూరొపియన్ విమానాశ్రయాలు సైబర్‌దాడికి గురయ్యాయి. దీంతో చెక్‌ఇన్, బోర్డింగ్ వంటి విమాన సర్వీసులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సైబర్ నేరగాళ్లు సర్వీస్ ప్రొవైడర్లను లక్ష్యంగా చేసుకోవడంతో ఈ సమస్య తలెత్తింది. దీని ఫలితంగా అనేక విమానాలు ఆలస్యం కావడమేకాక, పలు విమానాలు రద్దయినట్లు అంతర్జాతీయ మీడియా వర్గాలు పేర్కొన్నాయి. ఇది యూరొపియన్ ఖండంలో వేలాది మంది ప్రయాణికులపై ప్రభావం చూపింది. ప్రపంచవ్యాప్తంగా విమానయాన సంస్థలు, విమానాశ్రయాల కోసం ప్రభావిత సిస్టమ్స్‌ను సరిచేసే కాలిన్స్ ఏరోస్పేస్, దాడికి సంబంధించిన సాంకేతిక సమస్యలు కొనసాగుతున్నాయని తెలిపింది. వెళ్లే ప్రయాణికులు ఆలస్యం జరిగే అవకాశం ఉన్న విషయాన్ని గ్రహించాలని హిత్రూ విమానాశ్రయం తెలిపింది. అంతేకాక విమాన స్టేటస్‌ను తెలుసుకోవాలని కోరింది.

సత్యమేవ జయతే



# చేవెళ్ల నియోజకవర్గంలో పేదవర్గాలకు ఊరట

## అదనపు బస్సు చార్జీలను వెంటనే విరమించుకోవాలి..



సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా.. విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు అనంతగిరి జిల్లా శాఖ వికారాబాద్ పట్టణంలో ఆర్టీసీ బస్సు డిపోలో డిపో మేనేజర్ గారిని కలిసి హిందూ పండుగలకు పెంచినటువంటి అదనపు బస్సు చార్జీలను వెంటనే విరమించుకోవాలని డిఎం గారికి కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ ఉపాధ్యక్షులు దోమ శ్రీకాంత్ గారు వెంకటేశం సహకార్యదర్శి ప్రభాకర్ గౌడ్ కోశాధికారి విద్యాసాగర్ పాల్గొనడం జరిగింది.

## పెన్షన్లు పెంచేవరకు ఉద్యమం ఆగదు...

**నినాదాలతో వికారాబాద్ మున్సిపల్ కార్యాలయం ముందు మహాధర్నా..**

**ఎం ఆర్ పి ఎస్, ఎం ఎస్ పి ,**

**పి. ఆనంద్ మాదిగ మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షులు..**





. సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా.. 1.ఎన్నికల హామీ ప్రకారం వికలాంగుల పెన్షన్ 6000 రూపాయలకు ఇతర ఆసరా పెన్షన్లు 4 వేలకు తీవ్రవైకల్యం గల వికలాంగులకు పదిహేను వేల రూపాయలు వెంటనే ఇవ్వాలి మరియు హామీ ఇచ్చిన తేదీ నుండి బకాయిలతో సహా చెల్లించాలి 2.ఇప్పటివరకు దరఖాస్తు చేసుకున్న కొత్త పెన్షన్ దారులు అందరికీ దరఖాస్తు చేసుకున్న తేదీ నుండి మంజూరు చేయాలి3. ఏఐసిసి ఎన్నికల హామీ ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలలో వికలాంగులకు వెంటనే రాజకీయ రిజర్వేషన్ ప్రకటిస్తూ చట్ట సవరణ లేదా ఆర్డినెన్స్ ద్వారా నైనా అమలు చేయాలి వికలాంగుల రక్షణ చట్టాన్ని మరింత పటిష్టం చేయాలి ఎస్సీ అట్రాసిటీ యాక్ట్ మాదిరిగా వారికి కఠినమైన సెక్షన్లను వారి సంక్షేమం కోసం తయారు చేయాలి, మరియు ఎన్నికల హామీ ప్రకారం అన్ని రకాల ఆర్టీసీ బస్సులలో ఉచిత రవాణా సౌకర్యం కల్పించాలి.. మరియు ఆర్టీసీలో నాలుగు శాతం బ్యాక్ లాగ్ ఉద్యోగాలు భర్తీ చేయాలి, ఆర్టీసీ వ్యాపార సముదాయాలలో ఐదు శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి, యాదగిరిగుట్ట దేవస్థానం ఆధ్వర్యంలో ఒక వై ఆర్ డి ట్రస్ట్ ఏర్పాటు చేసి అవసరమైన స్థలం మరియు నిధులు కేటాయించి, ప్రారంభించాలి . ఐకెపి మెప్మా ఏర్పాటు చేసి స్వయం సహాయక సంఘాలలో వికలాంగులకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇచ్చి ప్రోత్సహించాలి ఆయా కారణాల వలన రుణాలు చెల్లించలేక పోయిన గ్రూపులను ఆయా అప్పులను మాఫీ చేసి ఆ గ్రూపులను పునరుద్ధరించాలి, అన్ని ప్రభుత్వ శాఖలు సంస్థలు స్థానిక సంస్థలలో ఐదు శాతం నిధులు వికలాంగుల వివిధ సంక్షేమ అభివృద్ధికి ఖర్చు చేయాలి, ఆర్థిక సహకారం విషయంలో రూ. 5 లక్షల నుంచి 15 లక్షల వరకు అవసరాన్ని బట్టి గ్రాంట్ రూపంలో స్వయం ఉపాధి పథకం కింద అర్హులైన వ్యక్తులకు అందించాలి గ్రామ, మండల, నియోజకవర్గంలో, జిల్లా, రాష్ట్ర స్థాయిలో సంబంధిత అన్ని రకాల రంగాల వ్యక్తులు సంస్థల భాగస్వామ్యంతో చట్టం అమలుపై విడివిగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి . వికలాంగులకు అన్ని సంక్షేమ పథకాలలో గ్రామీణ ప్రాంతాలలో 1.5 నుండి 6 లక్షల పట్టణ ప్రాంతాల్లో 2 లక్షల నుండి 10 లక్షలకు ఆదాయపరిమితి పెట్టాలి. ఉపాధి హామీ పథకంలో వికలాంగులకు 150 పని దినాల నుండి 200 దినాలకు కల్పించి తేలిక పనులు ఇవ్వాలి వికలాంగులు వివాహ ప్రోత్సాహక బహుమతులు రూ.లు 5 లక్షల కు పెంచాలి వికలాంగుల పిల్లలకు కార్పొరేట్ స్కూల్ మరియు కాలేజీలలో ఉచిత ప్రవేశాలు కల్పించాలి, 18 సంవత్సరాల పైబడిన వికలాంగులకు చదువుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికి మోటర్రైజ్డ్ వెహికల్స్ ఇవ్వాలి, అలాగే నెలకు 15 లీటర్ల ఇస్తున్న పెట్రోల్ సబ్సిడీని పునరుద్ధరించి 30 లీటర్లకు పెంచాలి. అంటూ ప్రధాన డిమాండ్లతో నేడు వికలాంగుల హక్కుల పోరాట సమితి మరియు చేయూత పెన్షన్ల హక్కుల పోరాట సమితి, %వీఆర్పీ, మీఆర్%, అనుబంధ సంఘాల మండల కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు మహాధర్నా ప్రదర్శన చేసి నినాదాలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షులు పి ఆనంద్ మాదిగ, మాట్లాడుతూ అక్టోబర్ 11న హైదరాబాద్ మహానగరంలో జరగబోయే చేయూత పెన్షన్ దారుల మరియు వికలాంగుల పెన్షన్ దారుల మహా గర్జన కార్యక్రమం లక్షలాది మందితో మహా గర్జన కార్యక్రమం నిర్వహించేలోపు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు పెన్షన్ పెంచే కార్యక్రమం తీసుకోకపోతే రాబోవు పరిణామాలకు ముఖ్యమంత్రి బాధ్యత వహించాల్సి వస్తుందని గుర్తు చేస్తూ.... లేనిపక్షంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో పెన్షన్దారుల సత్తా ఏంటో చూపించాల్సిన అవసరం వస్తుందని డిమాండ్ లతో వినతి పత్రం.. వికారాబాద్ మునిసిపల్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ యాదయ్య గారికి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో, వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల కమిటీ మరియు.%వీఆర్% జిల్లా ఇన్చార్జి గట్ల గళ్ళ ప్రశాంత్ మాదిగ,%ఎఆర్% జిల్లా అధ్యక్షులు ఊరడి శ్యాంప్రసాద్,%ఎఆర్% జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటయ్య, మహిళా నాయకురాలు సునీత వికారాబాద్ మండల ఇన్చార్జి కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు..

## విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించిన పరిగి ఎమ్మెల్యే టీ రామ్మోహన్ రెడ్డి...



సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా..పరిగి పట్టణంలోని పరిగి ఎమ్మెల్యే టీ రామ్మోహన్ రెడ్డి నివాసంలో విద్యుత్ శాఖ సి ఈ బాలస్వామి, ఎస్ ఈ రవీంద్ర,ఏ డి నాయుడు తదితర అధికారులతో పరిగి ఎమ్మెల్యే %డి% డీసీసీ అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు అందిస్తున్న విద్యుత్ సరఫరా, గృహాలకు అందుతున్న ఉచిత విద్యుత్, తదితర అంశాలపై చర్చించగా, రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా విద్యుత్ సరఫరా చేయాలని, గృహాలకు అందుతున్న ఉచిత విద్యుత్ విషయంలో పారదర్శకంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయినప్పటి నుంచి ఇప్పటివరకు పరిగి నియోజకవర్గానికి విద్యుత్ శాఖ నుండి కొత్త సబ్స్టేషన్లు, ట్రాన్స్ఫార్మర్లు మరియు కొత్త లైన్ల మొదలగు వాటికోసం సుమారు రూ.60 కోట్లు ఖర్చు చేసినట్లు ఎమ్మెల్యే %==% తెలిపారు. అదనంగా, మరో రూ.10 కోట్ల రూపాయల ప్రపోజల్స్ ప్రభుత్వానికి సమర్పించబడినట్లు, అవి త్వరలో మంజూరు కాబోతుందని కూడా వివరించారు.

## చేవెళ్ల నియోజకవర్గంలో పేదవర్గాలకు ఊరట ఎమ్మెల్యే కాలే యాదయ్య చేతుల మీదుగా సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా/నవాబ్ పేట్

చేవెళ్ల నియోజకవర్గంలోని పేద, మధ్యతరగతి కుటుంబాల ఆరోగ్య అవసరాలకు ఊరట కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి (సి.ఎం.ఆర్.ఎఫ్) ద్వారా మంజూరు చేసిన చెక్కులను ఈరోజు చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య గారు లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో చేవెళ్ల, నవాబ్ పేట్, శంకర్ పల్లి, షాబాద్ మరియు మొయినాబాద్ మండలాలకు చెందిన లబ్ధిదారులు పాల్గొన్నారు. మొత్తం 145 మంది లబ్ధిదారులకు, రూ. 65,67,000/- (రూపాయలు అరవై ఐదు లక్షల అరవై ఏడు వేల రూపాయలు) విలువ గల చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ %-%రాజకీయాలకు అతీతంగా పేదవర్గాల ఆరోగ్య అవసరాలను తీర్చడంలో సీఎం సహాయనిధి గొప్ప పాత్ర పోషిస్తోంది. కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఖరీదైన వైద్య సేవలను పొందే అవకాశం లేకపోయే వర్గాలకు ఈ సహాయం పెద్ద ఆదరణగా మారింది. అనారోగ్యానికి గురైన పేద ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి" అన్నారు.

అలాగే పేద ప్రజల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని, ఎలాంటి ఇబ్బందులు వచ్చినా ప్రజలు సీఎం సహాయనిధి ద్వారా సహాయం పొందవచ్చని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. లబ్ధిదారులు ఎమ్మెల్యే గారికి, తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.









# సమాచార హక్కు చట్టం (ఆర్టిఐ) 2005 ను అధికారులు కట్టుదిట్టంగా అమలు చేయాలన్నారు

**రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ జి. చంద్రశేఖర్ రెడ్డి.. సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా..**

శనివారం వికారాబాద్ కలెక్టరేట్ లోని సమావేశము హాలు నందు సమాచార హక్కు చట్టం-2005 పై పిఐఓ లకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ జి. చంద్రశేఖర్ రెడ్డి, సమాచార హక్కు చట్టం కమిషనర్లు దేశాల భూపాల్, పీవీ శ్రీనివాస రావు, అయోధ్య రెడ్డి, మోహసిన పర్వీన్, వైష్ణవి మేర్ల జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, కమిషనర్ ఆఫ్ పోలీస్ నారాయణ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సుధీర్, అదనపు కలెక్టర్ రెవిన్యూ లింగ్యా నాయక్, సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ లతో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ చంద్ర శేఖర్ మాట్లాడుతూ, వికారాబాద్ జిల్లాలో 137 సమాచార హక్కు చట్టం ద్వారా తక్కువ దరఖాస్తులు పెండింగులో ఉన్నాయని, ఇదే విధంగా కృషి చేసిన జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు. రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న 17000 దరఖాస్తులను పరిష్కరించి జీరో గా చేయాలనే ఉద్దేశ్యం తో జిల్లాలో పర్యటిస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో ప్రతి సంవత్సరం 1 లక్ష 50 వేల మంది రాష్ట్రంలో సమాచార హక్కు చట్టం ద్వారా సమాచారం అడుగుతున్నారని తెలిపారు. దరఖాస్తు దారుడు కోరిన సమాచారాన్ని హార్డ్, సాఫ్ట్ కాపీ లేదా నేరుగా చూడడం ద్వారా పొందవచ్చని, తెల్ల రేషన్ కార్డ్ దారుడు ఉచితంగా సమాచారాన్ని పొందగలరని, ఇతరులు 10 రూపాయలు కోర్ట్ ఫీ ద్వారా సమాచారాని చెల్లించి సమాచారం పొందవచ్చని అన్నారు. 4(1 బి) ప్రకారం పౌర సేవలు ఏ సమయంలో అందించాలి, అధికారుల వివరాలను తెలిపే సైన్ బోర్డ్ లను ఏర్పాటు చేయాలని, జిల్లా సమాచారాన్ని చట్టం ద్వారా పొందే హక్కు కలిగి ఉందని, వెబ్ సైట్ లో చట్టానికి సంబంధించిన సంపూర్ణ సమాచారం అందుబాటులో ఉంటుందని. 6(1) క్రింద దరఖాస్తు దారుడు కోరిన సమాచారం అందించాలని, ప్రతి కార్యాలయంలో పి ఐ ఓ, ఏ పి ఐ ఓ లు దరఖాస్తులు స్వీకరించి సమాచారం అందించాలని, పబ్లిక్ అడిగిన సంచారం అందించాలని, తెల్ల రేషన్ కార్డు గ్రామ సమాచారం అడిగి నప్పుడు సున్నా, మండల సమాచారం అడిగినప్పుడు 5 రూపాయలు చెల్లించ వచ్చని తెలిపారు. ఆర్టిఐ చట్టం పై అధికారులందరికి సమగ్రమైన అవగాహన కల్పించి పటిష్టంగా అమలు జరగాలని లక్ష్యంగా ఆర్టిఐ కమిషన్ లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. ప్రతి అధికారి తన హక్కులు , బాధ్యతలు చట్టపరంగా పాటించాల్సిన మార్గదర్శకాలను తెలుసుకొని సమాచార హక్కు చట్టం పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. ఆర్టిఐ చట్టాన్ని నిజమైన స్ఫూర్తితో పూర్తి స్థాయిలో అమలు చేయాలని అన్నారు. పిఐఓ ఇచ్చిన సమాచారం సంతృప్తి చెందని పక్షంలో ఫస్ట్ అప్పిలేట్ అథారిటీ సంప్రదించేలా అవగాహన కల్పించాలని కోరారు. అనంతరం చట్టంపై పిఐఓ,ఏపిఐ లకు ఉన్న సందేహాలను నివృత్తి చేశారు.ఈ సమావేశంలో పి ఐ ఓ లు , ఏపి ఐ ఓ లు, జిల్లాలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల ఫస్ట్ అప్పిలేట్ అధికారులు, తహసీల్దార్లు , పోలీస్ అధికారులు సంబంధిత అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..







## శ్రీవివేకానంద స్మార్ట్ కిడ్స్ పాఠశాలలో విద్యార్థులతో బతుకమ్మ సంబరాల ఉత్సవాలు...





**- కరస్పాండెంట్ ప్రిన్సిపల్ చిమ్ముల లతా జైపాల్ రెడ్డి...**

సత్యమేవ జయతే - గుమ్మడిదల గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలోని శ్రీవివేకానంద స్మార్ట్ కిడ్స్ పాఠశాల విద్యార్థులతో శనివారం తెలంగాణ రాష్ట్ర బతుకమ్మ పండగ ఉత్సవాలన్ని పాఠశాల విద్యార్థులకు సూచిస్తూ ఉత్సవాలను ప్రిన్సిపల్ లతారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చిన్నారులు కోలాటాలతో చిందులు వేస్తూ బతుకమ్మ పాటలతో పాఠశాల క్రీడా మైదానం నిండా అమ్మాయిలు చిన్నారులు బతుకమ్మ ఆడుతూ పాడుతూ ఆనందంగా ఉత్సవాలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు సద్దుల బతుకమ్మ విశిష్టతను విద్యార్థులకు కళ్ళకు కట్టినట్లుగా చూపించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థినిలు చిన్నారులు అందమైన నూతన ట్రెడిషనల్ డ్రెస్ ల్లో భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

### గ్రామ పరిపాల అధికారులకు శిక్షణ తరగతులు.

### హత్నూర తహసిల్దార్ పర్వీన్ షేక్.





సత్యమేవ జయతే/హత్నూర హత్నూర మండల పరిధిలోని నూతనంగా నియమించబడ్డ గ్రామ పరిపాలన అధికారుల లకు శనివారం హత్నూర రైతు వేదిక లో సమావేశం మందిరంలో హత్నూర మండలంలోని చెరువుకుంటలకు జియో ట్యాగింగ్ పై గ్రామ పరిపాలన అధికారులకు శిక్షణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తహసిల్దార్ పర్వీన్ షేక్, మాట్లాడుతూ ప్రతి సంవత్సరానికి ఒక్కోసారి చెరువుకుంటలకు చిన్న నీటి వనరుల గణన సంబంధించిన వివరాలు జియో ట్యాగింగ్ పూర్తిచేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ అధికారులు. రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ డీకే అరుణ గారికి వినతి పత్రం ఇచ్చిన రైతులు



సత్యమేవ జయతే - మహబూబ్ నగర్ జిల్లా బాలానగర్ మండలంలోని పలు గ్రామాల రైతులు శనివారం ఎంపీ పార్లమెంట్ సభ్యులు డీకే అరుణ గారికి కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ట్రిపుల్ ఆర్ రోడ్డు నిర్మాణం కోసం తమ సారవంతమైన భూములను కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గతంలో టోల్ గేట్ రాయికల్ నుండి హమీద్ కాటన్ మిల్, హెచ్పీ పెట్రోల్ బంక్ మధ్య నుంచి అలైన్మెంట్ ఖరారు చేసిందని కానీ ఇప్పుడు బాలానగర్ ఇతను నుంచి పెదయ్యపల్లి చౌరస్తా నుంచి వెళ్తుంది అని హెచ్ఎండిఏ వారు సర్వేనెంబర్ తో సహా రిలీజ్ చేశారు ఈ వార్త రాగానే రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు ప్రభుత్వం నుంచి గాని ప్రజాప్రతినిధులు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి సరైన సమాధానం రావడం లేదు అసలు రోడ్డు అనేది మార్చారా లేదా శాటిలైట్ డ్యూటీ చేసుకొని మ్యాప్ ఇచ్చారా అని అనుమానాలు ఉన్నాయి రైతులు ఆరోపించారు. ? బీడు భూములు వ్యవసాయం సాగు చేయని భూమి నుండి తీసుకెళ్లాలని అదేవిధంగా ప్రభుత్వ భూమి నుండి తీసుకురావాలని చిన్న స్వర్ణకారు రైతులను నటించకూడదని అదేవిధంగా గ్రామాలలో లక్ష బాటను పున పరిశీలన చేయాలని పార్లమెంట్ సభ్యులు మహబూబ్నగర్ డీక
.

## నేటి నుంచి ప్రభుత్వ ప్రైవేటు విద్యా సంస్థలకు దసరా పండుగ సెలవులు





సత్యమేవ జయతే- కొండాపూర్ నేటి నుండి అక్టోబర్ మూడవ తేదీ వరకు దసరా పండుగ సందర్భంగా ప్రభుత్వ ప్రైవేటు విద్యా సంస్థలకు సెలవులు ప్రకటిస్తున్నామని కొండాపూర్ మండల ఎంఈఓ దశరథ ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు సెలవుల దినాలలో బయట ఎక్కడ తెలియకుండా ఇంట్లోనే ఉండాలని వర్షంలో కూడా ఎక్కడికి వెళ్లకుండా ఇంట్లోనే ఉండాలని ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఇంటి వద్దనే శ్రద్ధగా చదువుకోవాలని సెలవు దినాలలో విద్యార్థులకు ఇచ్చినటువంటి హోంవర్క్ ను కూడా కంప్లీట్ చేసుకోవాలని శ్రద్ధగా చదువుకొని మళ్ళీ అక్టోబర్ నెలలో మూడో మూడో తారీకు వరకు సెలవులు తర్వాత నాలుగో తేదీన పాఠశాలలు పున ప్రారంభమవుతాయని ఈ సందర్భంగా ఆయన సత్యమేవ జయతే తెలుగు దినపత్రికకు ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా కొండాపూర్ మండల ప్రజలకు విద్యార్థులకు విద్యార్థినులకు అందరికీ దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# హెటిరో ఫార్మా కంపెనీ వ్యర్థాలతో నల్లకుంట పింక్ కలర్ అవ్వడంతో అవస్థలు పడుతున్న దోమడుగు





**హెటిరో ఫార్మా కంపెనీ వ్యర్థాలతో నల్లకుంట పింక్ కలర్ అవ్వడంతో అవస్థలు పడుతున్న దోమడుగు రైతులు గ్రామస్తులు...**

**వ్యర్థ జలాలు వదులుతున్న పరిశ్రమలపై పిసిబి అధికారులు కుమ్మక్కయ్యారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు....**

**వ్యర్థ జలాలను వదిలిపెడుతున్న హెటిరో యూనిట్ 1 పరిశ్రమ యాజమాన్యంపై వెంటనే చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుంది...**



**సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి జయరాజు...**

సత్యమేవ జయతే - గుమ్మడిదల వర్షం నీటితో హెటిరో ఫార్మా కంపెనీ వ్యర్థా జలాలతో గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని దోమడుగు గ్రామ నల్లకుంట పూర్తిగా రసాయన వ్యర్థ జలాలకు పింక్ కలర్ అవడంతో వ్యవసాయ ఆధారిత ప్రాంతం పూర్తిగా కలుషితమై గ్రామంలో ఉన్న రైతులందరూ అనారోగ్యాల పాలవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు గ్రామ ప్రముఖులు ఆయా పార్టీల ముఖ్య నాయకుల వద్దకు వెళ్లి మెమరండాలు ఇచ్చినప్పటికీ వాటిపై ఎలాంటి స్పందన లేకపోవడంతో జిల్లా కలెక్టర్ తో పాటు పదాధికారులకు వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ కూడా పరిశ్రమలకు సంబంధించిన ఆయా శాఖల అధికారులకు ఎన్నిసార్లు వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ కూడా చర్యలు శూన్యమని అన్నారు అయినప్పటికీ హెటిరో పరిశ్రమపై గత మూడు నాలుగు రోజుల నుండి సోషల్ మీడియాలో వైరల్ అయితున్నప్పటికీ సంబంధిత శాఖ పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎట్టి పరిస్థితుల్లో రైతులకు అన్యాయం జరిగితే సిపిఎం పార్టీ జిల్లా నాయకులు జయరాజు, కే రాజయ్య త్వరలోనే గ్రామస్తులతో కలిసి పరిశ్రమ ముందు నిరసన వ్యక్తం చేస్తామని డిమాండ్ చేశారు. సంబంధిత శాఖ అధికారులు వెంటనే స్పందించి ఇట్టి పరిశ్రమపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ కార్యదర్శి కె రవీందర్ తో పాటు గ్రామస్తులు మంగయ్య రైతులు తదితరులున్నారు.

## ఘనంగా 5వ జాతీయ ఫార్మాకోవిజిలెన్స్ వారోత్సవం






సత్యమేవ జయతే- సికింద్రాబాద్ సెప్టెంబర్ 17 %-% 23 వరకు జరుగుతున్న 5వ జాతీయ ఫార్మాకోవిజిలెన్స్ వారం లో భాగంగా, ఫార్మాకోవిజిలెన్స్ ప్రోగ్రామ్ ఆఫ్ ఇండియాతో కలిసి గాంధీ మెడికల్ కళాశాలలో శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు.
ఈ ఏడాది నినాదం లి"మీ భద్రత, ఒక్క క్లిక్ దూరంలో పీవీ పిఐ కి రిపోర్ట్ చేయండి"లిగా నిర్ణయించబడింది. రోగుల భద్రత కోసం ఔషధ దుష్ప్రభావాలను సమయానుకూలంగా నివేదించడం ఎంత ముఖ్యమో ఈ ర్యాలీ ద్వారా వివరించారు.
ఈ సందర్భంగా రోగులు, వైద్యులు, విద్యార్థులు మరియు సామాన్య ప్రజల్లో మందుల భద్రతపై అవగాహన కల్పిస్తూ, ఫార్మాకోవిజిలెన్స్ పాత్రను వివరించారు.
కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా. కె. ఇందిర, మెడికల్ సూపరింటెండెంట్ డా. ఎన్. వాణి, డిప్యూటీ సూపరింటెండెంట్ డా. సునీల్, ఆర్ ఎం ఓ డా. శేషాద్రి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రవి శేఖర్ రావు, ఫార్మకాలజీ విభాగాధిపతి, అధ్యాపకులు, పీజీ విద్యార్థులు, అండర్‌గ్రాడ్యుయేట్ విద్యార్థులు పాల్గొన్నారు. అందరూ ఫార్మాకోవిజిలెన్స్ బలోపేతానికి తమ వంతు సహకారం అందించాలని కోరారు.

## బసిరెడ్డిపల్లిలో బైక్ ఈవెంట్స్ ను ప్రారంభించిన పరిగి ఎమ్మెల్యే టీ రామ్మోహన్ రెడ్డి....

. సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా.
పరిగి మండలంలోని బసిరెడ్డిపల్లి గ్రామంలో డెక్కన్ మానియా సంస్థ ఆధ్వర్యంలో బైక్ ఈవెంట్స్ ను ఘనంగా నిర్వహించారు. ఈ ఈవెంట్స్ ను పరిగి ఎమ్మెల్యే %డ% డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి గారు ప్రారంభించి,అనంతరం స్వయంగా బైక్ నడుపుతూ యువతతో కలిసి పాల్గొన్నారు.లి
ఈ సందర్భంగా ఎమ్మెల్యే టీ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ...పరిగి నియోజకవర్గంలో ఇలాంటి ఈవెంట్స్ నిర్వహించబడటం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ఇలాంటి స్పోర్ట్స్ ఈవెంట్స్ నిర్వహించడం ద్వారా పర్యాటక రంగం మరింత అభివృద్ధి చెందుతుందని,స్థానికులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని విశ్వాసం వ్యక్తం చేశారు.నియోజకవర్గంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి దశలోకి తీసుకెళ్లే విధంగా అన్ని ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నామని తెలిపారు.



ప్రత్యేకంగా లక్నాపూర్ ప్రాజెక్ట్, జాఫర్ పల్లిలో అర్బన్ పార్క్,పాంబండ శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం వంటి ప్రదేశాలను పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దే ప్రణాళికలను సిద్ధం




చేస్తున్నామని ఎమ్మెల్యే గారు తెలిపారు.అలాగే యువతలో క్రీడాస్ఫూర్తి, సామాజిక బాధ్యత, సానుకూల ఆలోచనలు పెంపొందించడంలో ఇలాంటి ఈవెంట్లు ముఖ్యపాత్ర పోషిస్తాయని చెప్పారు. ఈ సందర్భంగా పాల్గొన్న వారికి ఆల్ ది బెస్ట్ తెలిపారు..

## విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందిచడమే లక్ష్యం

**- పెరుమాళ్ల ఎడ్యూకేటషనల్ సోసైటి ఛైర్మన్ పి. వెంకట్ రెడ్డి**

**- శ్రీసాయిమేధాలో అట్టహాసంగా ఇన్వెస్టిచర్ సెర్మనీ..**

సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా..తాండూరు, : ఉపాధ్యాయులు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించడంతో పాటు జవాబుదారితనం పాటించేలా తయారు చేయాలని పెరుమాళ్ల ఎడ్యుకేషనల్ సొసైటీ ఛైర్మన్, శ్రీ సాయి మేధ విద్యాలయ కరస్పాండెంట్ పెరుమాళ్ల వెంకట్ రెడ్డి అన్నారు.

శనివారం తాండూరు పట్టణం శివాజీ చౌక్ లోని శ్రీ సాయి మేధ విద్యాలయంలో విద్యార్థులకు నాయకత్వ బాధ్యతల అప్పగింత (ఇన్వెస్టిచర్ సెర్మనీ)పై ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. స్కూల్ పీపుల్ లీడర్ (విద్యార్థి, విద్యార్థిని) క్లబ్ జనరల్ సెక్రెటరీ, అసిస్టెంట్ జనరల్ సెక్రెటరీ ఆరోతరగతి నుంచి పదో తరగతి వరకు (గ్రీన్, రెడ్, ఎల్లో, బ్లూ) గ్రూపుల కెప్టెన్లను ఎన్నుకోగా




వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ పెరుమాళ్ల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు అంకితభావం, చిత్తశుద్ధితో పాటు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకునేందుకు కృషి చేయాలన్నారు.

ప్రపంచానికి నైతికత, దూరదృష్టి కలిగిన నాయకత్వం అవసరమన్నారు. పాఠశాలలో విద్యార్థినీవిద్యార్థులకు హెడ్ బాయ్, హెడ్ గర్ల్ పదవుల కోసం ఎన్నికలు పెట్టి.. మరోవైపు చట్టసభలకు ప్రజాప్రతినిధులకు ఎన్నుకున్నట్టుగా ఎన్నికల పోలింగ్ విద్యార్థులకు అవగాహన కల్పించిన ఉపాధ్యాయులను అభినందించారు. ముఖ్యంగా, విద్యార్థి కౌన్సిల్‌లో ఎన్నుకోబడిన వారందరికీ శు భాకాంక్షలు తెలిపారు. నాయకత్వం అంటే కేవలం అధికారం కాదు, సేవ చేయడమన్నారు. పదవి బాధ్యతలు తీసుకున్న విద్యార్థులు సహ విద్యార్థులకు మార్గనిర్దేశం చేస్తూ వారి సమస్యలను తెలుసుకోవాలన్నారు. విద్యార్థులకు చక్కటి మార్గనిర్దేశం చేసి, వారిలోని నాయకత్వ లక్షణాలను ప్రోత్సహించడంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకమైనదాని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు మంజుల రెడ్డి, కల్పన, ప్రిన్సిపల్ సజిత, వైస్ ప్రిన్సిపాల్ నవీన్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

సత్యమేవ జయతే

ఆదివారం 21 సెప్టెంబర్ 2025

## యూత్ డిక్లరేషన్ ఒక మోసం: మెతుకు ఆనంద్

### వికారాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



సత్యమేవ జయతే వికారాబాద్ టౌన్ . వికారాబాద్ పట్టణం ఎన్నెపల్లి లోని %దీ=హా% భవన్ (%దీ=హా% పార్టీ జిల్లా కార్యాలయం) లో వికారాబాద్ మండలంలోని అన్ని గ్రామాల %దీ=హా% పార్టీ యువజన విభాగం అధ్యక్షుల తో సమావేశం నిర్వహించారు.సమావేశం అనంతరం కింది విధంగా స్పందించారు.రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్ర యువతకు మాయ మాటలు చెప్పి, రెచ్చగొట్టి, ధర్నాలు చేయించిన కాంగ్రెస్ ప్రభుత్వం తీరా గద్దెనెక్కాక వారిని గాలికి వదిలేసింది.రెండు లక్షల ఉద్యోగాలు దేవుడెరుగు కనీసం వారు నిర్వహించిన పరీక్షలు కూడా సక్రమంగా నిర్వహించకుండా ఎన్నో అవకతవకలు చేసి యువత, నిరుద్యోగుల జీవితాలతో దుర్మార్గంగా ఆడుకుంటున్నది.కాంగ్రెస్ వస్తే యువత బతుకులు మారుతాయని పొరపాటు పడ్డారు. కానీ కాంగ్రెస్ సర్కార్ మొండిగా వ్యవహరిస్తూ యువకులు, నిరుద్యోగుల విషయంలో తప్పుల మీద తప్పులు చేస్తోంది.ప్రభుత్వం ఎన్ని తప్పులు చేసినా ప్రశ్నించొద్దు అన్నట్టు నిరంకుశంగా వ్యవహరిస్తున్నది. నిరుద్యోగులపై లాఠీలను ప్రయోగించి రక్తాన్ని కండ్ల చూసింది. రేవంత్ చెప్పిన కల్లబొల్లి మాటలు నమ్మి రాజీవ్ యువ వికాసం పథకానికి లక్షల మంది తెలంగాణ యువత నమోదు చేసుకున్నారు. కానీ ఈ పథకం కూడా మిగతా హామీల వలె మోసం అని తెలిసింది. యువ వికాసం పథకం చివరకు వికసించకుండానే పోయింది.కాంగ్రెస్ చేస్తున్న ఇలాంటి మోసపూరిత కుట్రలను యువకులు గమనిస్తూనే ఉన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధిచెప్పేందుకు సిద్ధాంగ ఉన్నారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ మండల %దీ=హా% పార్టీ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షులు పడిగళ్ళ అశోక్, మండల మైనార్టీ విభాగం అధ్యక్షులు గయాజ్, మండల యువజన విభాగం అధ్యక్షులు ఉపేందర్ రెడ్డి, సోషల్ మీడియా అధ్యక్షులు అనిల్, %బాజ% విభాగం అధ్యక్షులు శ్రీనివాస్, మండల యువజన విభాగం జనరల్ సెక్రటరీ ఎర్రవల్లి శ్రీధర్ రెడ్డి, నాయకులు ప్రభాకర్ రెడ్డి, లింగం, నవీన్, వెంకటయ్య గౌడ్ మరియు వికారాబాద్ మండలంలోని అన్ని గ్రామాల యువజన విభాగం అధ్యక్షులు పాల్గొన్నారు

## పరిగి డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి గారిసమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు.



.సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా.పరిగి మండలం బసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన %దీ=హా% పార్టీ సీనియర్ నాయకులు జాకీర్ మియా మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పరిగి ఎమ్మెల్యే %డ% డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.ఎమ్మెల్యే %ట==% గారు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు.లిఎమ్మెల్యే %ట==% గారు పరిగి నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి పనులను చూసి కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని పార్టీలో చేరుతున్నామని వారు తెలిపారు.

## "ప్రభుత్వ విద్య వ్యవస్థను నాశనం చేస్తున్న ప్రభుత్వానికి ఓట్లతో బుద్ధి చెప్పాలి" %-% మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు డాక్టర్ పబ్బతి శ్రీకృష్ణ



సత్యమేవ జయతే - సంగారెడ్డి సంగారెడ్డి : తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యను అభివృద్ధి పరచాల్సిన ప్రభుత్వమే దాన్ని క్రమంగా నాశనం చేయాలనే కుట్రలో ఉంది అని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు డాక్టర్ పబ్బతి శ్రీకృష్ణ తీవ్రంగా విమర్శించారు. ఈ రోజు ఆయన సంగారెడ్డి జిల్లా చిట్ కుల్ లోని ఎస్సి గురుకుల పాఠశాలను సందర్శించారు. అక్కడి పరిస్థితులను దగ్గరగా పరిశీలించిన ఆయన, విద్యార్థులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు చూసి చలించిపోయారు.పిల్లలకు నిద్ర పోవడానికి సరైన పడకలు కూడా లేవని, ఒక స్వచ్ఛంద సంస్థ నిర్మించిన తాత్కాలిక రేకుల గదుల్లోనే విద్యార్థులు చదువుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది పూర్తిగా అగ్రకుల అధికార రాజకీయాల ఫలితమని, ఎస్సీ, ఎస్టీ, బీసీ పిల్లలు చదువుకోకుండా చేయాలనే దురుద్దేశంతోనే ప్రభుత్వం కార్యాచరణ అమలు చేస్తోందని ఆరోపించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం "ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్" పేరుతో కొత్తగా స్కూళ్లను ప్రారంభిస్తున్నట్టు చెబుతూ, ఇదంతా పాత ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలను మూసేయడానికి వేసిన ముసుగే అని విమర్శించారు.ఉన్న గురుకుల పాఠశాలల్లో కనీస వసతులు కూడా లేవని, మాల మహానాడు సంస్థ ఈ విషయాన్ని ఎన్నోసార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేకపోవడం దురదృష్టకరమన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థుల కోసం కేటాయించిన నిధులను సరిగా వినియోగించకపోగా, స్వంత భవనాలు కూడా నిర్మించకుండా విద్యను మరింత దూరం చేస్తున్నారు అని పబ్బతి శ్రీకృష్ణ ఆరోపించారు.ఈ పరిస్థితుల్లో ప్రజలంతా ఓటు బలంతో ప్రభుత్వానికి గుణపాఠం చెప్తే తప్ప విద్యను కాపాడలేమని, ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎదిరించేందుకు మాల మహానాడు ఉద్యమాన్ని ఉధృతం చేస్తుందని స్పష్టం చేశారు.

# మార్చిన రీజినల్ రింగ్ రోడ్ (ట్రిబుల్ ఆర్ ) అలైన్మెంట్ ను వెంటనే వెనక్కి తీసుకోవాలి

**-రియల్ ఎస్టేట్ వెంచర్ల బడా బాబుల ప్రయోజనాల కోసమే ట్రిబుల్ ఆర్ రోడ్డు అలైన్మెంట్ మార్పు**

**-ట్రిబుల్ ఆర్ రోడ్డు కోసం బలవంతంగా రైతుల నుండి భూ సేకరణ వెంటనే ఆపాలి**

**-సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్ ప్రభుత్వానికి డిమాండ్**




సత్యమేవ జయతే -కొండాపూర్ రీజనల్ రింగ్ రోడ్ (ట్రిబుల్ ఆర్) కోసం మార్చిన అలైన్మెంట్ ను తక్షణమే వెనక్కి తీసుకోవాని, రియల్ ఎస్టేట్ వెంచర్ల బడా బాబుల ప్రయోజనాల కోసం ట్రిబుల్ ఆర్ అలైన్మెంట్ మార్చడం దారుణమని, రైతుల నుండి బలవంతంగా భూసేకరణ చేస్తే రైతులకు అండగా సిపిఎం పోరాడుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్ అన్నారు డిమాండ్ చేశారు.

ఈరోజు కొండాపూర్ మండల కేంద్రంలోని స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం జరిగింది..

ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ కొండాపూర్ మండలంలో మరేపల్లి, రాంపూర్ తండా , గోటిల గుంట, మాచపల్లి, గంగారం శివన్న గూడెం అలియాబాద్ తొగరపల్లి గిర్మాపూర్ 9 గ్రామాల్లో రీజనల్ రింగ్ రోడ్ కోసం రైతుల నుండి బలవంతంగా భూసేకరణ చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందని అన్నారు. వందల ఎకరాలు ఉన్న భూస్వాముల భూములను కాపాడడం కోసం, రియల్ ఎస్టేట్ వెంచర్ల యజమానుల ప్రయోజనాల కోసం పేద సన్న చిన్న కారు రైతుల భూములను రీజనల్ రింగ్ రోడ్డు పేరుతో ఆక్రమించుకోవడం దౌర్జన్యమని అన్నారు

కావాలనే పేద రైతుల భూములను కోల్పోయేలా రేవంత్ రెడ్డి ప్రభుత్వం అలైన్మెంట్ మార్చిందని తక్షణమే పాత అల్టైన్ మెంట్ విధానాన్ని అమలు చేయాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే రైతుల ప్రభుత్వం అని పేదల ప్రభుత్వమని చెబుతూనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద రైతుల భూములను లాక్కోవడం దౌర్జన్యమని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి 2013 భూ సేకరణ చట్టంలోని నిబంధనలకు అనుగుణంగా మొదట ప్రతిపాదించిన అలైన్మెంట్ ని అమలు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో భూ నిర్వాసితులను ఏకం చేసి రాబోయే కాలంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు. సిపిఎం పార్టీ కొండాపూర్ మండల కార్యదర్శి కె రాజయ్య మాట్లాడుతూ రైతులకు వ్యతిరేకంగా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు అభివృద్ధి పేరుతో రైతుల నుండి బలవంతంగా భూసేకరణ చేయడం దుర్మార్గమని అన్నారు రైతు వ్యతిరేక విధానాలు మానుకోవాలని లేనిపక్షంలో రైతులను ఏకం చేసి పోరాడుతామని అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం కొండాపూర్ మండల కమిటీ సభ్యులు బాబురావు ప్రవీణ్ నాయకులు నర్సింలు అర్జున్ ఆనందం సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# సంవత్సరాలు గడుస్తున్న పూర్తి కాని రోడ్డు





సత్యమేవ జయతే వికారాబాద్ ల్లా/నవాబుపేట,సెప్టెంబర్ 20: ఏకమామిడి %-% నవాబుపేట రహదారి: 400 మీటర్ల పనులు నిలిచిపోవడంతో వాహనదారుల ఇబ్బందులుఏకమామిడి నుండి నవాబుపేటకు కలిపే రహదారి పనులు ఏళ్ల తరబడి పూర్తికాకుండా నిలిచిపోయాయి. కేవలం 400 మీటర్ల రహదారి మిగిలి ఉండగా, దాంబర్ వేస్తే పనులు తేలికగా పూర్తవుతాయి. కానీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఇప్పటికీ పనులు పూర్తికాలేదు. ప్రజల సమస్యలు :వర్షాకాలంలో బురద, నీటి గుంతలతో ప్రయాణం కష్టసాధ్యం.వేసవిలో గుంతలు, ధూళి వాహనదారుల ప్రాణాలకు ముప్పు. విద్యార్థులు, రైతులు, ఉద్యోగులు ప్రతిరోజూ ఇబ్బందులు పడుతున్నారు.ఎప్పుడైనా ప్రమాదం జరుగుతుందేమోనన్న భయం. వాహనదారుల డిమాండ్ :మిగిలిన 400 మీటర్ల రహదారి పనులు వెంటనే పూర్తి చేయాలి.భద్రతా చర్యలు తక్షణం తీసుకోవాలి.నిర్లక్ష్యం చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలి.

# రాష్ట్రంలో కొత్త డయాలసిస్ సెంటర్ల ఏర్పాటుపై ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులతో ఆరోగ్యశ్రీ ట్రస్ట్ ఆఫీస్‌లో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సమీక్ష సమావేశం

సత్యమేవ జయతే -హైదరాబాద్ఒకప్పుడు అంటువ్యాధుల సమస్య ఎక్కువగా ఉండేదని.. ఇప్పుడు జీవనశైలి వ్యాధుల సమస్య ఎక్కువైందని.. ఇందుకు అనుగుణంగా వైద్య వ్యవస్థలో కూడా మార్పులు రావాల్సిన అవసరం ఉందని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు.రాష్ట్రంలో కొత్త డయాలసిస్ సెంటర్ల ఏర్పాటుపై ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులతో శనివారం ఆరోగ్యశ్రీ ట్రస్ట్ ఆఫీస్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో హెల్త్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తు, ఆరోగ్యశ్రీ సీఈవో ఉదయ్ కుమార్, టీజీఎంఎస్ఐడీసీ ఎండీ ఫణీంద్ర రెడ్డి, టీవీవీపీ కమిషనర్ అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలో కిడ్నీ జబ్బులు, డయాలసిస్ పేషెంట్ల సంఖ్య పెరుగుతున్న తీరును అధికారులు మంత్రికి వివరించారు. 2009లో డయాలసిస్ సేవలు ప్రారంభించినప్పుడు 1230 మంది డయాలసిస్ పేషెంట్లు, ఉంటే ఇప్పుడు ఆ సంఖ్య 12 వేలు దాటిందని తెలిపారు. ఈ సంఖ్య మరింత పెరిగే ప్రమాదం ఉందన్నారు.ఈ అంశంపై మంత్రి మాట్లాడుతూ.. కిడ్నీ, కేన్సర్ జబ్బులు పెరగడంపై ఆందోళన వ్యక్తం చేశారు.దేశంలో, రాష్ట్రంలో ఒకప్పుడు అంటువ్యాధుల సమస్య ఉండేదని, ఆ వ్యాధుల నియంత్రణకు అనుగుణంగానే మన వైద్య రంగం తయారు చేయబడిందన్నారు.కానీ, ఇప్పుడు పరిస్థితి తారుమారైందని, అంటువ్యాధులు తగ్గిపోయి, నాన్ కమ్యునికేబుల్ డిసీజ్‌లు పెరిగిపోయాయన్నారు.

ఆహారపు అలవాట్లు, ఒత్తిడితో కూడిన సెడెంటరీ లైఫ్ స్టైల్ వంటి అనేక కారణాల వల్ల కుగ్రామంలో కూడా బీపీ, షుగర్, కిడ్నీ, గుండె



జబ్బులు, కేన్సర్లు పెరుగుతున్నాయన్నారు.ఇప్పుడు మారిన పరిస్థితులకు అనుగుణంగా వైద్య వ్యవస్థ మారాల్సిన అవసరం ఉందన్నారు. ఈ అంశంపై స్టడీ చేయాలని, ఇతర దేశాల్లో అవలంభిస్తున్న పద్ధతులను పరిశీలించాలని అధికారులకు సూచించారు.నాన్ కమ్యునికెబుల్ డిసీజ్‌ల నివారణ, నియంత్రణ, చికిత్స అంశాలపై ఎక్కువగా ఫోకస్ చేయాలన్నారు. నాన్ కమ్యునికెబుల్ డిసీజ్‌లు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై, ఆరోగ్యకరమైన జీవన విధానంపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.

బీపీ, షుగర్లు వస్తే పోయేవి కాదు అని, కిడ్నీ జబ్బులు, కేన్సర్ల చికిత్స ఒక్కరోజుతోనేది ఒక నెలతోనే పూర్తవ్వదన్నారు.

# భారత్‌ను దూరం చేసుకుంటే భారీ నష్టం... ట్రంప్‌ను హెచ్చరించిన నిపుణులు!

**భారత్‌తో సంబంధాల విషయంలో ట్రంప్ ప్రభుత్వానికి నిపుణుల గట్టి హెచ్చరిక**

**ఇండియాను దూరం చేసుకోవడం చైనాకు మేలు చేస్తుందని తీవ్ర ఆందోళన**

**రష్యా నుంచి చమురు కొనుగోలుపై సుంకాలతో పెరిగిన ఉద్రిక్తతలు**

**పాకిస్థాన్ పట్ల ఉదారంగా వ్యవహరించడంపై వెల్లువెత్తిన విమర్శలు**

**భారత్-అమెరికా మధ్య నమ్మకం తగ్గితే ఇద్దరికీ నష్టమన్న నిపుణులు**

భారత్‌తో వ్యూహాత్మక సంబంధాలను దెబ్బతీసే విధంగా వ్యవహరించవద్దని అమెరికాకు చెందిన ప్రముఖ వ్యూహాత్మక నిపుణులు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వానికి హెచ్చరికలు జారీ చేశారు. భారత్‌ను దూరం చేసుకోవడం అమెరికాకు తీరని నష్టమని, ఇది ప్రత్యర్థి చైనాకు మేలు చేస్తుందని వారు స్పష్టం చేశారు. ఈ మేరకు 'యూరేషియా రివ్యూ' పత్రిక శనివారం ఒక కథనాన్ని ప్రచురించింది.అమెరికా మాజీ ఉన్నతాధికారులు కర్ట్ క్యాంప్‌బెల్, జేక్ సల్లివన్ 'ఫారిన్ అఫైర్స్' పత్రికలో రాసిన వ్యాసాన్ని ఈ నివేదిక ఉటంకించింది. "భారత్‌తో బలమైన బంధాన్ని నిర్మించుకోవడం ఎంత కష్టమో, అసలు ఆ బంధం లేకపోవడం అంతకంటే పెద్ద నష్టం" అని వారు పేర్కొన్నారు. ఇదే సమయంలో, అమెరికా మాజీ గవర్నర్ నిక్కీ హేలీ కూడా ట్రంప్ విధానాలపై ఆందోళన వ్యక్తం చేశారు. భారత్‌తో సంబంధాలను పాడుచేసుకుంటే అది చైనాకు మార్గం సుగమం చేసినట్లే అవుతుందని ఆమె హెచ్చరించారు.రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేస్తున్న కారణంగా ట్రంప్ ప్రభుత్వం సుంకాలు విధించడం ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలకు దారితీసింది. అయితే, చైనాతో సంబంధాలు కొనసాగిస్తున్న పాకిస్థాన్‌పై మాత్రం ఎలాంటి ఆంక్షలు లేకుండా వాణిజ్య ఒప్పందాలు చేసుకోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అమెరికా ఈ ద్వంద్వ వైఖరితో తన ముఖ్య భాగస్వాముల్లో ఒకటైన భారత్‌ను దూరం చేసుకునే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. భారత్, అమెరికా మధ్య నమ్మకం తగ్గితే హిందూ మహాసముద్ర ప్రాంతంలో ఇరు దేశాల ప్రాబల్యం తగ్గుతుందని వారు విశ్లేషించారు.

ఇటీవల పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్‌కు ట్రంప్ వైట్‌హౌస్‌లో ఆతిథ్యం ఇవ్వడం కూడా వివాదాస్పదమైంది. అమెరికా సైనికాధికారుల సమక్షంలో ఫ్లోరిడాలో జరిగిన ఒక సమావేశంలో మునీర్, "పాకిస్థాన్ పడిపోతే, అది ప్రపంచంలో సగభాగాన్ని తనతో పాటు కిందకు లాగుతుంది" అని భారత్‌ను ఉద్దేశించి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై తీవ్ర విమర్శలు వచ్చాయి. పెంటగాన్ మాజీ అధికారి మైఖేల్ రూబిన్, మునీర్‌ను "సూటు వేసుకున్న ఒసామా బిన్ లాడెన్"తో పోల్చారు.

ప్రచ్ఛన్నయుద్ధం ముగిసినప్పటి నుంచి భారత్ అమెరికాకు నమ్మకమైన మిత్రదేశంగా ఉందని, 'క్వాడ్' కూటమిలో కీలక సభ్యురాలిగా ఉందని నివేదిక గుర్తుచేసింది. ఇండో-పసిఫిక్ వ్యూహంలో భారత్ గుండెకాయ వంటిదని, చైనా ప్రభావాన్ని ఎదుర్కోవడంలో ఇరు దేశాల భాగస్వామ్యం ఎంతో కీలకమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## నిజామాబాద్ కమిషనరేట్‌లో 9 మంది ఎస్ఐలకు పోస్టింగులు

### - సీపీ సాయి చైతన్య ఉత్తర్వులు జారీ



సత్యమేవ జయతే - నిజామాబాద్ నిజామాబాద్ : నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్లోని వీఆర్ (వేకెన్సీ రిజర్వ్)లో ఉన్న సబ్ ఇన్స్ పెక్టర్ లకు వివిధ పోలీస్ స్టేషన్ల లో పోస్టింగ్ లు ఇస్తూ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో వివిధ పోలీస్ స్టేషన్లలో ఎస్ హెచ్ ఓ లుగా విధులు నిర్వర్తించిన ఎస్సై లను వివిధ కారణాల వల్ల వీఆర్‌కు బదిలీ చేశారు. ప్రస్తుతం వీఆర్ లో ఉన్న 9 మంది ఎస్ఐలకు కమిషనరేట్ పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్ లలో పోస్టింగ్ కల్పిస్తూ సీపీ ఉత్తర్వులు జారీ చేశారు.

వీఆర్ లో ఉండి ఆర్మూర్ పోలీస్ స్టేషన్ అటాచ్డ్‌గా పనిచేస్తున్న ఎస్సై గోవింద్ ను నిజామాబాద్ సీఈసీఎస్ కు బదిలీ చేశారు. ఆరో టౌన్ పోలీస్ స్టేషన్ లో అటాచ్డ్‌గా ఉన్న సిలివేరి మహేష్, వీఆర్ లో ఉన్న గంగుల మహేష్ ను నిజామాబాద్ సీసీఎస్ లో పోస్టింగ్ కల్పించారు. గురుక మహేష్ నిజామాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు, సామ శ్రీనివాస్ సౌత్ రూరల్ సీఐ ఆఫీస్ నుండి రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ-2 గా బదిలీ చేశారు.

మొగులయ్య వన్ టౌన్ అటాచ్డ్ నుండి మాక్లూర్ ఎస్సై-2 గా బదిలీ చేశారు. వినయ్ కుమార్ వీఆర్ నుండి ఆర్మూర్ పోలీస్ స్టేషన్ కు, సైనా రావు వీఆర్ నుండి స్పెషల్ బ్రాంచ్ విభాగానికి, బీబీఎస్ రాజును వీఆర్ నుండి కలెక్టరేట్ కార్యాలయానికి అటాచ్డ్ చేస్తూ పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. పోస్టింగులు ఇచ్చిన సిబ్బంది వెంటనే తమకు కేటాయించిన స్థానాల్లో రిపోర్ట్ చేయాల్సిందిగా ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## ఎక్కువ సంఖ్యలో మహిళా పోలీసులను నియమించాలి.. బతుకమ్మ ఏర్పాట్లపై కలెక్టర్ స్నేహ శబరీష్



సత్యమేవ జయతే - హనుమకొండ హనుమకొండ : చారిత్రక రుద్రేశ్వరస్వామి వేయిస్తంభాల దేవాలయంలో ఈ 21న బతుకమ్మ వేడుకలు నిర్వహించనున్నారు. శనివారం వేయి స్తంభాల దేవాలయ ప్రాంగణంలో జరిగే బతుకమ్మ ఏర్పాట్లను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, మున్సిపల్ కమిషనర్ చాహత్ వాజ్‌పేయి, మున్సిపల్ అధికారులు, విద్యుత్ అధికారులు, రెవెన్యూ అధికారులు, ఆర్డీఓ, ఎమ్మార్వో, సిటీ డీసీపీ సలీమా, ఏసీపీ నరసింహారావు, ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ, హనుమకొండ సీఐ మచ్చ శివకుమార్, ట్రాఫిక్ సీఐ సీతారెడ్డి, కేంద్ర పురావస్తుశాఖ సీఏ అజిత్, దేవాలయ కార్యనిర్వాహణ అధికారి డి.అనిల్‌కుమార్, ఆలయ ప్రధానార్చకుడు గంగు ఉపేందర్‌శర్మ, టూరిజం శాఖ జిల్లా అధికారి శివాజీతో కలిసి కలెక్టర్ దేవాలయ ప్రాంగణమంతా పరిశీలించారు.

తగిన ఏర్పాట్లు చేయాలని, దేవాలయానికి తరలివచ్చే మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తూర్పు గేట్ నుంచి బ్యార్‌గేట్స్ ఏర్పాటు చేయాలని ఆ బ్యార్‌గేట్ల ద్వారానే వీఐపీలను మంత్రులను తీసుకురావాలన్నారు. దేవాలయ దర్శనం అనంతరం స్టేజీపైకి స్వాగతించాలని అధికారులను కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. వీఐపీలు బతుకమ్మ ఆడుకోవడానికి స్పెషల్‌గా పెద్ద బతుకమ్మ ఏర్పాటు చేయాలని సూచించారు. దేవాలయ ప్రాంతమంతా విద్యుత్ అలంకరణ ఉండే విధంగా ఏర్పాట్లు చేయాలని విద్యుత్ అధికారులకు సూచించారు.

సాంస్కృతిక కార్యక్రమాలు, అదేవిధంగా మైక్ సెట్లు, ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేయాలని, ఎక్కువ సంఖ్యలో మహిళా పోలీసులను నియమించాలని, పారిశుధ్య కార్యక్రమాలు కూడా సక్రమంగా జరపాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ 22వ తేదీ ఉదయం 7 గంటల వరకు బతుకమ్మ పువ్వులు తొలగించి శుభ్రంగా ఉంచాలని, దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమవుతున్నందున క్లీన్‌గా ఉంచాలని అధికారులకు మున్సిపల్ కమిషనర్ సూచించారు. మాస శివరాత్రి పురస్కరించుకొని దేవాలయంలో రుద్రేశ్వరీ-రుద్రేశ్వరస్వామికి కల్యాణోత్సవం నిర్వహించినట్లు ప్రధానార్చకుడు గంగు ఉపేంద్రశర్మ తెలిపారు.

## ఆర్టీసీ బస్టాండ్లలో పని చేస్తున్న కార్మికులకు పని భద్రత కల్పించాలి




సత్యమేవ జయతే - హనుమకొండ హనుమకొండ : హనుమకొండ ఆర్టీసీ బస్టాండ్లలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికుల పట్ల వివక్షత చూపుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని, కార్మికులకు పనిభద్రత కల్పించాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మందసంపత్ డిమాండ్ చేశారు.శనివారం హనుమకొండలో జరిగిన కేవీపీఎస్ జిల్లా అత్యవసర సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. హనుమకొండలోని ఆర్టీసీ బస్టాండ్లలో ఎక్కువగా దళిత మహిళలు కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులుగా పనిచేస్తున్నారన్నారు. చాలీ చాలని జీతాలతో అవస్థలు పడుతున్నారని, కుటుంబాన్ని పోషించేందుకు విధి లేని పరిస్థితుల్లో ఈ పనులు చేస్తున్నారని అన్నారు. అయితే కొందరు సంబంధిత అధికారులు నిత్యం వారిని వేధింపులకు గురి చేస్తూ అనేక రకాలుగా అవమానపరుస్తున్నారని, దీని వెంటనే అరికట్టాలన్నారు.గత 15 సంవత్సరాలుగా వరంగల్ -1 డిపోలో పనిచేస్తున శనిగరపు పూర్ణ అనారోగ్యంగా ఉండటంతో అనుమతి తీసుకొనే పనికి రాకుంటే వివిధ కారణాలు చూపుతూ దుర్భాషలాడి పనిలో నుంచి తీసివేసారని, ఇట్టి అధికారిపై చర్యలు తీసుకొని ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని పని భద్రత కల్పించాలన్నారు.రాజకీయ మెప్పు పొందేందుకు కొందరు అధికారులు, కార్మికులను ఇబ్బందులు పెడుతున్నారని అలాంటి వారిపై చర్యలు తీసుకొని తొలిగించిన వారిని వెంటనే పనిలోకి తీసుకోవాలని లేని పక్షంలో కేవీపీఎస్ ఆద్వర్యంలో పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో కేబీపీఎస్ జిల్లా అధ్యక్షుడు ఓరుగంటి సాంబయ్య, జిల్లా మాజీ అధ్యక్షుడు మంద మల్లేశం, జిల్లా నాయకులు ఐత మారుతి, ఒంటెల పాపయ్య, జంపాల రమేష్ పాల్గొన్నారు.

# "మహిళలను కోటీశ్వరులుగా చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యం" - మంత్రి వివేక్ వెంకటస్వామి





సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో జీహెచ్ఎంసీ పరిధిలోని మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల పంపిణీ జరిగింది. కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రులు వివేక్ వెంకటస్వామి, పొన్నం ప్రభాకర్, సీతక్క పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి వివేక్ మహిళలకు పిలుపునిస్తూ %-% "వడ్డీ లేని రుణాలను అవకాశంగా తీసుకొని, ఆర్థికంగా ఎదిగేందుకు వినియోగించాలి. ప్రతి మహిళ తన సంఘాన్ని, కుటుంబాన్ని అభివృద్ధి దిశగా నడిపించాలి" అని అన్నారు.

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) పరిధిలోని స్వయం సహాయక మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమం ఈ రోజు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో నిర్వహించబడింది. మహిళల ఆర్థిక స్థితిని మెరుగుపరచడం, స్వయం సహాయక సంఘాలను మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టింది.

ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనతో పాటు మంత్రులు వివేక్ వెంకటస్వామి, పొన్నం ప్రభాకర్, సీతక్క గార్లు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వేదికపై స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలను వారు స్వయంగా అందజేశారు. రుణాలు అందుకున్న మహిళలను అభినందించారు, ప్రోత్సహించారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి గారు మాట్లాడుతు, కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధికి పూర్తిగా కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. "స్వయం సహాయక సంఘాల్లోని మహిళలు ఇతర మహిళలకు ఆదర్శంగా నిలవాలి. మీరు మాత్రమే కాదు, మీరు సభ్యులుగా ఉన్న సంఘాలన్నీ కోటీశ్వర సంఘాలుగా మారాలి. అందుకే ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను అందిస్తోంది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ కుటుంబాలకు ఆర్థికంగా బలమైన స్థితిని కల్పించాలి," అని ఆయన అన్నారు.

అలాగే, ఈ రుణాలు కేవలం డబ్బు కోసం కాదు, అది ఒక ఆత్మవిశ్వాసానికి చిహ్నంగా, ఆర్థిక స్వావలంబన సాధించే మార్గంగా ఉండాలని, ప్రతి మహిళ తన సంఘం ద్వారా అభివృద్ధిని సాధించి, సామాజికంగా బలపడాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమం మహిళల్లో నూతన ఆశలు రేకెత్తించేలా, ఆర్థిక స్వావలంబన దిశగా నడిపించేలా సాగింది. వేదికపై మహిళలు తమ సంఘాల విజయాలను, ఎదురైన సవాళ్లను వివరించడంతో పాటు, ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతుకు కృతజ్ఞతలు తెలిపారు.

# "పిచ్చుకల సంఖ్య తగ్గిపోవడం పర్యావరణానికి హెచ్చరిక" %-%

## -మంత్రి వివేక్ వెంకటస్వామి

సత్యమేవ జయతే - హైదరాబాద్

హైదరాబాద్ : ప్రపంచ పిచ్చుకల దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్లెండేల్ ఇంటర్నేషనల్ స్కూల్ నిర్వహించిన 3కే రన్‌ను మంత్రి వివేక్ వెంకటస్వామి జెండా ఊపి ప్రారంభించారు. పర్యావరణ సమతుల్యతలో పిచ్చుకల పాత్రను గుర్తుచేస్తూ, ప్రజలంతా చెట్లు నాటి, పక్షులకు ఆహారం, నీరు అందించే అలవాటు పెంచుకోవాలన్నారు. పాఠశాల స్థాయి నుంచే పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ప్రపంచ పిచ్చుకల దినోత్సవాన్ని పురస్కరించుకొని సన్ సిటీలోని గ్లెండేల్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రత్యేకంగా నిర్వహించిన 3కే రన్ కార్యక్రమం వేడుకల మధ్య జరిగింది. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర గనుల మరియు కార్మిక శాఖ మంత్రి శ్రీ వివేక్ వెంకటస్వామి గారు జెండా ఊపి ప్రారంభించారు. ఆయనతో పాటు ఆయన సతీమణి శ్రీమతి సరోజన గారు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు మద్దతుగా నిలిచారు.

ఈ సందర్భంగా మంత్రి వివేక్ మాట్లాడుతూ, పర్యావరణ సమతుల్యతలో పిచ్చుకలు ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయని గుర్తుచేశారు. ప్రస్తుత కాలంలో పిచ్చుకల సంఖ్య వేగంగా తగ్గిపోతుండటాన్ని చూస్తే అది మన సమాజానికి, పర్యావరణానికి హెచ్చరికగా భావించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. చిన్నపాటి పక్షిలాంటివి కనిపించక పోవడం మన జీవన శైలిలో మార్పులను సూచిస్తున్నదని పేర్కొన్నారు.

ప్రజలందరూ తమ ఇంటి చుట్టూ చెట్లు నాటి, పక్షులకు నీరు, ధాన్యాన్ని అందించే అలవాట్లను పెంపొందించుకోవాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచే కార్యక్రమాలను చిన్నప్పటి నుంచే చేపట్టాల్సిన అవసరం ఉందని, పాఠశాల స్థాయిలోనే విద్యార్థుల్లో ఈ భావనను నాటాలని అన్నారు. ఈ సందర్భంగా గ్లెండేల్ ఇంటర్నేషనల్ స్కూల్ నిర్వహించిన 3కే రన్‌ను అభినందించిన మంత్రి, పర్యావరణ పరిరక్షణపై పిల్లల్లో చైతన్యం కలిగించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో అవసరమన్నారు. ఈ స్కూల్ ఇచ్చిన సందేశం ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.






# గద్వాల ఎమ్మెల్యేపై తిరగబడ్డ ఒరిజినల్ కాంగ్రెస్ నాయకులు..

### .. కలెక్టరేట్ ముందు ధర్నా



సత్యమేవ జయతే - జోగులాంబ గద్వాల్

జోగులాంబ గద్వాల్ : గద్వాలలో ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డిపై ఒరిజినల్ కాంగ్రెస్ నాయకుల తిరుగుబాటు రోజురోజుకీ ఎక్కువైపోతుంది. బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన కృష్ణమోహన్ రెడ్డి ఎన్నికల అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ నుంచి వచ్చిన వారు ఆధిపత్యం చెలాయిస్తుండటంతో.. మొదట్నుంచి పార్టీని నమ్ముకుని ఉన్న తమకు అన్యాయం జరుగుతుందని ఒరిజినల్ కాంగ్రెస్ నాయకులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.వేరే పార్టీ నుంచి వచ్చి మాపై మీ పెత్తనమేంటి అని బండ్ల కృష్ణమోహన్ రెడ్డిని కాంగ్రెస్ నాయకులు నిలదీస్తున్నారు. దమ్ముంటే రాజీనామా చేసి తమ సహాయం లేకుండా గెలవాలని సవాలు విసరుతున్నారు. బుధవారం జరిగిన ప్రజాపాలన దినోత్సవంలో ఒరిజినల్ కాంగ్రెస్ నాయకులను అవమానించడంపై మండిపడుతున్నారు. ప్రజాపాలన దినోత్సవంలో భాగంగా గద్వాలలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఢిల్లీలో రాష్ట్ర అధికార ప్రతినిధి జితేందర్ రెడ్డి, ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, కలెక్టర్‌తో పాటు స్థానిక మార్కెట్ కమిటీ చైర్మన్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా వారిని స్టేజిపై కూర్చోబెట్టారు. కానీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా ఉన్న నీలి శ్రీనివాస్, అలంపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొడ్డప్పలను మాత్రం వేదికపైకి ఆహ్వానించలేదు. దీంతో వారు వేదిక పైకి వెళ్లి అధికారులను అడిగే ప్రయత్నం చేయగా.. పోలీసులు వారిని కిందకు నెట్టివేశారు. కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని ఉన్నప్పటికీ.. వేరే పార్టీల నుంచి వచ్చిన వారి కారణంగా తాము అన్యాయానికి గురవుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అధికార పార్టీలో ఉన్నప్పటికీ వేదికను పంచుకునే అవకాశం ఎందుకు ఇవ్వరంటూ ప్రశ్నించారు. ఈ క్రమంలోనే వారితో పాటు పలువురు ఒరిజినల్ కాంగ్రెస్ నాయకులు తిరగబడ్డారు. తమను అవమానించిన ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలని ఒరిజినల్ కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. గద్వాల ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాకు దిగారు.




# రేపు ఎంగిలి పూల బతుకమ్మ

సత్య మేవ జయతే నారాయణ ఖేడ్‌బతుకమ్మ పేర్చడానికి అవసరమైన పూల కోసం మహిళలు, పిల్లలు పొలాలు, చెట్లు, గట్లు తిరుగుతూ సేకరిస్తారు. తీరొక్క పూలన్నీ కోసి తెచ్చి ఇంట్లో పెట్టుకుంటారు.

ఇందులో ఎక్కువగా తంగేడు పూలు, గునుగు, తామర పూలు, చామంతి, బంతి, సీత జడలు ఎక్కువగా ఉంటాయి. బతుకమ్మ కోసం ముందు రోజుగానే పూలు తెచ్చి నీళ్లు చల్లి ఉంచుతారు. పూలు నిద్ర చేస్తాయి కాబట్టి ఎంగిలి పూలు అంటారని కొంత మంది మహిళలు పేర్కొన్నారు. మరికొందరు ఏమన్నారంటే పితృ పక్ష అమావాస్య రోజు చాలా మంది తమ పెద్దలను, పూర్వీకులను తలుచుకుంటూ తర్పణాలు ఇస్తుంటారు. ఆ రోజున భోజనం చేసిన తర్వాత బతుకమ్మ తయారు చేస్తారు కాబట్టి ఎంగిలి పడటం అంటారని చెప్పారు. ఈ మహాలయ పితృపక్ష అమావాస్యను తెలంగాణ ప్రజలు పితృ పక్ష అమావాస్య, పితృఅమావాస్య, పెత్రమాస అని పిలుస్తుంటారు.

సత్యమేవ జయతే



### మానూర్ మండలం శల్గిరా గ్రామానికి చెందిన బేగరి ప్రశాంత్ సాయి మృతి ఇంజక్షన్ వికటించి .





సత్య మేవ జయతే. మనూర్నారాయణ ఖేడ్ నియోజకవర్గం మనూర్ మండలం లోని, శేల్గిరా గ్రామనికి చెందిన విద్యార్థి బేగరి ప్రశాంత్ సాయి( 14) అనారోగ్యం కారణంగా గ్రామంలోని %=ఫ్రీ% డాక్టర్ వద్దకు తీసుకెళ్లగా డాక్టర్ ఇంజెక్షన్ వేశాడు.దాంతో బాలుడికి ఇన్ఫెక్షన్ ఏర్పడి ఒళ్ళంతా నల్లగా మారి బొబ్బలు ఏర్పడడంతో బీదర్ ఆసుపత్రికి తరలించగా చికిత్సపొందుతూ మృతి.దీంతో బాలుడి తల్లిదండ్రులు మృతికి కారణమైన %=ఫ్రీ% డాక్టర్ పై చర్యలు తీసుకోవాలని మానూర్ పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశారు."లైసెన్స్ లేకుండా నడుపుతున్న ఆర్.ఎం.పి డాక్టర్లు ప్రజల ప్రాణాలతో ఆటలాడుతున్నారు. నిరపరాధుల ప్రాణాలు బలవుతున్న ఈ వైద్య విధానాలను వెంటనే అరికట్టాలి. ఇటువంటి ఆసుపత్రులను, ఆర్.ఎం.పి డాక్టర్లను తక్షణమే మూసివేయాలని, కఠిన చర్యలు తీసుకోవాలని" ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.

## నిండు ప్రాణాన్ని బలి తీసుకున్న అనస్తీషియా హైడోస్.. తన్వి హాస్పిటల్‌లో ఘటన




సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : వైద్యుల నిర్లక్ష్యం కారణంగా ఓ నిండు ప్రాణం బలైంది. ముక్కుపచ్చలారని చిన్నారిని వైద్యం కోసం తీసుకువచ్చిన తల్లిదండ్రులకు గర్భశోకం మిగిలింది. యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలం భీమనపల్లికి చెందిన ధ్యాన మొయిన శేఖర్, జ్యోతి దంపతులకు ఇద్దరు కుమారులు ఒక కూతురు. కూతురు ధ్యానమైన నిహారిక (11) గురువారం సాయంత్రం ప్రమాదవశాత్తు 10 రూపాయల నాణెం మింగింది. దీంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన వనస్థలిపురంలోని హుడా సాయి నగర్ కమాన్ వద్ద ఉన్న తన్వి హాస్పిటల్‌కు తీసుకువచ్చారు. అదే రోజు రాత్రి సర్జరీ చేసిన వైద్యులు నిహారిక మింగిట 10 రూపాయల కాయిన్‌ను తొలగించారు. అనంతరం మరుసటి రోజు ఉదయం (శుక్రవారం) 5 గంటల సమయంలో పేషెంట్ పూర్తిగా కోలుకోకుండానే డిశ్చార్జ్ చేశారు. ఇంటికి తీసుకెళ్లిన తర్వాత శుక్రవారం సాయంత్రం మళ్లీ నిహారిక అస్వస్థతకు గురైంది. వెంటనే శనివారం ఉదయం కుటుంబ సభ్యులు తిరిగి నిహారికను తన్వి హాస్పిటల్‌కు తీసుకువచ్చారు. తన కూతురిని కాపాడాలని హాస్పిటల్ వైద్యులను సిబ్బందిని వేడుకున్నారు. కానీ హాస్పిటల్ యాజమాన్యం నిహారికను తిరిగి అడ్మిట్ చేసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారు. తాము ఏమి చేయలేమని ఇతర హాస్పిటల్‌కు తీసుకువెళ్లాలని ఉచిత సలహా ఇచ్చారు. ఇంతలోనే పాపం పసి ప్రాణం గాలిలో కలిసిపోయింది.

- అనస్తీషియా హైడోస్..

హాస్పిటల్ యాజమాన్యం, డాక్టర్ల నిర్లక్ష్యం కారణంగానే తమ కూతురు ప్రాణాలు కోల్పోయిందని నిహారిక తల్లిదండ్రుల రోదనలు పలువురిని కలిచి వేశాయి. 10 రూపాయల నాణెం తొలగించేందుకు అనుభవం లేని డాక్టర్లు అనస్తేషియా డోస్ ఎక్కువగా ఇవ్వడం వల్లనే చిన్నారి నిహారిక తీవ్ర అస్వస్థతకు గురైందని బంధువులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తన్వి హాస్పిటల్ నిర్వాహకుడు రాము అనే వ్యక్తిపై ఇప్పటికే పలు ఆరోపణలు ఉన్నాయి. ఈ హాస్పిటల్‌లో గర్భస్థ పరీక్షలు నిర్వహించి అబార్షన్లు కూడా చేస్తారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీనిపై వైద్య ఆరోగ్యశాఖ పూర్తిస్థాయి విచారణ చేపట్టి నిహారిక కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

## మంచు లక్ష్మీ ఇష్యూ పై నటి హేమ కామెంట్స్




సత్యమేవ జయతే -హైదరాబాద్ టాలీవుడ్ నటి మంచు లక్ష్మీ ఇష్యూ పై సహ నటి హేమ కామెంట్స్ చేశారు. సినిమా వాళ్లు లోకువయ్యారా అంటూ ఆమె విరుచుకుపడ్డారు. మంచు లక్ష్మీని ఒకరు బాడీ షేమింగ్ చేస్తుంటే ఎవరూ ఖండించలేదని హేమ విమర్శించారు. 'మా' అసోసియేషన్ అధ్యక్షుడు మంచు విష్ణు సొంత సిస్టర్ కే ఇలాంటి పరిస్దితి వస్తే.. మిగతా చిన్న ఆర్టిస్ట్ ల పరిస్దితి ఏంటని ఆమె నిలదీశారు. గతంలో నాపై కూడా అబద్ధాలు ప్రచారం చేశారని.. దాని వల్ల తన 'మా' మెంబర్షిప్ తొలగించారని.. అతి కష్టం మీద తాను తిరిగి 'మా' అసోసియేషన్ లోకి వచ్చానని హేమ గుర్తుచేసుకున్నారు. యాంకర్ సుమపై కూడా కామెంట్స్ చేశారు.. 'మా' అసోషియన్ , ఫిలిం ఛాంబర్ కూడా మంచు లక్ష్మీ విషయంలో రెస్పాండ్ అవ్వాలని కోరుతున్నానని హేమ డిమాండ్ చేశారు.ఇలాఉండగా, తనను ఒక సీనియర్ జర్నలిస్ట్ బాడీ షేమింగ్ చేశాడని, అతడిపై యాక్షన్ తీసుకోవాలని మంచులక్ష్మి ఫిల్మ్ ఛాంబర్ లో ఫిర్యాదు చేసిన విషయం తెల్సిందే. ఆమె నటించిన దక్ష సినిమా ప్రమోషన్స్ లో భాగంగా ఒక ఇంటర్వ్యూకు వెళ్లిన ఆమెను సదురు జర్నలిస్ట్.. మీరు 50 ఏళ్ళ వయస్సులో చిన్న చిన్న బట్టలు వేసుకొని ఫోటోలు పెట్టేముందు ఎలాంటి కామెంట్స్ వస్తాయి అని అనుకొనే పెడతారా అని అడిగాడు. ఇది మంచులక్ష్మికి తీవ్ర ఆగ్రహానికి గురిచేసింది.

ఇక సదు జర్నలిస్ట్ ప్రశ్నకు మంచు లక్ష్మీ కూడా గట్టిగానే సమాధానం చెప్పింది. ఇదే ప్రశ్న మహేష్ బాబును అడగగలరా.. ఎలాంటి ప్రశ్నలు అడుగుతున్నారు. మీరే జనాలకు నేర్పిస్తున్నారు అంటూ ఫైర్ అయ్యింది. అక్కడితో ఆ వివాదం ముగిసింది అనుకుంటే.. మంచు లక్ష్మి నిన్న.. ఆ జర్నలిస్ట్ పై ఫిల్మ్ ఛాంబర్ లో ఫిర్యాదు చేసింది. తనను సదురు జర్నలిస్ట్ బాడీ షేమింగ్ చేశాడని తెలుపుతూ.. అతనిపై చర్యలు తీసుకోవాలని కోరింది. అయితే ఇప్పటివరకు ఫిల్మ్ ఛాంబర్ జర్నలిస్ట్ పై యాక్షన్ తీసుకోలేదని తెలుస్తోంది. ఇక ఈ వివాదంపై నటి హేమ ఫైర్ అయ్యింది. మంచు లక్ష్మీకి మద్దతు పలుకుతూ మంచు విష్ణును స్పందించాల్సిందిగా కోరింది.

# అగ్రవర్ణ సివిల్ తిమింగలాలను ముట్టుకోరేందుకు..? ఏసీబీ పనితీరుపై ఆర్ఎస్పీ సూటి ప్రశ్న..

సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ సీనియర్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. వసూల్ రాజా సీఎం అయితే అధికారులందరూ సుద్దపూసలైతరా..? అని ప్రశ్నించారు.

ఇంతవరకు ఏసీబీ అధికారులు ఒక్క అవినీతి ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్‌లను ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ముట్టుకోలేదు.. ఎందుకని అని ఆర్ఎస్పీ నిలదీశారు. ఎవరినైనా జైలుకు పంపించాలన్నా వాళ్లు బరాబర్ బహుజనులై ఉంటారని ఆయన పేర్కొన్నారు. ఐపీఎస్ ఎన్ సంజయ్ (ఏపి కేడెర్), ఐపీఎస్ పీవీ సునీల్ కుమార్ (ఏపి) ని కూడా జైలుకు పంపించాలని శతవిధాలా ప్రయత్నిస్తున్నారు. ఆయన మీద ఎలాంటి ఆధారాలు దొరకలేదు కావున వేరే తుఫైల్ కేసులో ఇరికించాలని చూస్తున్నారు. ఇప్పటికే ఆయన సస్పెన్షన్‌లో ఉన్నారని ఆర్ఎస్పీ తెలిపారు.



నాలుగు నెలల్లోనే రూ. 50 కోట్లు మింగిన అగ్ర సివిల్ తిమింగలాలను వదిలేసి పాపం ఆ చిన్న హైదరాబాద్ విద్యుత్ ఇంజినీర్ అంబేద్కర్‌ను మొన్న జైలుకు పంపారని పేర్కొన్నారు.

రేవంత్ రెడ్డి చెప్పిండని మొన్న గొర్రెల స్కాం అని డైరెక్టర్ డా. రాంచందర్ నాయక్ (ఎస్టి) ని ఏసీబీ అధికారులు 65 రోజులు జైల్లో పెట్టారు. ఆయన ఇంట్ల ఒక్క పైసా కూడా దొరకలేదు. కేసీఆర్ మీద కోపంతో భూక్యా హరిరాం(ఎస్టి) సీఈని కూడా 60 రోజులు జైల్లో పెట్టారని తెలిపారు.

హైదరాబాద్ సీసీఎస్‌లో ఒక పెద్ద రియల్ స్కాంను పరిశోధిస్తున్న ఒక నిజాయితీ ఏసీపీని రేవంత్ రెడ్డి అంతర్గత కోటరీలో ఉన్న ఒక మాజీ కానిస్టేబుల్ వార్నింగ్ ఇచ్చి మరీ ఏసీబీ కేసు పెట్టి జైలుకు పంపించారు. ఇదంతా కాదు గాని సీఎం కోటరీలో ఉన్న ఒక అధికారి హెచ్ఎండీఏ, ట్రిపుల్ ఆర్ పరిధిలో వేల కోట్ల ఆర్ఆర్ ట్యాక్స్ అంతా తనే వసూలు చేస్తున్నడంట. ఆయనపై ఒక కన్నేసి మీ పారదర్శకత-నిజాయితీ ని నిరూపించుకోండి అని ఏసీబీకి సూచించారు. చిన్నోళ్లను అనవసరంగా టార్గెట్ చేయకండి అని ఆర్ఎస్పీ పేర్కొన్నారు. గౌరవ న్యాయస్థానాలు పై విషయాలను గమనించాలని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మనవి చేశారు. .

# విద్యార్థులు, యువతనే మోసగాళ్లకు సాఫ్ట్ టార్గెట్

### సైబర్ పోలీసుల హెచ్చరిక

సత్యమేవ జయతే - హైదరాబాద్

హైదరాబాద్ : సైబర్ మోసాలపై నాక్ఔట్ డిజిటల్ ఫ్రాడ్ పేరుతో బజాజ్ ఫిన్‌సర్వ్ శనివారం నాడు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఇందులో భాగంగా వివిధ రకాల సైబర్ ముప్పులు, ఆర్థిక భద్రత కోసం పాటించాల్సిన ఉత్తమ పద్ధతులపై డిజిటల్ వినియోగదారులకు అవగాహన కల్పించారు. దిల్‌సుఖ్‌నగర్‌లోని శ్రీసాయి డిగ్రీ, పీజీ కాలేజీలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి సౌత్ ఈస్ట్ జోన్ సైబర్ సెల్ ఎస్సై ఎస్. మల్లేశం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నకిలీ ఓటీపీ మోసాలు, ఫిషింగ్ దందాలు, డిజిటల్ అరెస్టులు, ఆర్థిక రుణ మోసాలు, పింఛన్ మోసాలు తదితర మోసాల గురించి సవివరంగా వివరించారు.

బాధితుల ఆలోచన విధానాన్ని, స్వభావాన్ని గమనించి సైబర్ మోసగాళ్లు ఎప్పటికప్పుడు తమ వ్యూహాన్ని మార్చుకుంటూ ఉంటారని ఎస్సై మల్లేశం తెలిపారు. అందువల్ల ప్రతి ఒక్కరూ




అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు, యువతనే మోసగాళ్లకు సాఫ్ట్ టార్గెట్ అవుతుంటారని తెలిపారు. వారు తమ వ్యక్తిగత వివరాలను ఆలోచించకుండా సోషల్‌మీడియాలో పంచుకుంటారని, ఎవరినైనా ఈజీగా నమ్మేస్తారని అన్నారు. ఈ అలవాట్లే వారిని సైబర్ నేరగాళ్ల బారిన పడేలా చేస్తున్నాయని పేర్కొన్నారు. అందుకే సోషల్‌మీడియా ప్రొఫైల్‌ను గోప్యంగా ఉంచుకోవాలని సూచించారు. సోషల్‌మీడియా ఖాతాలకు బలమైన పాస్‌వర్డ్‌లను పెట్టుకోవాలని.. టు స్టెప్ వెరిఫికేషన్ సెట్ చేసుకోవాలని సలహా ఇచ్చారు.

ఎన్‌బీఎఫ్‌సీల కోసం రిజర్వ్ బ్యాంక్ 2024లో విడుదల చేసిన ఫ్రాడ్ రిస్క్ మేనేజ్‌మెంట్ మార్గదర్శకాలకు అనుగుణంగా నాక్ఔట్ డిజిటల్ ఫ్రాడ్ కార్యక్రమం ఉంది. ఈ మార్గదర్శకాలు మోసాలను తొలిదశలో గుర్తించడం, సిబ్బంది బాధ్యతను నిర్ధారించడం, ప్రజలతో సక్రియ భాగస్వామ్యం కల్పించడం వంటి అంశాల ప్రాధాన్యతను నొక్కి చెబుతుంది. ముఖ్యంగా నకిలీ సోషల్ మీడియా ఖాతాలు, వాట్సాప్ గ్రూపులు, ఆర్థిక సంస్థలను అనుకరించే వెబ్‌సైట్లు, స్కామర్లు తప్పుడు అనుబంధాలు క్లెయిమ్ చేయడం, సంస్థ ఉద్యోగులను అనుకరించడం, వ్యక్తిగత సమాచారాన్ని చెల్లింపుల కోసం దుర్వినియోగించడం వంటి పలు పద్ధతులు ద్వారా ప్రజలను మోసం చేస్తుండటంపై దృష్టి సారించింది.

## ఎన్నికలలో ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి

### వికలాంగుల హక్కుల పోరాట సమితి

సత్యమేవ జయతే జహీరాబాద్ సెప్టెంబర్ 0వికలాంగులుచేయూత పింఛన్ దారుల మహా ధర్నాపద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ ముట్టడి కార్యక్రమంలో శనివారం రోజు ఝరాసంగ%శీ% మండలంలోని బార్దిపూర్ ,ఎల్గొయి పంచాయతీ కార్యదర్శులకు, వినతి పత్రం ఇవ్వడం జరిగింది వృద్ధులు వికలాంగులు ఒంటరి మహిళలు చేనేత గీత హెచ్ఐవి కండరాల క్షీణతతో బాధపడుతున్నటువంటి వారికి వెంటనే పింఛన్లు పెంచాలని నూతన పింఛన్లు మంజూరు చేయాలని పంచాయతి కార్యదర్శులకు వినతిపత్రం లో డిమాండ్ చేశారు. ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా వృద్ధులు ఒంటరి



మహిళలు చేనేత గీత కార్మికులకు 4000 మరియు వికలాంగులకు 6000 కండరాల క్షణక్షతో బాధపడుతున్నటువంటి వారికి 15000 ఇవ్వాలని వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీహెచ్పీఎస్ వికలాంగుల హక్కుల పోరాట సమితి



డివిజన్ నాయకురాలు శోభరాణి, బిస్మిల్లా, ఆయా గ్రామాల చేయూత పెన్షన్ దారులు వృద్ధులు, వికలాంగులు వితంతువులు, పాల్గొన్నారు.

## మహిళలను బీఆర్ఎస్ ఇన్సల్ట్ చేస్తోంది.. మంత్రి సీతక్క ఫైర్

సత్యమేవ జయతే -హైదరాబాద్ పేదల సంక్షేమానికి, మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఆధ్వర్యంలోనే పొదుపు సంఘాలు ఏర్పాటయ్యాయని గుర్తుచేశారు. రుణాలు తీసుకుని లక్షల మంది లబ్ది పొందుతున్నారని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, పెట్రోల్ బంక్‌లు, సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసుకుంటున్నారన్నారు. వడ్డీ లేని రుణాలు మహిళలకు ఇప్పించి, వడ్డీ ప్రభుత్వం కడుతోందని మంత్రి వెల్లడించారు. 95 శాతం మహిళలు సక్రమంగా తీసుకున్న ఋణాలు చెల్లిస్తున్నారని తెలిపారు.ఉచిత బస్సుపై బీఆర్ఎస్ వాళ్ళు దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఆడవాళ్ళు ఒక్క దగ్గర ఉండరని, కొట్టుకుంటారు అని మహిళలను ఇన్సల్ట్ చేస్తున్నారని ఆగ్రహం



వ్యక్తం చేశారు. ఆర్టీసీ బస్సులకు మహిళలను ఓనర్లుగా మార్చామని అన్నారు. పెట్రోల్ బంక్‌లు నిర్వహిస్తూ మహిళలు తమ సత్తా చాటుతున్నారని కొనియాడారు. నగరంలో 35 చోట్ల ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు నడిపిస్తున్నారన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేసే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ముందుకెళ్తున్నారని చెప్పుకొచ్చారు. ప్రభుత్వం ఇచ్చే పథకాలపై బీఆర్ఎస్ నాయకులు చేసే దుష్ప్రచారం నమ్మొద్దన్నారు. వైఎస్ ప్రభుత్వంలో మహిళలు కూడబెట్టిన డబ్బులను, కేసీఆర్ ప్రభుత్వం తినేసిందని ఆరోపించారు. ప్రస్తుతం కొన్ని మహిళా సంఘాలు డిఫాల్టర్లుగా మారడానికి గత ప్రభుత్వమే కారణమని మండిపడ్డారు. గతంలో వాళ్ళు ఇచ్చిన బతుకమ్మ చీరలు వాళ్ల బిడ్డలు, భార్యలు, బంధువులు కట్టుకోలేదన్నారు. బతుకమ్మ పండగకు కూడా కాంగ్రెస్‌పైన విష ప్రచారం చేసి పాట విడుదల చేశారని ఫైర్ అయ్యారు. పండగను ఉపయోగించుకుని రాజకీయ దుష్ప్రచారం చేస్తున్నారంటూ మంత్రి సీతక్క తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు..

## వాగ్దేవి జూనియర్ కళాశాల మరియు ఆచార్య జయశంకర్ డిగ్రీ కళాశాల లో నిర్వహించిన ప్రెషర్స్ డే వేడుకలు

### నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

సత్య మేవ జయతే. నారాయణ ఖేడ్

నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని వాగ్దేవి జూనియర్ కళాశాల మరియు ఆచార్య జయశంకర్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ఫ్రెషర్స్ డే కార్యక్రమంలో పాల్గొన్న గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి వారి తల్లిదండ్రులను దృష్టిలో ఉంచుకొని వారు మంచి విద్యను అభ్యసించాలని కోరుతున్నాను. ఎందుకనగా మీ




యొక్క తల్లిదండ్రులు మీపై ఎన్నో ఆశలు పెట్టుకొని ఎన్నో నమ్మకాలను పెట్టుకుని జీవిస్తున్నారని మీరు మంచి చదువులు చదివి ఉన్నత స్థాయికి ఎదుగుతారని వారు ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారని వారి ఆశలను నీరు గార్చకుండా మంచి ఉజ్వల భవిష్యత్తును పొందాలని ఎమ్మెల్యే గారు అన్నారు కావున ప్రతి ఒక్క విద్యార్థి మంచి విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని చెడు వ్యసనాలకు గాని డ్రగ్స్ లాంటివి జోలికి వెళ్లకుండా మంచి చదువుని చదివి వారి తల్లిదండ్రులకు మరియు చదువు నేర్పిన గురువులకు మంచి పేరు తెచ్చి నారాయణఖేడ్ నియోజకవర్గం పేరును మరియొకసారి నిలబెట్టవలసిందిగా విద్యార్థులకు ఎమ్మెల్యే గారు సూచించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు కళాశాల ప్రిన్సిపాల్, కళాశాల యొక్క ఉపాధ్యాయులు, మున్సిపల్ వైస్ ఛైర్మన్ దారం శంకర్ సెట్,సంగన్న న్యాయవాది, పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ, శ్రీకాంత్ రెడ్డి, నరసింహ రెడ్డి, తదితర ముఖ్య నాయకులు విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు

## ఎన్నికల్లో మళ్ళీ పోటీ చేయను -ఎమ్మెల్యే కడియం శ్రీహరి కీలక ప్రకటన

సత్యమేవ జయతే- స్టేషన్ ఘనపూర్

పార్టీ ఫిరాయింపులపై స్పీకర్ నోటీసులు ఇచ్చిన వేళ స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కీలక వ్యాఖ్యలు చేశారు. మళ్ళీ ఎన్నికల్లో పోటీ చేయనని ఆయన సంచలన ప్రకటన చేశారు.ఇవే నా చివరి ఎన్నికలు అని 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ముందు చెప్పాను.. ఇప్పుడు మళ్లీ చెబుతున్నా ఇకపై ఎన్నికల్లో పోటీ చేయనని తేల్చిచెప్పారు. స్టేషన్ ఘనపూర్లో షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేశారు ఎమ్మెల్యే కడియం శ్రీహరి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యపై ఇన్ డైరెక్ట్ గా సెటైర్లు వేశారు. తాను కేవలం నియోజకవర్గ అభివృద్ధి కోసమే పనిచేస్తానని.. కొందరి లాగా చిలిపి చేష్టలు, చిల్లర పనులు చేయనని ఎద్దేవా చేశారు. ఎక్కడికైనా వెళితే నాటుకోడి కూర, బ్లాక్ లేబుల్ మందు అడగనని.. అలాగే మిగిలిన భోజనం టిఫిన్లో పెట్టుకొని తీసుకుపోనని సెటైర్ వేశారు. తనపై వ్యక్తిగత దూషణలే కాకుండా, కుటుంబ సభ్యులను సైతం దూషిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసిన కడియం.. మనిషికైతే చెప్పొచ్చు కానీ పశు లక్షణాలు ఉన్న వ్యక్తికి ఏం చెప్పలేమని హాట్ కామెంట్ చేశారు. 21 నెలల్లో నియోజకవర్గానికి రూ.1025 కోట్ల నిధులు తెచ్చానని.. రాబోయే మూడేళ్లలో మరో రూ.2 వేల కోట్ల నిధులు తెచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని స్పష్టం చేశారు. తాను ఎప్పటికీ తప్పు చేయను..




ఎవరికీ తలవంచనని అన్నారు. తన రాజీనామాపై ఎవరి ఆశలు వాళ్లవి అని.. రిప్లై కోసం స్పీకర్ నోటీస్‌లో ఈ నెల చివరి వరకు గడువు ఇచ్చారని ఆయన తెలిపారు. తప్పనిసరిగా తన సమాధానం స్పీకర్ ముందు ఉంచుతానని.. నేను ఏ పార్టీలో ఉన్నానో అప్పుడే స్పీకర్ తేలుస్తారన్నారు. ఎప్పుడైనా.. పార్టీ మారి నేను సెటిల్‌మెంట్, కబ్జాలు, అక్రమాలు చేయలేదు. తాను అక్రమాలు చేసి ఉంటే ఈ స్థాయికి వచ్చేవాణ్ణి కాదని నా నిజాయితీ అనుభవం చూసే కేసీఆర్ నన్ను పిలిచి డిప్యూటీ సీఎం చేశారు. నేను ఎన్నడూ ఎవరికీ పాదాభివందనాలు చేయలేదు" అని కడియం చెప్పుకొచ్చారు.

# భయపెట్టేశారు భయ్యా..

# భారత్ ను ఓడించినంత పనిచేసిన ఒమన్

సత్యమేవ జయతే క్రీడలు -స్పెషల్ స్టోరీ అబూ దాబి ఆసియా కప్ 2025 ఇండియా వర్సెస్ ఒమన్ ఆసియా కప్ 2025 లో భాగంగా శుక్రవారం భారత్ వర్సెస్ ఒమన్ తలపడ్డాయి. అబుదాబిలో జరిగిన ఈ మ్యాచ్ లో భారత్ విజయం సాధించింది. ఒమన్ కూడా అద్భుతమైన ఆటతో భారత్ కు పోటీ ఇచ్చింది.అబుదాబి షేఖ్ జాయెద్ స్టేడియంలో ఆసియా కప్ 2025లో గ్రూప్ దశ చివరి మ్యాచ్‌లో భారత్, ఒమన్‌కు 189 పరుగుల లక్ష్యాన్ని ఇచ్చింది. ఒమన్ అద్భుతమైన ఆటతో భారత్ కు గట్టిపోటీ ఇచ్చింది. అయితే, విజయానికి 21 పరుగుల దూరంలో నిలిచిపోయింది. భారత్ ను దాదాపు ఓడించేంత పనిచేసింది.బిఈ మ్యాచ్లో టాస్ గెలిచిన భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ బ్యాటింగ్ ఎంచుకున్నారు. జట్టు మొదటి వికెట్ 6 పరుగుల వద్దే కోల్పోయింది. శుభ్మన్ గిల్ తక్కువ స్కోర్‌కే ఔటయ్యాడు.

తర్వాత అభిషేక్ శర్మ, సంజూ శాంసన్ రెండో వికెట్‌కు 66 పరుగుల భాగస్వామ్యం అందించారు. భారత్ 72 పరుగులతో వుండగా అభిషేక్ ఔటయ్యాడు. అతను 15 బంతుల్లో 2 సిక్స్‌లు, 5 ఫోర్లతో 38 పరుగుల నాక్ ఆడాడు.మూడో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన వికెట్ కీపర్ సంజూ శాంసన్ ఆత్మవిశ్వాసంతో ఆడాడు. 45 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్స్‌లు కొట్టి 56 పరుగుల ఇన్నింగ్స్ ను ఆడాడు. సంజూ హాఫ్ సెంచరీ నాక్ జట్టుకు బలమైన పునాది వేసింది. మరోవైపు తిలక్ వర్మ 18 బంతుల్లో 29 పరుగులు చేశాడు. హార్దిక్ పాండ్యా (1), శివం దూబే (5) తక్కువ స్కోరుతో వెనుదిరిగారు. అక్షర్ పటేల్ 13 బంతుల్లో 26 పరుగులు సాధించాడు. భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఈ మ్యాచ్ లో త్వరగా క్రీజులోకి







రాకుండా, ఇతర ఆటగాళ్లకు అవకాశం ఇచ్చారు. హర్షిత్ రాణా (13), అర్షదీప్ సింగ్, కుల్దీప్ యాదవ్ (1లి) కూడా బ్యాటింగ్ చేశారు. మొత్తం 20 ఓవర్లలో భారత్ 8 వికెట్లు కోల్పోయి 188 పరుగులు చేసింది.ఒమాన్ బౌలర్లు మంచి ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. ఆ జట్టు బౌలర్లలో షా ఫైసల్ 2 వికెట్లు తీశాడు. జితేంద్ర రమానంది 2 వికెట్లు తీశాడు. ఆమీర్ కలీమ్ కూడా 2 వికెట్లు సాధించాడు.189 పరుగుల టార్గెట్ తో బరిలోకి దిగిన ఒమన్ జట్టుకు ఓపెనర్లు మంచి ఆరంభం అందించారు. విజయం దిశగానే ఆ జట్టుకు ముందుకు సాగింది. అయితే, విజయానికి కావాల్సిన రన్ రేటు పెరగడంతో విజయం అందుకోలేకపోయింది. కానీ, భారత్ తో గట్టిగానే పోరాడింది. ఓడించేంత పనిచేసింది. ఒమన్ ప్లేయర్లలో మీర్జా ధనాధన్ ఇన్నింగ్స్ ను ఆడాడు. కేవలం 30 బంతుల్లోనే హాఫ్ సెంచరీ (51 పరుగులు) కొట్టాడు. క్రీజులోకి వచ్చిన వెంటనే అద్భుతమైన షాట్స్ తో అదరగొట్టాడు. ఓపెనర్ అమీర్ కలీం 64 పరుగుల ఇన్నింగ్స్ ను ఆడాడు. కెప్టెన్ జతిందర్ సింగ్ 32 పరుగుల నాక్ ఆడాడు. అమీర్ కలీం, జతిందర్ సింగ్ లు రన్ రేటు మెరుగ్గా పెంచుకుంటూ ఆడివుంటే మ్యాచ్ భారత్ చేతినుంచి జారిపోయే పరిస్థితి వుండేది. చివరి ఓవర్లలో ఒమన్ వికెట్లను చేజార్చుకుంది.
20 ఓవర్లలలో ఒమన్ 167/4 పరుగులు చేసింది. 21 పరుగుల తేడాతో ఓడిపోయింది.

## తొలకరిలో పాడి పశువులలో వ్యాధులు రాకుండా వేయించాల్సిన టీకాలు - టీకాలే శ్రీరామరక్ష



వర్షాకాలం అంటే వ్యాధుల కాలం. ఇప్పటిదాకా సెగలు పుట్టించిన ఎండలతో మూగ జీవాలు అల్లాడిపోయి ఉంటాయి. ఎండలు తర్వాత పడే తొలకరి జల్లులు, ఏర్పడే వాతావరణ వ్యత్యాసాల వలన పశువులలో రోగ నిరోధక శక్తి క్షీణిస్తుంది. అంతే కాక క్రొత్త నీరు, క్రొత్త పచ్చిక రోగాలకు కారణం అవుతాయి. ఈగలు, దోమలు, కొట్టాలలో ఆరని తేమ వంటివి వ్యాధుల వ్యాప్తికి కారణం అవుతున్నాయి. వర్షాకాలంలో పశువులలో గొంతు వాపు, జబ్బ వాపు, పొదుగు వాపు, గురక రోగం వంటి వ్యాదులు వచ్చే అవకాశం కలదు.
చికిత్స కన్నా నివారణ మేలు, ఇది అందరికీ తెలిసిన విషయమే. వ్యాధి సోకాక వేలు ధారపోసి వైద్యం చేయించే కన్నా రాకుండా ముందు జాగ్రత్తగా టీకాలు వేయించడం మంచిది.నివారణ కన్నా నిరోధం ముఖ్యం కాబట్టి పశు శాలలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు , ముందు జాగ్రత్తగా టీకాలు వేయించడం కూడా చాలా ముఖ్యం.ఈ తొలకరిలో ముఖ్యమైన సమస్య ఏమిటి అంటే ఉష్ణోగ్రత ఎక్కువగా ఉంటుంది అలాగే ఉష్ణోగ్రత తో పాటు వాతావరణంలో తేమ ఎక్కువగా ఉంటుంది. ఇలా ఉష్ణోగ్రత ఎక్కువగా వుండి అలాగే ఉష్ణోగ్రత తో పాటు వాతావరణంలో తేమ ఎక్కువగా ఉన్నప్పుడు పశువులు ఒత్తిడికి గురై కొన్ని రకాల వ్యాధులు వచ్చే అవకాశం కలదు కాబట్టి జాగ్రత్తలు తీసుకోవాలి. వర్షాలు పడగానే సాధారణంగా క్రొత్త గడ్డి వస్తది ఈ గడ్డి పెరగటంతో పాటు దోమలు, జోర్రు ఈగలు సంతతి కూడా పెరుగుతుంది. ఈ దోమలు, జోర్రు ఈగలు ద్వారా కొన్ని రకాల వ్యాధులు వ్యాప్తి చెందుతాయి కాబట్టి ఈ సమయంలో పాడి రైతులు బ్యూటాక్స్ లాంటివి పశువుల షెడ్ లో పిచికారి చేయాలి, అలాగే హైటెక్ లాంటి ఇంజెక్షన్ ఇప్పించడం ద్వారా

**వీటిని నివారించవచ్చు.**

తొలకరి వర్షాలు పడినప్పుడు పశువుల కోట్టాలలో నీరు నిల్వ ఉండటం వలన ఆ నీళ్ళల్లో నట్టలు గ్రుడ్లు ఉండే అవకాశం ఉంటది. తొలకరిలో నెమటోడ్స్ ఇన్ఫెక్షన్ ఎక్కువగా ఉంటది కాబట్టి వీటి వలన పశువులలో రక్తహీనత, అలాగే పారుకోవటం వంటివి ఉంటాయి కాబట్టి పశువులకు ఈ నట్టల నివారణ మందును కూడా తాగించాలి. తరువాత ఈ తొలకరి వర్షాలలో హీట్ స్ట్రెస్ , హ్యుమిడిటి స్ట్రెస్ కారణంగా కొన్ని బాక్టీరియా రోగాలు కూడా వచ్చే అవకాశం కలదు. వీటిలో ముఖ్యమైనవి గొంతు వాపు, జబ్బ వాపు, గురక రోగం వచ్చే అవకాశం కలదు, ఎక్కువగా పెద్ద పశువులలో నల్ల పశువులకు వచ్చే అవకాశం కలదు కాబట్టి తొలకరికి ముందే టీకాలు,

**టీకాలు వేయించాలి...**

తొలకరికి ముందే రైతులు షెడ్స్ కురవకుండ జాగ్రత్తలు తీసుకోవాలి అలాగే మురుగు నీరు నిల్వ వుండే గుంటలు ఉంటే వాటిని మట్టితో కప్పాలి.షెడ్ హై లెవెల్ నుండి లో లెవెల్ ఉండేలా చూసుకుంటే ఒకవేళ వర్షం నీరు పడిన నిల్వ వుండకుండా క్రిందికి పోతాయి మరియు క్రిందికి పోయేలా మురుగు కాల్వలు ఏర్పాటు చేసుకోవాలి. ఇలా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవటం ద్వారా రోగాలు రాకుండా చూసుకోవచ్చు. హీట్ స్ట్రెస్,హ్యుమిడిటి స్ట్రెస్ ఉంటది కాబట్టి సమతుల్య ఆహారం అంటే పచ్చి మేత, ఎండు గడ్డి, దాణా, ఖనిజ లవణాలు ఇవ్వడం ద్వారా తొలకరిలో వచ్చే స్ట్రెస్ ని అధిగమించవచ్చు.పశువుల కొట్టాలోలో ముఖ్యంగా నీరు నిల్వ ఉండే ప్రదేశం లో పొడి సున్నం చల్లుకోవాలి.

**టీకాలు వేయించేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు :**

- టీకాలు వాతావరణం చల్లగా ఉన్నపపుడు అనగా ఉదయం గాని, సాయంత్రం గాని వేయించాలి.
- వ్యాధిగ్రస్తమైన పశువులకు ఎట్టి పరిస్థితుల్లోనూ టీకాలు వేయించకూడదు, కేవలం ఆరోగ్యవంతమైన పశువులకు మాత్రమే వేయించాలి.
- ఒక టీకా వేసిన 10-15 రోజుల తర్వాత మాత్రమే ఇంకో టీకా వేయించాలి.

# ఎవరైనా పార్టీ పెట్టుకోవచ్చు..

## ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు..

సత్యమేవ జయతే -హైదరాబాద్ ఎమ్మెల్సీ, జాగృతి అధ్యక్షురాలు కవిత ఎప్పుడు మీడియా ముందుకు వచ్చినా అదో సంచలనంగా మారుతుంది. ఎప్పుడు, ఎవరి మీద ఏ ఆరోపణలు చేస్తుందో అన్న భయం నాయకులను కలవర పెడుతోంది. సొంత పార్టీ, ప్రతిపక్ష పార్టీ అని తేడా లేకుండా.. తన మాటలతో రెచ్చిపోతుంది. ఆమె మాటల్లో నిజా నిజాలు పక్కన పెడితే.. కవిత చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో దుమారం రేపుతున్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా.. మరోసారి కవిత మీడియా ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా, ఎమ్మెల్యే హరీష్ రావు సోషల్ మీడియా, సంతోష్ రావు సీక్రెట్ మీడియా తన మీద దాడి చేస్తున్నాయని కవిత ఆరోపించారు. అందరూ తననే.. టార్గెట్ చేస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏమన్నారో తెలియదని, కానీ 42 శాతం బీసీ రిజర్వేషన్లపై నిర్ణయం తీసుకోకుంటే.. ముఖ్యమంత్రి, మంత్రుల ఇళ్ళను ముట్టడిస్తామని ఆమె హెచ్చరించారు. ఎమ్మెల్సీ పదవికి స్పీకర్ ఫార్మాట్‌లోనే రాజీనామా చేసినట్లు చెప్పుకొచ్చారు. తన రాజీనామాను ఆమోదించాలని చైర్మన్‌ను కోరినట్లు పేర్కొన్నారు. రాజీనామాకు వారెందుకు ఆలస్యం చేస్తున్నారో తనకు తెలియదని తెలిపారు.




బీఆర్ఎస్ ద్వారా వచ్చిన పదవి ఆనాడు వద్దనుకున్నాను.. ఇప్పుడు వద్దనుకుంటున్నానని కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రజాస్వామ్యంలో ఎన్ని పార్టీలుంటే అంత మంచిదని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎవరైనా పార్టీ పెట్టుకోవచ్చని తేల్చి చెప్పారు. ఎంతమంది జైబీసీ అంటే..అంత మంచిదని పేర్కొన్నారు. బీసీల కోసం అందరం కలసి కొట్లాడుదామని పిలుపునిచ్చారు. ఇష్యూ మీద మాట్లాడితే సమాధానం ఇస్తాను.. వ్యక్తిగతంగా విమర్శలు సరికావని అన్నారు. సొంత ఊరు ఆహ్వానం ఎప్పుడూ ప్రత్యేకమే అని.. చింతమడకలో బతుకమ్మ వేడుకలకు వెళ్ళటం వెనుక రాజకీయం ఏమీ లేదని చెప్పారు. గతేడాది రాజకీయంగా క్లిష్టమైన పరిస్థితుల్లో ఉన్నాను. అందుకే బతుకమ్మ వేడుకల్లో పాల్గొనలేదని వివరించారు. ఒకటి కాదు.. రెండు బతుకమ్మ చీరలు ఇస్తామని సీఎం రేవంత్ అన్నారని గుర్తు చేశారు. బతుకమ్మ పేరుతో మహిళలకు చీరలు ఇవ్వాలి కానీ ఇందిరమ్మ పేరుతో మాత్రం ఇవ్వొద్దని కవిత డిమాండ్ చేశారు..

## పాడి పరిశ్రమ కలిగిన ప్రతి రైతు తప్పనిసరిగా తెలుసుకోవాల్సిన విషయం ఏమిటంటే? ఛాఫ్ కట్టర్ ప్రాముఖ్యత..

: వ్యవసాయ అనుబంధ రంగాల్లో ప్రథమ స్థానంలో ఉండి రైతుకు చేదోడు వాదోడుగా ఉంటూ ప్రథమ స్థానంలో వున్న లాభసాటి పరిశ్రమ పాడి పరిశ్రమ. ఈ పరిశ్రమ నిర్వహణలో 60-70% వ్యయం ఒక్క పోషణ కే అవుతుంది. పచ్చి మేతలతో పాటు ఎండు గడ్డి, దాణాలను కలిపి అందించగలిగితే పోషణ వ్యయం నియంత్రణలో ఉంటుంది. అయితే చాలా మంది రైతులు పచ్చి గడ్డి , ఎండు గడ్డిని ముక్కలు చేయకుండా డైరెక్ట్ గా అలానే మేత గా ఇస్తారు . దీని వల్ల పశువులు తిన్న దానికంటే వృధా చేసేదే ఎక్కువగా వుంటుంది.
కాండం లావుగా ఉండే మొక్కజొన్న, జొన్న, సజ్జ లాంటి గ్రాసాలను మేపినప్పుడు దాదాపు గా 50% కు పైగా తినకుండా అలానే వదిలేస్తాయి.అలా కాకుండా మేతలను పూర్తి గా వినియోగించుకోవాలి అంటే వాటిని చిన్న చిన్న ముక్కలుగా అందిచడం వలన పశువులు సులభంగా తినగలుగుతాయి . అంతేకాక మేతలు వృధా కాక నూరు శాతం సద్వినియోగం అవుతాయి .పశు గ్రాసాలను ముక్కలుగా చేయటానికి ఛాఫ్ కట్టర్ అనే పరికరం అందుబాటులో ఉంది. రైతులు తమకున్న పశు సంఖ్యను బట్టి ఈ ఛాఫ్ కట్టర్ ను ఎంపిక చేసుకోవాలి.
ముఖ్యంగా ఈ ఎండుగడ్డి ని పశువుల కి మేత గా వేసినప్పుడు పశువుల కాళ్ళ క్రింద పడి వాటి మలమూత్రాలతో కలిసి సుమారు 50% వృధా అయ్యే అవకాశం కలదు అలాగె మొక్కజొన్న లాంటి పచ్చి పశు గ్రాసాలు ముక్కలు చేయకుండా అదే విధంగా పశువుల కి మేత గా వేసినప్పుడు వాటి కాండం గట్టిగా వుండటం వలన అవి సరిగ్గా నెమర వేయకపోవడం వలన వృధా అయ్యే అవకాశం కలదు. కొన్ని సందర్భాలలో నోటి లోపల గాయాలు అయ్యే అవకాశం కూడా ఉంటుంది. అదేవిధంగా పళ్ళు కూడా బలహీన పడే పరిస్థితులు ఉంటాయి.గడ్డి వృధా కాకండా పశువులు మంచిగా తినాలి అంటే ఈ గడ్డిని ఛాఫ్ కట్టర్ ద్వారా ముక్కలగా చేసుకొని పశు



వులకు మేత గా ఇవ్వాలి. ఎక్కువ మొత్తం లో పశువుల ను పెంచే రైతులు ఈ ఛాఫ్ కట్టర్ ను తప్పని సరిగా వినియోగించాలి.దీనివలన లేబర్ ఖర్చు ఆదా చేయవచ్చు, అలాగె పశు గ్రాసాలు కూడా సమర్ధవతంగా వినియోగించవచ్చు. చిన్న చిన్న ముక్కలుగా చేసి పశువులకు మేత ఇవ్వడం వలన 90% పశు గ్రాసాన్ని సమర్ధవతంగా వినియోగించవచ్చు. ఈ ముక్కలు చేసిన పశు గ్రాసాన్ని పశువులు సులభంగా, ఇష్టంగా, మంచిగా నెమర వేసి తింటాయి. ఇలా తినడం వలన జీర్ణశక్తి ప్రక్రియ మెరుగుపడుతుంది. ఈ ముక్కలు గా చేసిన పశు గ్రాసాన్ని చాలా సులభంగా బస్తాలలో, తక్కువ స్థలంలో నిల్వ చేసుకోవచ్చు. రవాణా కూడా సులభంగా వుంటుంది. ఇలా ముక్కలు చేసి ఇవ్వటం వలన పశువులు కొంచెం ఎక్కువ గా తిని మంచి నాణ్యత కలిగిన పాలను ఇస్తాయి. పాల దిగబడి కూడా పెరుగుతది.

# పెద్ద అందగత్తెలకు..







ఇప్పుడంతా యమా స్పీడు.. ఇంటర్నెట్ అయినా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ అయినా. అన్నీ కాస్త ఓవరే. సినిమా డైలాగుల నుంచి సిల్లీ పంచుల దాకా అన్నిట్లోనూ రాజ్యమేలుతున్నది అతే. ఉయ్ వాంట్ దట్ అతి... అన్నది నేటి యూత్ మాట. **పెద్ద అందగత్తెలకు..** ఇప్పుడంతా యమా స్పీడు.. ఇంటర్నెట్ అయినా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ అయినా. అన్నీ కాస్త ఓవరే. సినిమా డైలాగుల నుంచి సిల్లీ పంచుల దాకా అన్నిట్లోనూ రాజ్యమేలుతున్నది అతే. ఉయ్ వాంట్ దట్ అతి అన్నది నేటి యూత్ మాట. నగల్లోనూ అదే దారి. ఓవర్‌సైజ్డ్ లాకెట్ ఇప్పుడు ఆభరణాల అడ్డాలో కొత్తకొమ్మ. నగ ఏదైనా లాకెట్ మరీ పెద్దగా ఉండటమే వీటి ప్రత్యేకత.అతివ అలంకారంలో అగ్రతాంబూలం ఆభరణాలదే. అందుకే అందులో ఎన్నో రకాలు, ఎన్నెన్నో డిజైన్లు. కాసులపేరు నుంచి కాలిమెట్టెల దాకా, వడ్డాణం నుంచి వేలి ఉంగరం దాకా ఎప్పటికప్పుడు కొత్తకొత్తగా ముస్తాబవుతుంటాయి. కాబట్టి డిజైనర్లు ఏ కొత్త ప్రయోగాన్నయినా ముందుగా నగలపైనే చేస్తారు. అందులోనూ మరీ ముఖ్యంగా కలకంఠి కంఠాన్ని అలంకరి ంచే కంఠాభరణాలలో లెక్కకు మిక్కిలి వైవిధ్యాలు సృష్టిస్తుంటారు. సన్నటి గొలుసు నుంచి రాణీ హారాల దాకా ఎన్నెన్నో చిత్రాలు చెక్కుతుంటారు. ఇక, ఇప్పుడు ఇందులోనే భారీ లాకెట్లను ప్రయోగానికి ఎన్నుకున్నారు. గగనతలాన రాకెట్లలాగే ఇది కూడా మార్కెట్‌లో రివ్వున ఎగసింది. అతివ మదిలో మెరిసింది. ఇంకేం, సాదా బంగారు నగల నుంచి రాళ్ల గొలుసుల దాకా అన్నిటా ఓవర్ సైజ్డ్ లాకెట్లు కళ్లనిండుగా కనిపిస్తున్నాయి. చూడగానే కొంత ప్రత్యేకంగా, మరింత చిత్రంగా దర్శనమిస్తున్నాయి. ముఖ్యంగా టెంపుల్ జువెలరీలో ఇవి ఎక్కువగా తయారవుతున్నాయి. ఏ వేడుకలోనో వీటిని చూసిన దగ్గరివారు, కాస్త ఓవర్ అయిందేమో% అని అన్నా, ఉయ్ వాంట్ దట్ అతి%ో% అనేస్తున్నారు అతివలు.



# డప్పు కళామతల్లులు!



చుట్టుపక్కల గ్రామాల మగవారి నోళ్లు దెబ్బకు మూత పడ్డాయి. ‘శెభాశ్ మనూరి పేరు నిలబెట్టారు.. డప్పు కళకు కొత్త ఊపిరులిచ్చారు’ అంటూ గేలి చేసిన నోళ్లే పొగుడుతుంటే ఆ కళామతల్లులు సంబురంతో పొంగిపోయారు. అదో జీవితకాల జ్ఞాపకం.

**వాద్యకళ సారథులుగా..**

వీళ్లంతా పొలం పనులు చేసుకుంటూ.. రేల పాటలు పాడుకునే సాధారణ మహిళలు. ఒకప్పుడు గరిడేపల్లి మండలంలో డప్పు కళ ఓ వెలుగు వెలిగింది. ఈ అమ్మలు.. ఆదితాళం అంతరించిపోకుండా నడుంబిగి ంచారు. అనాది వాయిద్య కళకు ప్రాణం పోసేందుకు గజ్జెకట్టి చిర్రె, చిటికెనతో బరిలోకి దూకారు. ‘ఝూం తక్ నకనఖ్.. ఝూం తక్ నకనఖ్.., ధన్నాక్ మిన్నాక్.. ధన్నాక్ మిన్నాక్, తరిగిడ తరిగిడ.. తరిగిడితా’ అంటూడప్పు వరుసలపై పట్టు సాధించారు. ‘జజ్జనకరి జనారె..’ శబ్దాలకు లయబద్ధంగా చిందులేస్తున్నారు. అది అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుక.. ఆ రోజు రాజ్‌భవన్ దేదీప్యమానంగా వెలుగుతున్నది. చుట్టూ వందలమంది.. వేదిక పక్కనే అతిథులు. వివిధ రంగాల్లో నిష్ణాతులైన మహిళలు. ఆ పక్కనే గరిడేపల్లి మండలానికి చెందిన మహిళా డప్పు బృందం. వ్యాఖ్యాతల నుంచి పిలుపు వచ్చిన వెంటనే.. వేదికమీదికి దూసుకెళ్లారు. వారు కొట్టే డప్పు దరువు.. గజ్జెకట్టి ఆడే చిందు, ఒళ్లు గగుర్పొడిచే విన్యాసాలు చూసి కరతాళ ధ్వనులు మారుమోగుతున్నాయి. కాలిపాదాలు లయబద్ధంగా చప్పుడు చేస్తున్నాయి. ఆ ప్రశంసలకు ఆ కళామతల్లుల కండ్ల వెంట ఆనంద బాష్పాలు. కారణం.. ‘మొగుళ్లను, పిల్లలను వదిలేసి ఈ డప్పులేంది? ఈ తిరుగుడేంది? ఆ గెంతుడేంది?’, ‘నువ్ కులంకాని కులంల జేరి, అట్ల డప్పు కొడుతుంటే మనోళ్లు మస్తు బాధపడుతుర్రు’, ‘చెక్క బజన్లు పోయినయ్.. కోలాటాలు పోయినయ్.. ఇప్పుడు డప్పుకొచ్చిందా యవ్వారం’.. ఇలాంటి ఎన్నో సూటిపోటి మాటలతో చిల్లులు పడిన గుండెలకు ఆ చప్పట్లు ఊరటనిచ్చాయి. ఆ రోజు సామాజిక మాధ్యమాలు, న్యూస్ చానెళ్ల ద్వారా ఆ కార్యక్రమాన్ని వీక్షించిన గరిడేపల్లి

పుట్టుక నుంచి చావు వరకు ఏది జరిగినా డప్పు దరువు వినిపించాల్సిందే. అలాంటిది తోలు డప్పులు అంతరించినయ్. డప్పులు కొట్టేవారే కరువయ్యారు. నాడు వందల సంఖ్యలో ఉన్న డప్పు కళాకారులు నేడు పదుల సంఖ్యలోకి వచ్చారు. పొలం పనుల సమయంలో అంతరించిపోతున్న ఈ కళ గురించి చర్చించేవాళ్లు. సేద్యం పనులకు ముతాలు కట్టినవారే.. డప్పు కళను బతికించుకునేందుకు కూడా బృందాలుగా ఏర్పడే ఆలోచన చేశారు. ఉన్న ఊరి నుంచి పొరు గూరికి పొలం పనులకు వెళ్లినప్పుడు కూడా ఇదే చర్చ. ఆ చర్చల్లో భాగమైన పొరుగూరి స్త్రీలు కూడా డప్పు బృందాలుగా ఏర్పడాలని నిర్ణయించారు. డప్పు నేర్పే గురువుల కోసం వెతుకుతున్న క్రమంలో గరిడేపల్లి మండలం అప్పన్నపేట గ్రామానికి చెందిన సతీశ్ తారసపడ్డారు. అంతరించిపోతున్న కళను బతికించు కోవాలని తపిస్తున్న సతీశ్‌కు.. నిండైన ఉత్సాహంతో ఉన్న మహిళల నుంచి పిలుపురావడంతో ఉచితంగానే డప్పు కళ నేర్పేందుకు ఒప్పుకొన్నారు. ఉదయం కూలి.. రాత్రి విద్య ఈ మహిళలంతా ఉదయం కూలిపనులకు వెళ్లి.. రాత్రిపూట డప్పు నేర్చుకునేవారు. పీటలు, చెక్కలపై మొదలైన ప్రస్థానం.. నేడు రాజ్‌భవన్, రవీంద్రభారతి వేదికలపై ప్రదర్శించే స్థాయికి చేరింది. తమ భర్తల సహకారంతో విద్య నేర్పే గురువుకు వంతులవారీగా భోజనం ఏర్పాట్లు చేసేవారు. చెమ టోడ్చిన కష్టం నుంచి మిగిలిన సొమ్మును గురుదక్షిణగా ఇచ్చేవారు. ఒక ఊరితో మొదలైన ఈ డప్పు కళ ప్రస్థానం.. క్రమంగా చుట్టుపక్కల గ్రామాలకూ పాకింది. కులాలకు అతీతంగా మహిళలు డప్పు కళను నేర్చుకునేందుకు ముందుకొచ్చారు. ఒక్కో గ్రామం నుంచి సుమారు 20 మంది వరకు మహిళలు డప్పు విద్యను నేర్చుకున్నారు. రాత్రి నేర్చుకున్న విద్యను.. వరుసలను ఉదయం పనుల్లో వల్లెవేసేవారు. క్యారేజీలపై దరువులు ప్రాక్టీస్ చేసేవారు.

**8 గ్రామాల నుంచి..**

డప్పు కళను ఇప్పటివరకు పురుషులే అభ్యసించారు. అయితే, అంతరించిపోతున్న కళను బతికించుకునేందుకు, దేశవ్యాప్తంగా ప్రచారం కల్పించేందుకు డప్పు గురువు సతీశ్ తొలి సారిగా పురుషులకు దీటుగా మహిళా డప్పు బృందాన్ని తయారుచేశారు. వీరిలో కోలాటాలు నేర్చుకునే మహిళలు సైతం, కుల మతాలకు అతీతంగా జతకలవడంతో అనతి కాలంలోనే గరిడేపల్లి మండలంలోని ఎనిమిది గ్రామాల నుంచి సుమారు 200 మంది మహిళా డప్పు వాయిద్యకారులు సిద్ధమయ్యారు. ప్రత్యేక బృందంగానూ ఏర్పడ్డారు. హైదరాబాద్‌లోని ప్రముఖ డప్పు ఆర్టిస్టు అందె భాస్కర్ వీరికి ప్రోత్సాహం అందిస్తుండటంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా ప్రదర్శనలు ఇస్తున్నారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ.. రవీంద్రభారతిలో జరిగే కార్యక్రమాలకు ప్రత్యేకంగా ఆహ్వానించి ప్రోత్సహిస్తున్నారు. ఆ గౌరవానికి, గుర్తింపునకు మురిసిపోయి.. స్వయంగా భర్తలే డబ్బులిచ్చి ప్రోగ్రాములకు పంపుతున్న సంఘటనలూ ఉన్నాయి. సమయానికి తిన్నా.. తినకపోయినా కళను బతికించాలనే ఆశయం నరనరాన కనిపిస్తున్నదా నారీమణులలో! ఆ తపనే డప్పు కళకు పట్టం కట్టేలా చేసింది.

**సాంస్కృతిక సారథి ద్వారా గుర్తిస్తే మేలు**

సమాచారానికి, సంబురానికి ప్రతీక డప్పు. దరువు చెవినపడితే.. కాళ్లు తాళం వేస్తాయి. అప్రయత్నంగా ఒళ్లు పరవశిస్తుంది. కొందరికి శిగమొస్తుంది. అంత గొప్పకళ మాకు అబ్బింది. కళను బతికించాలన్న మా పట్టుదలే అందుకు కారణం. మా కంఠంలో ఊపిరున్నంత వరకు డప్పు కళను బతికిస్తాం. మా పిల్లలకు కూడా నేర్పి, బాల దళాలను తయారుచేస్తున్నాం. అయితే, మాకు ప్రభుత్వం తరఫున మరింత ప్రోత్సాహం ఉంటే మంచిగుంటది. సాంస్కృతిక సారథి నుంచి కొలువులిప్పిస్తే ఎంతో మేలు జేసినోళ్లు అవుతరు. మా బిడ్డలకు కూడా ఢోకా ఉండదు. సీఎం సారు దృష్టిపెట్టరని ఆశ.

# పిల్లల కోసం సరికొత్త అక్షర లోకాన్ని సృష్టించిన శ్రీవిద్య






‘పిల్లల కోసం సరికొత్త అక్షర లోకాన్ని సృష్టించారామె. ఆకర్షణీయమైన రంగులు, అందమైన బొమ్మలతో పిల్లల మనసులు దోచేలా, కంటికి ఇంపుగా అక్షరాలను అలంకరించి చిన్నారుల ముందుకు తెచ్చారు. రామాయణం, భారతం వంటి ఇతిహాసాలను.. దసరా, దీపావళి, సంక్రాంతి తదితర పండుగలను ఇతివృత్తాలుగా తీసుకుని ముచ్చటైన పుస్తకాలను ముద్రిస్తున్నా ‘పిల్లల కోసం సరికొత్త అక్షర లోకాన్ని సృష్టించారామె. ఆకర్షణీయమైన రంగులు, అందమైన బొమ్మలతో పిల్లల మనసులు దోచేలా, కంటికి ఇంపుగా అక్షరాలను అలంకరించి చిన్నారుల ముందుకు తెచ్చారు. రామాయణం, భారతం వంటి ఇతిహాసాలను.. దసరా, దీపావళి, సంక్రాంతి తదితర పండుగలను ఇతివృత్తాలుగా తీసుకుని ముచ్చటైన పుస్తకాలను ముద్రిస్తున్నారు చందమామ కథలను కార్టూన్ నెట్‌వర్క్‌లు మింగేశాయి. బాలమిత్ర పుస్తకాలకు హోమ్‌వర్క్‌లు శత్రువుగా మారాయి. దీంతో పిల్లల కథలు కనుమరుగు అయిపోయాయి. మొత్తంగా బాల సాహిత్యం అటకెక్కింది. ఆ కమ్మని జ్ఞాపకాలకు ‘%ఖుజూఅఎఎశీశీఎ.ఎశీఎ%’ పేరుతో మళ్లీ ప్రాణం పోస్తున్నారు శ్రీవిద్య. ఈమె రూపొందించిన తొలి తెలుగు పర్సనలైజ్డ్ బొమ్మల కథల పుస్తకాలు పిల్లలను నవ్విస్తాయి. ఏడ్పిస్తాయి. ఆలోచింపజేస్తాయి. ప్రస్తుతం మార్కెట్‌లో ఉన్న పుస్తకాలకు ఎపిక్ బుక్స్ పూర్తిగా భిన్నమనీ, ఫోన్ అలవాటు నుంచి పిల్లల దృష్టిని మళ్లించేందుకు ఇవి ఎంతగానో దోహదపడతాయని శ్రీవిద్య గర్వంగా చెబుతున్నారు.

**విదేశాల నుంచి తిరిగొచ్చి..**

ముళ్లపూడి శ్రీవిద్య స్వస్థలం భద్రాచలం. చాలా సంవత్సరాల క్రితమే వీరి కుటుంబం హైదరాబాద్‌లో స్థిరపడింది. పెండ్లి తర్వాత భర్త వాసుతో అమెరికా వెళ్లారు. ఎనిమిదేండ్లు అక్కడే ఉన్నారు. వీరికి ఇద్దరు పిల్లలు. ప్రస్తుతం గచ్చిబౌలిలో ఉంటున్నారు. తన పిల్లలకు మంచిమంచి కథలు చెబుదామని పుస్తకాల కోసం ఎన్నోచోట్ల వెతికారు శ్రీవిద్య. కానీ, ఎక్కడా నాణ్యమైన బాల సాహిత్యం దొరకలేదు. దీంతో, చాలా నిరాశగా అనిపించింది. పిల్లల కోసం తానే మంచి కథల పుస్తకాలను అందుబాటులోకి తెస్తే ఎలా ఉంటుందనే ఆలోచన వచ్చింది. అక్కడితో ఆగిపోకుండా.. ‘హనుమంతునితో సాహసయాత్ర–ఒక దీపావళి కథ’ పేరుతో తొలి తెలుగు పర్సనలైజ్డ్ బొమ్మల కథల పుస్తకాన్ని తెచ్చారు. పుస్తకాన్ని ఆర్డర్ చేసిన చిన్నారినే ముఖ్యపాత్రగా తీసుకుని కథ నడిపిస్తారు. దీంతో హనుమంతునితో సాహసయాత్ర చేసినట్టు, రాముడికి యుద్ధంలో సహాయపడినట్టు, రావణుడి మీద గెలిచినట్టు.. కలల లోకంలో విహరించిన అనుభూతిని కలిగిస్తారు. దీంతో పిల్లలు ఆనందపడిపోతారు. మళ్లీ మళ్లీ చదువుతారు. నేస్తాలతోనూ చదివిస్తారు. అలా పుస్తకాలతో స్నేహం ఏర్పడుతుంది. అదే అనుబంధంగా మారుతుంది.

**ఆకర్షించే రంగుల్లో**

పిల్లల కోసం కథలు రాయడం ఒక ఎత్తయితే, ఆ కథలకు బొమ్మలు గీయడం మరో ఎత్తు. అందులోనూ ఆ బొమ్మలు చిన్నారులను ఆకర్షించేలా రకరకాల రంగుల్లో ఉండాలి. పెద్దగా కనిపించాలి. భాష విషయానికొస్తే.. ప్రాస అదనపు ఆకర్షణ అవుతుంది. ‘మా ఇద్దరు పాపలకు కథలు చెప్పేటప్పుడు ఎలా చెబితే బాగా అర్థమవుతుంది? భాష ఎలా ఉండాలి? అనే కోణంలో చాలా అధ్యయనం చేశాను’ అంటారు శ్రీవిద్య. చాలా కథలకు శ్రీవిద్య భర్త వాసు కథా కథనాలను అందించారు. బొమ్మలు వేసే బాధ్యత మాత్రం ఆమే తీసుకున్నారు. పిల్లల ఆలోచనా విధానాన్ని అర్థం చేసుకుని.. అందుకు తగ్గట్టుగా, మనసుకు హత్తుకునేలా బొమ్మలు గీయడానికి చాలా శ్రమపడాల్సి వచ్చిందంటారు శ్రీవిద్య. తాను బీటెక్ చదివి ఉండటం, అందులోనూ సాఫ్ట్‌వేర్ రంగం గురించి తెలిసి ఉండటం వల్ల.. ఆ సాంకేతిక పరిజ్ఞానం కంప్యూటర్‌లో బొమ్మలు గీసేందుకు దోహదపడిందని వివరిస్తారామె.

**విదేశాల నుంచీ ఆర్డర్లు..**

పిల్లలతోపాటు వారి తల్లిదండ్రుల నుంచీ ఎపిక్ బుక్స్ తొలి ప్రచురణ పట్ల సానుకూల స్పందన వచ్చింది. దీంతో మరో ఐదు పుస్తకాలను అందుబాటులోకి తెచ్చారు శ్రీవిద్య. భారతీయ సంస్కృతీ సంప్రదాయాలతో పాటు దీపావళి, సంక్రాంతి పండుగల విశేషాలతో పుస్తకాలను ముస్తాబు చేశారు. ఈ రచనలను ప్రవాసులు మరింత ఇష్టపడుతున్నారు. అమెరికా, యూరప్, ఆస్ట్రేలియాల నుంచి ఆర్డర్లు ఎక్కువగా ఉంటున్నాయి. ఆర్డర్ అందిన వారం రోజుల్లోనే చేరేలా ఏర్పాట్లు చేస్తున్నారు. అల్లు అర్జున్, సోనూసూద్, స్వప్నాదత్ కోరికోరి ఎపిక్ బుక్స్ తెప్పించుకున్నారని ఆనందంగా చెప్పారు శ్రీవిద్య. త్వరలోనే హిందీ, బెంగాలీ, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లోనూ వీటిని అందుబాటులోకి తేవాలన్నది ఆమె ఆలోచన.

# ఒకే ఒక.. ఆశ





‘ఎత్తు పల్లాల మధ్య సాగిపోయే జీవిత ప్రయాణంలో పైకి రావడం గొప్ప కాదు. కానీ.. బతుకు శాపగ్రస్తమై, సమాజం నుంచి వివక్ష ఎదురైన పరిస్థితుల్లోనూ పట్టుదలతో ఉన్నత స్థితికి చేరుకోవడం గొప్ప. ట్రాన్స్‌జెండర్ ఆషాడం ఆశ జీవితమే ఇందుకు ఉదాహరణ. ఒకప్పుడు యాచన చేస్తూ బతికిన తను సమాజంలో గౌరవప్రదంగా జీవించాలని తీర్మానించుకున్నారు. ఆ సంకల్పానికి తెలంగాణ ప్రభుత్వం బాసటగా నిలిచింది. ఆ మార్పు యాత్ర ఆశ మాటల్లోనే..%కరీంనగర్ జిల్లా సుల్తానాబాద్ మా సొంతూరు. రాజ్యాంగం ప్రసాదించిన సమానత్వ హక్కు ట్రాన్స్ జెండర్స్‌కూ వర్తిస్తుంది. కానీ, చాలామందికి మేమంటే చులకన. ఇలాంటి పరిస్థితే నాకూ ఎదురైంది. అమ్మానాన్నలకు మేం నలుగురం. నేను ట్రాన్స్‌జెండర్ అని తెలిశాక బంధువులు చిన్నచూపు చూడటం మొదలుపెట్టారు. అమ్మ, నాన్న, అక్క, సోదరులు మాత్రం నాతో మామూలుగానే ఉండేవారు. నావల్ల ఎవరికీ ఇబ్బంది కావొద్దనే ఇంటికి దూరంగా బతుకుతున్నా. ముంబై, ఢిల్లీ వంటి ప్రాంతాల్లో కొంతకాలం భిక్షాటన చేశాను. ఆ అడుక్కున్న డబ్బులోంచే కొందరికి వాటా ఇవ్వాల్సి వచ్చేది. పోలీసులతోనూ ఇబ్బందులు ఎదురయ్యేవి. డిగ్రీ చదివిన నేను ఇంత దుర్భర జీవితం గడపాలా? అనే ప్రశ్న నన్ను ఉక్కిరి బిక్కిరి చేసేది. దీంతో ఓ బలమైన నిర్ణయానికొచ్చాను. గౌరవప్రదంగా జీవించాలని నిర్ణయించుకున్నాను.

**గ్రాఫిక్ డిజైనింగ్ నేర్చుకున్నా..**

గ్రాఫిక్ డిజైనింగ్‌లో మంచి ఉపాధి అవకాశాలు ఉన్నాయని ఎవరో చెప్పారు. కానీ, మిగతావాళ్ల మధ్య నేను ఇమడగలనా? అనే భయం వెంటాడేది. అయినా, మొండి పట్టుదలతో కరీంనగర్‌లోని ఆరెంజ్ ఇన్‌స్టిట్యూట్ నిర్వాహకులు రవీందర్ సార్‌ను సంప్రదించాను. నా నిర్ణయాన్ని ఆయన ప్రోత్సహించారు. విజయవంతంగా కోర్సు పూర్తి చేశాను. ఇంట్లో నుంచే జాబ్ వర్క్ మొదలుపెట్టాను. ఫొటోగ్రఫీలోనూ ప్రావీణ్యం సాధించాను.

ఆరునెలల క్రితం సొంతంగా ఫొటో స్టూడియో ఏర్పాటు చేసుకున్నాను. నా నేపథ్యం కారణంగా పెద్దగా ఆర్డర్స్ వచ్చేవి కావు. దీంతో ఆర్థికంగా ఇబ్బంది అయ్యింది. ప్రస్తుతం, ‘ఇన్ఫో’ అనే కమ్యూనిటీ బేస్డ్ ఆర్గనైజేషన్‌లో ట్రెజరర్‌గా పనిచేస్తున్నాను. ఎల్జీబీటీ కమ్యూనిటీకి మా ఆర్గనైజేషన్ తరఫున సహకారం అందిస్తున్నా. గతంలో ఓ ఎన్జీవోలో పని చేశాను. కరోనాలో చాలామంది ట్రాన్స్‌జెండర్స్‌కు దగ్గరుండి మరీ వ్యాక్సిన్స్ ఇప్పించాను. గత ఏడాది జరిగిన ట్రాన్స్‌జెండర్స్ మేళాలో తెలంగాణ ప్రభుత్వం నన్ను ‘ఉత్తమ ట్రాన్స్ జెండర్’గా ఎంపిక చేసింది.

**కొత్త మలుపు..**

ఓసారి మా ‘ఇన్ఫో’ సంస్థ కార్యక్రమానికి కరీంనగర్ అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్ ముఖ్య అతిథిగా వచ్చారు. నేను డిజైన్ చేసిన బ్రోచర్ చూసి ఆశ్చర్యపోయారు. ఫొటో స్టూడియో నిర్వహణలో నా ఆర్థిక ఇబ్బందులను గ్రహించి.. సఖి సెంటర్‌ను సంప్రదించాలని సూచించారు. అక్కడి నుంచి మెప్మా (మిషన్ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ పావర్టీ ఇన్ మున్సిపల్ ఏరియాస్)కు వెళ్లాను. వాళ్లే నన్ను ‘వీ హబ్’కు పరిచయం చేశారు. ‘వీ హబ్’ అధికారులు నాకు రాయితీ మీద రుణం ఇప్పించేందుకు ఎంతో శ్రమించారు. ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం కింద రుణం మంజూరు చేయించడానికి.. రిజిస్ట్రేషన్, ట్రేడ్ లైసెన్స్, బ్యాంక్ అకౌంట్ వంటివన్నీ దగ్గరుండి చూసుకున్నారు.

సర్టిఫికెట్స్‌లో నా జెండర్ ‘మేల్’ అని ఉంటుంది. ఆధార్, గుర్తింపు కార్డుల్లో మాత్రం వేరుగా ఉండటంతో నా దరఖాస్తు తిరస్కరించారు. మళ్లీ గరిమా అగర్వాల్ మేడం చొరవ తీసుకుని.. బ్యాంక్ వారికి లేఖ రాశారు. ఇటీవలే రూ.5 లక్షల సబ్సిడీ రుణం మంజూరైంది. ఫొటో స్టూడియోకు కావాల్సిన సౌకర్యాలన్నీ సమకూర్చుకున్నా. తెలంగాణ ప్రభుత్వం ట్రాన్స్‌జెండర్లకు గుర్తింపు కార్డులు ఇచ్చి సమాజంలో సముచిత స్థానం కల్పించింది.

చాలా సంతోషకరమైన విషయం ఇది. చివరగా ఒక్క మాట.. మన దేశంలో పురుషులతో సమానంగా మహిళలను గౌరవిస్తారు. కానీ.. మమ్మల్ని మాత్రం చిన్నచూపు చూస్తారు.

ట్రాన్స్‌జెండర్లు అంటే భిక్షాటన, సెక్స్ వర్కర్స్ అనే భావన ఉంది. చేయూతనిస్తే గౌరవంగా బతికేందుకు మాలో చాలామంది సిద్ధంగా ఉన్నారు. ఈ దిశగా సమాజం చొరవ చూపాలి.

## ఎడిటోరియల్

# తస్మాత్.. జాగ్రత్త!




ఆరోగ్యమే మహాభాగ్యం. ఆ ఆరోగ్యాన్ని కాపాడటంలో యాంటిబయాటిక్స్ కీలక పాత్ర పోషిస్తాయి. కానీ, వాటినే మితిమీరి వాడితే, విషగుళికలుగా మారుతాయి. మనుషుల ప్రాణాలు తీస్తాయి. 'అతి సర్వత్ర వర్జయేత్..' అంటారే. అలాగన్నమాట! అధిక జనాభా, నిరక్షరాస్యత, పేదరికం, అవగాహన లోపం కారణంగా ఏడాదికి ఏడాది వీటి విచ్చలవిడి వినియోగం దేశంలో పెరుగుతూనే ఉంది. దశాబ్దకాలంలో 30శాతం వినియోగం పెరిగినట్టు 2021లో విడుదలైన ప్రపంచ యాంటిబయాటిక్స్ నివేదిక నిర్ధారించింది. ఫలితంగా ఔషధాలను నిరోధించే శక్తి పెరిగిన బ్యాక్టీరియా సోకి (యాంటి మైక్రో బియల్ రెసిస్టెన్స్-ఎఎంఆర్) 2019లో దేశ వ్యాప్తంగా 2,97,000 మంది మరణించారు. మరో 10,42,500 మంది ఎఎంఆర్ సంబంధిత కారణాలతో మృతి చెందారు. ఆ తరువాత సంవత్సరాల్లో కూడా ఈ మరణాల సంఖ్య పెరుగుతూనే ఉంది. నిపుణుల అంచనా ప్రకారం యాంటి మైక్రో బియల్ రెసిస్టెన్స్ కారణంగా 2050 నాటికి ఏటా కోటిమంది మరణిస్తారని అంచనా! మిగిలిన అన్ని కారణాలతో మరణించేవారి అందరి సంఖ్యను కలుపుకున్నా ఎఎంఆర్ మరణాల కన్నా తక్కువగానే ఉంటాయని భావిస్తున్నారు. యాంటిబయాటిక్స్ దుష్ప్రభావం దేశంపై ఏ స్థాయిలో ఉందో, భవిష్యత్తులో ఏ స్థాయిలో ఉండబోతోందో అర్థం చేసుకోవడానికి ఈ గణాంకాలే చాలు! అయినా, కరోనా సమయంలో అజిత్రోమైసిన్‌ను ఇష్టం వచ్చినట్లు వాడేసిన దేశాల్లో మన దేశమూ ఒకటి!2019లో ది లాన్సెట్ రీజినల్ హెల్త్ సౌత్, ఈస్ట్ ఆసియా ప్రచురించిన అధ్యయన నివేదిక ప్రకారం ప్రపంచంలోనే అత్యధికంగా యాంటిబయాటిక్స్ వాడే దేశాల్లో మన దేశానిదే మొదటి స్థానం. ప్రాణాలను కాపాడే ఈ మందులను సరైన పద్ధతుల్లో వాడకపోవడంలో కూడా మనమే అగ్రస్థానంలో ఉన్నాం. వినియోగంలోనే కాదు. ఉత్పత్తిలో కూడా మన దేశానిది మొదటి స్థానమే. డాక్టర్ చిట్టీ కూడా లేకుండా ఎక్కడబడితే అక్కడ యాంటిబయాటిక్స్‌ను విక్రయించే దేశాల జాబితాలోనూ మన దేశం అగ్రస్థానంలో నిలిచింది. మందుల షాపుల్లోనే కాకుండా సూపర్‌బజార్లలో, కొన్ని చోట్ల చిల్లర దుకాణాల్లో కూడా ఇవి లభిస్తుండటం పట్ల సర్వే బృందం విస్మయం వ్యక్తం చేసింది. ఈ తరహా అమ్మకాల్లో ఒక రాష్టానికి మరో రాష్టానికి వ్యత్యాసం ఉన్నప్పటికీ అన్ని రాష్ట్రాల్లోనూ సరైన పద్ధతుల్లో వీటి వినియోగం జరగడం లేదని నివేదిక పేర్కొంది. 2021 నవంబర్ నుండి ఏప్రిల్ 2022 వరకు నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ (ఎన్‌సిడిసి) దేశ వ్యాప్తంగా 15 రాష్ట్రాల్లోనూ, రెండు కేంద్ర పాలిత ప్రాంతాల్లోని వివిధ ఆస్పత్రుల్లో నిర్వహించిన సర్వేలో దేశవ్యాప్తంగా 55శాతం మంది రోగులకు వ్యాధి నివారణకు కాకుండా. కేవలం ముందుజాగ్రత్త చర్యగా యాంటిబయాటిక్స్‌ను ఇస్తున్నట్లు తేలింది. సర్వే నిర్వహించిన 20 ఆసుపత్రుల్లో పదమూడింటిలో 70 శాతం మంది రోగులకు కనీసం ఒక్క యాంటిబయాటిక్ అయినా వాడుతున్నారు. యాంటిబయాటిక్స్‌ను ఎక్కువగా వాడటం వల్ల బ్యాక్టీరియాలు జన్యుపరిణామం చెంది, మందులను తట్టుకునే శక్తిని పొందుతాయి. దీంతో శక్తివంతమైన యాంటిబయాటిక్స్ వాడాల్సి వస్తుంది. చివరకు వాటిలో కొన్ని ఏ మందులకు లొంగకుండా మనుషుల్ని చంపే శక్తిని కూడా పొందుతాయి. వీటిని 'సూపర్ బగ్స్' అని పిలుస్తున్నారు. ఈ తరహా 'సూపర్ బగ్స్' బారిన పడుతున్న వారి సంఖ్య కూడా మన దేశంలో గణనీయంగానే ఉంది. సాధారణంగా ఐసియుల్లో చికిత్స పొందే ప్రతి పది మంది రోగుల్లో నలుగురికి ఔషధ నిరోధక బ్యాక్టీరియా సోకి ఉంటుందని అంచనా!1928లో పెన్సిలిన్‌ను కనుగొన్న అలెగ్జాండర్ ఫ్లెమింగ్ 'దీనిని సరైన రీతిలో వాడకపోతే మేలు కన్నా, కీడే ఎక్కువ చేస్తుంది.' అని హెచ్చరించారు. ఆ హెచ్చరిక ఒక్క పెన్సిలిన్‌కే కాదు. అన్ని రకాల యాంటిబయాటిక్స్‌కు వర్తిస్తుంది. సుమారు వంద సంవత్సరాల అనుభవం నేర్పిన పాఠం ఇదే! ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా యాంటిబయాటిక్స్ వినియోగంలో సరైన నియంత్రణ చర్యలు పాటించాలని అనేక సార్లు కేంద్ర ప్రభుత్వానికి సూచించినా చలనం లేకపోవడం దురదృష్టకరం. ఇప్పటికైనా ఈ దిశలో కఠినమైన, శాశ్వత చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం సిద్ధపడాలి. లేనిపక్షంలో భావి తరాలపై మనం ప్రయోగించే బయో టెర్రరిజమ్‌గా యాంటిబయాటిక్స్ వినియోగం మారే ప్రమాదం ఉంది.

# మానవాళి విముక్తి పోరాటాల వేగుచుక్క లెనిన్



కేవలం 54 సంవత్సరాల తన జీవితకాలంలో లెనిన్ ప్రపంచ కార్మిక విప్లవ ప్రగతిపై చెరగని ముద్ర వేశాడు. మార్క్సిజం అనే సృజనాత్మక శాస్త్ర సారాన్ని సమగ్రంగా అవగాహన చేసుకుని, దాన్ని సమకాలీన సమాజ అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్ది రష్యన్ విప్లవాన్ని విజయపథంవైపు నడిపించాడు. అలా ప్రపంచంలో మొట్టమొదటి సోషలిస్టు దేశంగా సోవియట్ యూనియన్ ఆవిర్భవించింది. మార్క్సిజంపైన జరుగుతున్న అన్ని రకాల వక్రీకరణలకు వ్యతిరేకంగా పోరాడుతూ, విప్లవోద్యమాన్ని పట్టాలు తప్పకుండా కాపాడి మార్క్సిజాన్ని సుసంపన్నం చేశాడు. విప్లవోద్యమ గమనంలో సంభవించే రకరకాల మలుపుల్లో సరైన ఎత్తుగడలను అనుసరించటంలో తనకు తానే సాటి అనిపించుకున్నాడు. ఆయన ఒక మార్క్సిస్టు సిద్ధాంతవేత్త, వ్యూహకర్త, గొప్ప ఎత్తుగడల రూపకర్త. ప్రపంచ వ్యాప్తంగాను, ప్రపంచంలోని ప్రతి దేశంలోను విప్లవోద్యమాన్ని ముందుకు తీసుకుపోవటానికి ఆయన రచనలను నిరంతరం అధ్యయనం చేయటం అవసరం.మార్క్సిస్టు ప్రాపంచిక దృక్పథంపైన, దాని సృజనశీలత, శాస్త్రీయతల పైన సమగ్రమైన అవగాహన ఏర్పరచుకుని లెనిన్ ప్రపంచ విప్లవోద్యమాన్ని నడిపించగలిగాడు. మార్క్సిజమనే అపూర్వ భాండాగారానికి ఆయన చేసిన అసమాన సేవలు, పథ నిర్దేశన గురించి లోతుగా అర్థం చేసుకోవటానికి విడివిడిగా అధ్యయనం చేయవలసి ఉంటుంది. "రాజ్యం-విప్లవం", "సోషల్ డెమొక్రసీకి చెందిన రెండు ఎత్తుగడలు", "ఏం చేయాలి?", "సామ్రాజ్యవాదం, పెట్టుబడిదారీ వ్యవస్థ అత్యున్నత దశ" వంటి లెనిన్ ప్రముఖ రచనలను చాలామంది అధ్యయనం చేశారు. నిజానికి ఇలా చేయటం చాలా ముఖ్యం. వర్తమాన పరిస్థితులలో మానవాళి విముక్తి కోసం జరిగే పోరాటాలను ముందుకు తీసుకుపోవటానికి ప్రతి విప్లవకారుడు లెనిన్ రచనల సారాన్ని సమగ్రంగా అర్థం చేసుకోవలసి ఉంటుంది. అయితే ప్రపంచ కార్మికోద్యమం, రష్యన్ విప్లవ పథంలో సంభవించిన వివిధ మలుపుల్లో లెనిన్ ఈ రచనలను ఎందుకు చేయవలసి వచ్చిందనే విషయంపై అవగాహన ఏర్పరచుకోవటం కూడా అంతే ముఖ్యం.లెనిన్ మార్క్సిజాన్ని ఎంత గొప్పగా అంతర్లీనం చేసుకున్నాడో తెలియాలంటే ఆయన చేసిన రెండు సూత్రీకరణలను ఒక చోటకు చేరిస్తే ఉపయోగకరంగా ఉంటుంది. మొదటగా ఆయన "ప్రజలకు స్నేహితులు ఎవరు?" అనడిగాడు. "లక్షలాది శ్రమజీవులు మార్క్సిజం వైపు ఆకర్షింపబడటానికి కారణం మార్క్సిజం ఏక కాలంలో విప్లవకర, అత్యంత శాస్త్రీయ పార్శ్వాలు కలిగిన ఏకైక తత్వశాస్త్రం కావటమే. మార్క్స్, ఏంగెల్స్ తమ జీవితకాలంలో ఈ రెండింటినీ కలపటం వల్లనే ఇవి కలిసి లేవు. మార్క్సిజం ఈ రెండింటినీ తనలో విడదీయరాని బంధంలో ఉంచుతుంది. రెండవది, నిర్దిష్ట పరిస్థితులను నిర్దిష్టంగా విశ్లేషించటం మార్క్సిజానికి అత్యంత కీలకమైనది. అది మార్క్సిజానికి సజీవ ఆత్మ.మార్క్సిజంలోని విప్లవకర, అత్యంత శాస్త్రీయ పార్శ్వాలను కలిపి వుంచటం ద్వారానే విప్లవ లక్ష్యమైన మానవాళి విమోచన నెరవేరటం సాధ్యం. ఒక పార్శ్వానికి ఎక్కువ, మరొక పార్శ్వానికి తక్కువ ప్రాధాన్యతనిస్తే అది వక్రీకరణలకు దారితీస్తుంది. విప్లవ సాధ్యతను విస్మరించి పరిస్థితిని కేవలం శాస్త్రీయంగా విశ్లేషించటంపైనే దృష్టిని కేంద్రీకరిస్తే అది సంస్కరణ వాద వక్రీకరణకు దారితీస్తుంది. అలాగే పరిస్థితిని శాస్త్రీయంగా విశ్లేషించటాన్ని విస్మరించి విప్లవ నినాదాలను ఇవ్వటానికి పాల్పడితే అది వామపక్ష దుందుడుకు వాద వక్రీకరణకు దారితీస్తుంది. అటువంటి వక్రీకరణలు జరగకుండా చూడాలంటే మార్క్సిజంలోని ఈ రెండు పార్శ్వాలను సరైన రీతిలో కలిపి ఉంచటం అవసరం.'నిర్దిష్ట పరిస్థితులను నిర్దిష్టంగా విశ్లేషించటం' అంటే నిర్దిష్ట పరిస్థితులను వస్తుగతంగా అంచనా వేసి దాని ఆధారంగా సరియైన విప్లవ విశ్లేషణ చేయటం. స్వీయ మానసిక ధోరణితో నిర్దిష్ట పరిస్థితులను తప్పుగా అంచనా వేస్తే అది లోపభూయిష్టమైన, తప్పుడు రాజకీయ విశ్లేషణకు దారితీసి విప్లవోద్యమాన్ని వక్రమార్గం పట్టిస్తుంది. కాబట్టి మార్క్సిజంలోని రెండు పార్శ్వాలను కలిపి వుంచి నిర్దిష్ట పరిస్థితులను విప్లవకారుడు సమర్థవంతంగా వస్తుగతంగా చేసే విశ్లేషణ ఆధారంగానే విప్లవోద్యమం ముందుకు సాగగలుగుతుంది. ఒకవేళ సమగ్ర విశ్లేషణ ఆధారంగా చేసిన అంచనాతో విప్లవోద్యమం సరైన రాజకీయ-ఎత్తుగడల పంథాను రూపొందించి, అనుసరించినా దాని ఫలితం పార్టీ బలంపైనే ఆధారపడి ఉంటుంది. రాజకీయ పంథా నూటికి నూరు శాతం సరైనదైనప్పటికీ దాన్ని ప్రజల వద్దకు తీసుకుపోగలిగే పార్టీ లేనప్పుడు అది ప్రభావవంతంగా ఉండదని స్టాలిన్ లెనినిస్టు అవగాహనతో చెప్పాడు. ఆ విధంగా విప్లవోద్యమం పురోగమించటానికి పార్టీ నిర్మాణం, దాని శక్తిసామర్థ్యాలు (వీటినే లెనిన్ 'వ్యక్తిగత కారకం (సబ్జెక్టివ్ ఫ్యాక్టర్) అన్నాడు) ప్రధానమైన పాత్రను పోషిస్తాయి.వీటన్నింటిలో సంస్కరణ, వామపక్ష దుందుడుకువాద (దీన్నే లెనిన్ 'శైశవ రుగ్మత' అన్నాడు) లక్షణాలకు సంబంధించిన అన్నిరకాల వక్రీకరణలపైన లెనిన్ అలుపెరుగని పోరాటం చేశాడు. విప్లవ ప్రగతి కీలక తరుణాలలో వక్రమార్గం పట్టకుండా చూడటానికి వీటికి చెందిన ప్రతి వక్రీకరణను ఎండగట్టి, కార్మికోద్యమ స్పష్టత కోసం లెనిన్ అనేక గొప్ప రచనలను చేశాడు. విప్లవోద్యమానికి సరైన దిశా నిర్దేశం చేయటానికి, అంతిమంగా విజయం సాధించటానికి, భావజాలపరంగా కార్మికోద్యమంలో పేరొందిన అనేకమంది నాయకులతో ఆయన పోరాటం చేయవలసి వచ్చింది.రష్యన్ విప్లవాన్ని విజయవంతం చేయటం దేశంలోని పరిస్థితులు, వాటి వైరుధ్యాల విశ్లేషణతో పాటు ప్రపంచ పరిస్థితులను, వాటి వైరుధ్యాలను సరైన రీతిలో విశ్లేషించకుండా రష్యా విప్లవంతోసహా ఏ విప్లవమూ విజయవంతం కాజాలదనే విషయాన్ని మార్క్సిని, మార్క్సిజాన్ని సమగ్రంగా అర్థంచేసుకున్న తరువాత లెనిన్ గ్రహించాడు. ప్రపంచ స్థాయి పెట్టుబడిదారీ వ్యవస్థలో వస్తున్న మార్పులను గమనిస్తూ పెట్టుబడిదారీ వ్యవస్థపైన, దానిలోని ధోరణులపైన మార్క్స్ చేసిన సునిశిత విశ్లేషణ ఆధారంగా పెట్టుబడిదారీ వ్యవస్థ అభివృద్ధి కొనసాగుతుండగా దానిలో కేంద్రీకరణ, సాంద్రీకరణ ధోరణి నూతన స్థాయికి చేరుకుని గుణాత్మక మార్పుకు లోనైందని లెనిన్ విశ్లేషించాడు. మార్క్స్ తన జీవిత చరమాంకంలో గుత్త పెట్టుబడిదారీ ధోరణులను గమనించాడు. మార్క్స్ మరణానంతరం ఏంగెల్స్ దీన్ని 'పెట్టుబడి' గ్రంథం మూడవ సంపుటిలో పొందుపరిచాడు. గుత్త పెట్టుబడిదారీ వ్యవస్థ అభివృద్ధితో పెట్టుబడి పాలన యావత్ ప్రపంచాన్ని తన ఆధీనంలోకి తీసుకుందని, అది సామ్రాజ్యవాద దశ అని, ఇదే పెట్టుబడిదారీ వ్యవస్థ అత్యున్నత దశ అని 20వ శతాబ్దం ప్రారంభంలో లెనిన్ సూత్రీకరించాడు. సామ్రాజ్యవాదంతో ఆవిర్భవించిన వైరుధ్యాలను సరైన రీతిలో అంచనా వేసి, విశ్లేషించి సామ్రాజ్యవాద దశలో పెట్టుబడిదారీ వ్యవస్థ ప్రపంచాన్ని గొలుసులతో బంధించిందని లెనిన్ చెప్పాడు. సామ్రాజ్యవాద దేశాల మధ్య వైరుధ్యాలను ఉపయోగించుకుని ఈ సామ్రాజ్యవాద గొలుసులో అత్యంత బలహీనంగా వున్న లింక్‌ని తెగ్గొట్టాలి. ఆనాటి మానవ చరిత్రలో రష్యా అటువంటి బలహీనమైన లింక్‌గా ఉంది. సామ్రాజ్యవాద దేశాల మధ్య జరుగుతున్న యుద్ధాన్ని (కొనసాగుతున్న మొదటి ప్రపంచ యుద్ధాన్ని) అంతర్యుద్ధంగా మార్చాలని, శాంతి, తిండి, భూమి నినాదాన్ని రష్యన్ ప్రజల ముందుంచాలని లెనిన్ పిలుపునిచ్చాడు. అటువంటి నిర్దిష్ట పరిస్థితులను నిర్దిష్టంగా చేసిన విశ్లేషణ ఆధారంగా రష్యాలో విప్లవోద్యమానికి ఆయన నాయకత్వం వహించి అంతిమంగా 1917 అక్టోబర్‌లో విప్లవాన్ని విజయ పథంవైపు నడిపాడు.సామ్రాజ్యవాదం పైన లెనినిస్టు అవగాహన, విశ్లేషణ, సామ్రాజ్యవాద దేశాల మధ్య ఆవిర్భవించిన వైరుధ్యాలు రెండవ ప్రపంచ యుద్ధానికి దారితీశాయి. దీనిలో జర్మనీ పాత్రతో ఒక నూతన ప్రపంచ క్రమం ఏర్పడటానికి దారితీసింది. సామ్రాజ్యవాద దేశాల మధ్య వైరుధ్యాలను ఉపయోగించుకోవటంవల్ల ఫాసిజం ఓటమిపాలైంది. అది తూర్పు ఐరోపా ఖండం విమోచనకు దారితీసింది. తత్ఫలితంగా సోషలిజానికి అనుకూలంగా వర్గ పొందికలో అంతర్జాతీయ స్థాయిలో జరిగిన మార్పుకు ప్రతిస్పందనగా సంక్షేమ రాజ్య భావన అనే ఒక గుణాత్మకమైన నూతన దశలోకి పెట్టుబడిదారీ దేశాలు ప్రవేశించాయి.నేడు మనం మన పార్టీని మార్క్సిస్టు-లెనినిస్టు పార్టీగా పిలుచుకుంటు న్నామంటే మనం ఉద్దేశపూర్వకంగా లెనిన్ మార్క్సిజాన్ని అన్ని విధాలుగా సంపద్వంతం చేసిన విషయాన్ని, అన్ని రకాల వక్రీకరణలకు (ముఖ్యంగా సంస్కరణవాద, వామపక్ష దుందుడుకువాద వక్రీకరణలకు) వ్యతిరేకంగా పోరాడిన విషయాన్ని, కార్మిక, కర్షక మైత్రి అక్షం చుట్టూ దోపిడీకి గురౌతున్న వర్గాలను సమీకరించే ఎత్తుగడలను రూపొందించిన విషయాన్ని, మానవాళి విమోచనకు చరిత్ర గమనాన్ని ప్రభావితం చేయగలిగే, విప్లవోద్యమాన్ని ప్రగతి పథంలో సాగేలా చేసే ఎత్తుగడలను రూపొందించే కార్మిక వర్గ పార్టీని నిర్మించిన విషయాన్ని పరిగణనలోకి తీసుకున్నామని అర్థం. లెనినిజం అంటే "సామ్రాజ్యవాద శకంలో మార్క్సిజం" అని స్టాలిన్ నిర్వచించాడు.ప్రపంచ కార్మిక విప్లవానికి లెనిన్ నాయకుడు. రష్యాలో సోషలిజం విజయవంతం కావటం, సోవియట్ యూనియన్ ఏర్పడటం ప్రపంచ వ్యాప్తంగా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా జరుగుతున్న విప్లవ పోరాటాలు ముందుకు సాగటానికి ప్రేరకంగా ఉంటాయని ఆయనకు తెలుసు. ఈ అవగాహనతోనే ప్రపంచంలో దాదాపు అన్ని దేశాలలోని కమ్యూనిస్టు పార్టీలు తమ తమ దేశాలలో జరుగుతున్న ప్రజాపోరాటాలను సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ప్రపంచ స్థాయిలో జరుగుతున్న పోరాటాలతో అనుసంధానం చేశాయి. "జాతీయ, వలస సమస్య"పై లెనిన్ ప్రతిపాదనలు (థీసిస్) అన్ని వలస దేశాలలో కొనసాగుతున్న జాతీయ విమోచన పోరాటాలను సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ప్రపంచ స్థాయిలో జరుగుతున్న పోరాటాలతో అనుసంధానం చేయటానికి కావలసిన పునాదిని వేశాయి.ప్రపంచ వ్యాప్తంగా ఈ థీసిస్ జాతీయ, వలస వ్యతిరేక పోరాటాలపైన బలమైన ప్రభావాన్ని చూపింది. దీని ప్రభావంతో చరిత్రగతినే మార్చేంతగా విప్లవోద్యమం పురోగమించింది. ఆ కాలంలో వియత్నాంలో ఫ్రెంచ్ వలస పాలకులు పాల్పడుతున్న నేరాలపైన ఫ్రాన్స్‌లో నివసిస్తున్న హొచిమిన్ కరపత్రాలను పంచి పెడుతుండేవాడు. లెనిన్ తమను ఎంతగా ప్రభావితం చేశాడో ఆయన మాటల్లోనే- "అప్పట్లో నేను అక్టోబర్ విప్లవ చారిత్రిక ప్రాధాన్యతను తెలుసుకోకముందే స్వభావ రీత్యా దానికి మద్దతు పలికాను. తన దేశ ప్రజలను విముక్తి చేసిన గొప్ప దేశభక్తుడైన లెనిన్ అంటే నాకు చాలా ఇష్టం. అప్పటివరకు నేను ఆయన రచనలను ఏవీ చదవలేదు%™%..ఆ తరువాత హుమనైట్‌లో ప్రచురింపబడిన లెనిన్ 'థీసిస్ ఆన్ ద నేషనల్ అండ్ కలోనియల్ క్వశ్చన్స్'ను చదవమని ఒక కామ్రేడ్ ఇచ్చాడు. ఆ థీసిస్ లోని రాజకీయ పరిభాషను అర్థం చేసుకోవటం కష్టమనిపించింది. అయితే పదేపదే చదవటం వల్ల అంతిమంగా దాని ప్రధాన భాగాన్ని అర్థం చేసుకోగలిగాను. అది నాలో ఎంతో ఉద్విగతను, ఉత్సాహాన్ని, స్పష్టతను, ఆత్మస్థైర్యాన్ని నింపింది! ఆ సంతోషంలో నా కళ్ళ నుంచి ఆనంద భాష్పాలు రాలాయి. నా గదిలో ఒక్కడినే ఏకాంతంగా కూర్చున్నప్పటికీ ఒక మహాసభలో ప్రసంగిస్తున్నట్టుగా పెద్దగా అరుస్తూ ఇలా మాట్లాడాను: 'ప్రియమైన యోధులారా, నా దేశ వాసులారా! మనకు కావలసింది ఇదే. మన విమోచనకు ఇదే మార్గం!"తూర్పు దేశాలకు చెందిన శ్రామికుల కోసం లెనిన్ ఒక విశ్వవిద్యాలయాన్ని స్థాపించాడు. ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల నుంచి ఈ విశ్వ విద్యాలయంలో విద్యను అభ్యసించిన విప్లవకారులు సిద్ధాంతం, ఆచరణలపైన సమగ్రమైన అవగాహనతో విప్లవోద్యమాన్ని బలోపేతం చేయటానికి తమ తమ దేశాలకు తిరిగి వెళ్ళారు. ఆ విధంగా కార్మిక వర్గ ఉద్యమానికి, కమ్యూనిస్టు అంతర్జాతీయతకు అంతర్జాతీయ సంఘీభావాన్ని అందించటానికి లెనిన్ మార్గదర్శక పాత్రను పోషించాడు-'ప్రపంచ కార్మికులారా ఏకం కండి, మీకు పోయేదేమీ లేదు సంకెళ్ళు తప్ప'. పెట్టుబడిదారీ వ్యవస్థ ఎన్నడూ తనంత తానుగా పతనం కాదు. దాన్ని కూలదోయవలసిందే. పెట్టుబడిదారీ పాలనపైన రాజకీయ దాడిని తీవ్రతరం చేయటానికి ప్రజా పోరాటాలు, వర్గపోరాటాలు ఉధృతం చేయాలి. సమాజంలో బలమైన భౌతిక శక్తిగా కార్మిక వర్గం ఎదిగేదాన్నిబట్టే పెట్టుబడిదారీ వ్యవస్థను కూలదోయటమనే విప్లవ కార్యాచరణ ఆధారపడి ఉంటుంది. ఇటువంటి భౌతిక శక్తిని నిర్మించటంలో 'ఆత్మాశ్రయ కారకం' ముఖ్య భూమిక వహిస్తుంది. 'వస్తుగత కారకం' అనేది సంక్షోభం తాలూకు నిర్దిష్ట పరిస్థితులకు సంబంధించినది. ఇది విప్లవకర శక్తులు ముందుకు సాగడానికి తోడ్పడుతుంది. అయితే ఈ విప్లవకర శక్తుల పురోగమనం అనేది కేవలం వస్తు కారకంతోనే సాధ్యపడదు. దీనికి 'ఆత్మాశ్రయ కారకం' కూడా తోడవ్వాలి. ఈ రెండింటినీ జమిలిగా సమర్థవంతంగా మేళవించడం ద్వారానే ఆ యా దేశాల్లో విప్లవ పరివర్తనను వేగవంతం చేయవచ్చు.ఈ ప్రక్రియను ముందుకు తీసుకుపోవటానికి తగిన ఎత్తుగడలు అవసరం అవుతాయి. ఇప్పుడు కూడా లెనిన్ కార్యాచరణ, బోధనలు మార్గనిర్దేశం చేస్తాయి. లెనిన్ శత జయంతి సందర్భంగా మాకినేని బసవపున్నయ్య 'పీపుల్స్ డెమోక్రసీ'లో ఒక వ్యాసం రాశారు. ఆ వ్యాసానికి ఆయన పెట్టిన శీర్షిక 'రాజ్యాధికారం కోసం, దాన్ని స్థిరీకరించటం కోసం చేసే పోరాటంలో కార్మిక వర్గ ఎత్తుగడల ప్రవీణుడు'. చాలామంది చాలా తరచుగా లెనిన్ ఎత్తుగడల ప్రావీణ్యతను, రష్యన్ విప్లవం అంతిమంగా విజయం సాధించేవరకు ప్రతి మలుపులో ఆయన వేసిన ఎత్తుగడలు పోషించిన పాత్రను పట్టించుకోరు. ప్రపంచ స్థాయిలో సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా విప్లవోద్యమాన్ని ముందుకు నడిపేందుకు అనుసరించవలసిన ఎత్తుగడల గురించి ఆయన దిశా నిర్దేశం చేశాడు.స్టాలిన్ తన "లెనినిజం పునాదులు" గ్రంథంలో లెనిన్ ఎత్తుగడల నియమాలు మూడు విషయాల మీద ఆధారపడి ఉంటాయని రాశాడు. వాటిని ఆయన ఇలా సంక్షిప్తీకరించాడు (1) జాతీయ ప్రత్యేక లక్షణాలు, స్వభావాలు, (2) విప్లవ పోరాటాన్ని ముందుకు తీసుకుపోవటానికి కార్మిక వర్గానికి మిత్ర పక్షాలను కలిపేందుకు గల అవకాశం ఎంత చిన్నదైనా వదులుకోరాదు. ఈ ప్రయత్నంలో సదరు పక్షాలు తాత్కాలికంగానే కలుస్తాయా, నిలకడ లేకుండా ఉన్నాయా, నమ్మదగినవి కావా అనే విషయాలను పట్టించుకోనవసరం లేదు, (3) ప్రజా సమూహాలకు ఆచరణాత్మకమైన రాజకీయ అనుభవం రావటానికి కావలసిన రాజకీయ శిక్షణకు ప్రచారం, ఉద్యమించటం మాత్రమే సరిపోవు.భారత రాజ్యాంగాన్ని నాశనం చేయటానికి, లౌకిక గణతంత్ర ప్రజాస్వామ్యాన్ని ఆర్.ఎస్.ఎస్ భావజాలానికి అనుగుణంగా ఒక తీవ్ర అసహన, ఫాసిస్టు "హిందుత్వ రాజ్యం"గా పరివర్తించటానికి ఉపయోగిస్తున్న రాజ్యాధికారంపైన బిజెపికి నియంత్రణ లేకుండా చేయాలి. దీన్ని సాధించాలంటే లెనినిస్టు విప్లవ ఎత్తుగడల నియమాల ఆధారంగా సరైన ఎత్తుగడలను అనుసరించి తీరాలి. లెనినిజం వర్ధిల్లాలి!

# జిడిపిలో వ్యవసాయం ఎక్కడుంది?

మహారాష్ట్రలోని హింగోలి జిల్లాలో బ్యాంకు రుణాలు చెల్లించలేని పది మంది రైతులు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడారు. "తీసుకున్న అప్పు చెల్లించలేకపోవడంతో బ్యాంకులు మాకు నోటీసు ఇచ్చాయి. తిరిగి కట్టడానికి మా దగ్గర ఒక్క పైసా కూడా లేదు. కాబట్టి, అప్పు తీర్చడానికి మేం మా శరీర భాగాలను అమ్మడానికి సిద్ధంగా ఉన్నాం" (ఒక్కో అవయవం ధరను ఇలా ప్రకటించారు:లివర్-రూ.90,000, కిడ్నీ-రూ.70,000, కన్ను-రూ.25,000).బడా కార్పొరేట్లు పదేళ్లుగా బకాయిపడిన రూ.15 లక్షల కోట్ల మొండి బాకీలను బ్యాంకులు మాఫీ చేసిన దేశంలో పేద రైతులు తమ అవయవాలను అమ్ముకుని అప్పులు తీర్చుకోవడం తప్ప మరో మార్గం లేదని ప్రకటించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. రైతులు చేసిన ఈ ప్రకటన భారతీయ వ్యవసాయ-గ్రామీణ ఆర్థిక వ్యవస్థ విషాద చిత్రాన్ని వెల్లడిస్తుంది. ఇదిలా ఉండగా, దేశంలో వ్యవసాయ వృద్ధి ఎనిమిదేళ్లలో అత్యంత దారుణంగా క్షీణిస్తున్నదని నేషనల్ స్టాటిస్టిక్స్ ఆఫీస్ (ఎన్ఎస్ఓ) గత వారం విడుదల చేసిన అధికారిక గణాంకాలు తెలియచేస్తున్నాయి. ఎన్ఎస్ఓ ప్రాథమిక అంచనా ప్రకారం, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2023-24) వ్యవసాయ రంగంలో వృద్ధి 1.8 శాతం మాత్రమే. దీనికి ముందు 2015-16లో పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. అప్పుడు వృద్ధి 0.6 శాతం మాత్రమే. 2022-23లో 4 శాతం ఉన్న వృద్ధి ఇప్పుడు సగానికి తగ్గింది. నేషనల్ స్టాటిస్టిక్స్ ఆఫీస్ రిపోర్ట్ (జనవరి 6) ప్రచురించిన మరుసటి రోజు వెలువడిన బిజినెస్ స్టాండర్డ్ కథనం, జనవరి 10 'హిందూ' సంపాదకీయం వ్యవసాయంలో క్షీణత గురించి నొక్కిచెప్పాయి. జిడిపి లోనే, వాణిజ్యం, హొటల్, రవాణా, కమ్యూనికేషన్ కూడా గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే క్షీణించాయి. వీటన్నింటిలో గత సంవత్సరం 14 శాతం వృద్ధి ఉంటే, ఈసారి అది 6.3 శాతానికి పడిపోయింది. ఉపాధి అందుబాటులో ఉన్న అన్ని రంగాల్లో వృద్ధి తక్కువగా ఉంది.దేశంలోని శ్రామిక శక్తిలో 47 శాతం వ్యవసాయ రంగంలో ఉన్నారు. దాదాపు 70 శాతం గ్రామీణ కుటుంబాలు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా వ్యవసాయంపై ఆధారపడి ఉన్నాయి. మరో అంచనా ప్రకారం జనాభాలో దాదాపు సగం మంది (70 కోట్లు) వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. కానీ ప్రస్తుతం రైతులు వ్యవసాయ కూలీలుగా, కాంట్రాక్టు కూలీలుగా మారుతున్నారు. దేశానికి వెన్నెముకగా ఉన్న వ్యవసాయ, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మోడీ పాలన పూర్తిగా విస్మరించిందని పతనానికి సంబంధించిన గణాంకాలు తెలియజేస్తున్నాయి. వ్యవసాయోత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు గాని, ఉత్పత్తి ఖర్చులకు తగిన మద్దతునిచ్చేందుకు గాని ఎలాంటి చర్యలూ లేవు. ఎం.ఎస్. స్వామినాథన్ కమిషన్ సిఫార్సు ప్రకారం ఉత్పత్తి వ్యయంలో యాభై శాతం కలిపితే కనీస మద్దతు ధర. దీన్ని చట్టబద్ధంగా నిర్ధారించాలన్నది ఏడాది పాటు సాగిన రైతాంగ సమ్మె ప్రధాన డిమాండ్. అది ఇంకా అమలు కాలేదు.2023-24లో వివిధ రంగాలకు మొత్తం బడ్జెట్ కేటాయింపులు రూ.45 లక్షల కోట్లు. ఇందులో వ్యవసాయ రంగానికి రూ.1.25 లక్షల కోట్లు మాత్రమే. మొత్తం బడ్జెట్‌లో 2.8 శాతం మాత్రమే. వ్యవసాయానికి ఇంత తక్కువ కేటాయింపులు జరగడం చూస్తుంటే సామాన్య రైతులు వ్యవసాయాన్ని వదిలేయాలని ప్రభుత్వం ఒత్తిడి చేస్తోందని స్పష్టమవుతోంది. ఆర్గనైజేషన్ ఫర్ ఎకనామిక్ కో-ఆపరేషన్ అండ్ డెవలప్‌మెంట్ (ఒఇసిడి) 54 దేశాలలో నిర్వహించిన ఒక అధ్యయనం ప్రకారం, వ్యవసాయానికి బడ్జెట్ మద్దతు లేని దేశం భారతదేశం. 1991 నుండి భారతదేశంలో అమలవుతున్న నయా ఉదారవాద ఆర్థిక విధానాల తీవ్ర ప్రభావం వ్యవసాయంపైన ఉంది. వ్యవసాయ రంగంలో ఎక్కడ చూసినా రుణాలు అందక, తీసుకున్న అప్పులు తీర్చలేక, వడ్డీ వ్యాపారుల వలలో చిక్కుకుని, తమ ఉత్పత్తులకు తగిన ధర లభించక జీవనం సాగిస్తున్న దయనీయ పరిస్థితి మనకు కనిపిస్తుంది. మూడు దశాబ్దాల్లో మూడు లక్షల మంది రైతులు ప్రాణాలు తీసుకున్నారు. 1991 నుంచి 2011 మధ్య కాలంలో కోటిన్నర మంది రైతులు వ్యవసాయాన్ని వదులుకున్నారు. దాదాపు పదేళ్ల నరేంద్ర మోడీ పాలనలోనే 1,00,474 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు (నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో అంచనాలు). 2021లో 10,881 మంది, 2022లో 11,290 మంది ప్రాణాలు కోల్పోయారు.ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకం ప్రయివేటు బీమా కంపెనీలకు కోట్లకు పడగలెత్తే మార్గంగా మారింది. 2019లో ప్రకటించిన పి.ఎం కిసాన్ సమ్మాన్ పథకం, రైతులకు సంవత్సరానికి రూ.6,000 అందజేస్తుంది. ఇది కొంతమందికి మాత్రమే అందుబాటులో ఉంది. భారతదేశ స్థూల దేశీయోత్పత్తిలో వ్యవసాయం వాటా 1991లో 35 శాతం ఉండగా 2022-23 నాటికి 15 శాతానికి తగ్గిందని ప్రభుత్వమే ఇటీవల పార్లమెంటుకు తెలియజేసింది.

దీన్నిబట్టి చూస్తే వ్యవసాయానికి తగిన ప్రాధాన్యం లేదని స్పష్టమవుతోంది. ఆర్థిక సర్వే 2016 ప్రకారం, 17 రాష్ట్రాల్లో వ్యవసాయ కుటుంబాల సగటు వార్షిక ఆదాయం రూ.20,000. అంటే నెలకు రూ.1700. రైతుల ఆదాయం వెనక్కు వెళ్లింది తప్ప ఏమాత్రం ముందుకు సాగలేదు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని మోడీ ప్రకటించారు మరి!వ్యవసాయ రంగంలోని వాస్తవాలను దాచి పెడుతున్నారని, ఆర్థిక వ్యవస్థ పుంజుకుంటోందని ప్రధాని మోడీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రతిరోజూ ఊదరగొడుతున్నారు. దేశానికి తిండి పెట్టే అట్టడుగు వర్గాల రైతుల పట్ల వారికి దయ, ప్రేమ లేదు. వ్యవసాయ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా ఏడాది పాటు సాగిన రైతుల సమ్మెను అనివార్య పరిస్థితులలో ముగించేందుకు గాను కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదు. మనందరికీ అన్నం పెట్టే రైతుపై మృత్యుపాశం విసిరేందుకు మోడీ ప్రభుత్వం ప్రయత్నించింది. పోరాటమే రైతు ముందున్న ఏకైక మార్గం. గణతంత్ర దినోత్సవమైన జనవరి 26న జిల్లా స్థాయిలో దేశవ్యాప్తంగా చేయనున్న ట్రాక్టర్ ర్యాలీలు కొత్త పోరాటాలకు నాంది కానున్నాయి.

# రాయల నగరిలో రంగుల కేళి

రాయల నగరిలో రంగుల కేళిఅద్భుత శిల్పాలు.. అపురూప ఆలయాలు.. రతనాలు అమ్మిన అంగళ్లు.. విజయనగర సామ్రాజ్య రాజధాని హంపి సౌందర్యమిది. రాయల వైభవాన్ని తుంగ భద్రంగా తనలో దాచుకుంది. అందుకే.. ఇప్పటికీ అక్కడి శిలలన్నీ శిల్పాలతో కళకళలాడుతున్నాయి. శిథిలావస్థకు చేరినా.. ఆలయ గోపురాలు అద్భుతంగా దర్శనమిస్తున్నాయి. ఏడాది పొడుగునా లీవిగా కనిపించే హంపి.. హోలీనాడు కొత్తగా పలకరిస్తుంది. కొంటెగా పులకరిస్తుంది. ఆనాడు అక్కడి రాళ్లు, రప్పలు, వీధులు అన్నీ రంగుల మయమవుతాయి! మనుషులంతా రంగుల్లో కలిసి పోతారు. ఆకాశమే హద్దుగా ఆటలాడుకుంటారు. ఆ సంబరంలో పాల్గొనాలని ఉందా..? అయితే చలో హంపి! రాయలవారి హంపి చుట్టేయాలంటే ఒక్కరోజులో సాధ్యం కాదు. పౌరాణిక, చారిత్రక, ఆధ్యాత్మిక సౌరభాలతో వెలుగొందుతున్న ఈ రాచనగరి అందాలు ఆస్వాదించాలంటే రెండు రోజులు అక్కడ ఉండాల్సిందే!హోలీ బృందావనంలో ఆనందాన్ని పంచుతుంది. ముంబయిలో ఆశ్చర్యపోయేలా అలరిస్తుంది. దక్షిణాదిలోనూ రంగుల పండగ ఉల్లాసంగా జరుగుతుంది. అయితే ఉత్తరాదితో పోల్చుకుంటే తక్కువే! హంపి విషయంలో ఈ సూత్రీకరణ వర్తించదు.






హోలీ కోసం హంపీకి ఎక్కడెక్కడి నుంచో ఔత్సాహికులు తరలివస్తారు. వీరిలో ఇరుగు పొరుగు రాష్ట్రాల వారుంటారు. ఉత్తరాది వారూ ఉంటారు. విదేశీయులైతే తప్పనిసరి. ఎవరొచ్చినా.. ఇక్కడి వారితో ఇట్టే కలిసిపోతారు. రంగులు పూస్తారు. రాగాలు తీస్తారు. హోలీ సంబరాలను అంబరాన్నంటేలా నిర్వహిస్తారు.

**రంగులే రంగులు**

హోలీకి ఒకట్రెండు రోజుల ముందే విదేశీ పర్యాటకులు గోకర్ణం, గోవాకు చేరుకుంటారు. పండగ సమయానికి బైకులేసుకొని రయ్‌మంటూ హంపికి వచ్చేస్తారు. పండగ పూట ఆనందం అంతా ఇంతా ఉండదు. నిమిషాల వ్యవధిలో హంపి కళ మారిపోతుంది. హంగామా మొదలవుతుంది. విరూపాక్షస్వామి రాజగోపురం వీధంతా వర్ణ రంజితం అవుతుంది. స్థానికులు, దేశీయ పర్యాటకులు సైతం ఆటపాటల్లో పాలుపంచుకుంటారు. ఎవరైనా ఎదుటపడితే చాలు.. రంగుపడుద్దంతే! ఎవరో తెలియకున్నా రంగులు చల్లడంలో తేడాలుండవ్! ఎవరు ఎవరో గుర్తుపట్టలేనంతగా రంగులు గుప్పేసుకుంటారు. ఫారిన్ నుంచి వచ్చిన అమ్మాయి.. పూలమ్ముకుంటున్న పెద్దమ్మపై రంగులు కుమ్మరిస్తుంది. అద్దంలోకి చూస్తూ బుర్రమీసాలు దువ్వుకుంటున్న అప్పన్న సంగతి బ్రిటన్ నుంచి వచ్చిన కుర్రాడు చూసుకుంటాడు. ఆటలు, పాటలు వీధి వీధంతా హోరు. వీరి చేష్టలతో హంపి పూర్వవైభవాన్ని సంతరించుకుంటుంది. అంటే రాయల కాలం దాటి యుగాలు వెనక్కి వెళ్లి ఒకప్పటి కిష్కిందపురంలా మారిపోతుందన్నమాట.

**హిప్పీ హ్యాపీ**

విదేశీయుల రాకతో సందడిగా సాగిపోయే రంగుల ఆట మధ్యాహ్నానికి పూర్తవుతుంది. ఆ తర్వాత అందరూ కలిసి తుంగభద్ర నదికి వెళ్తారు. రంగులు పోయేదాకా ఈదులాడి.. బసకు చేరుకొని సేదతీరుతారు. ఎండ చల్లబడ్డాక నగర విహారానికి బయల్దేరుతారు. తుంగభద్ర ఆవలి ఒడ్డున హిప్పీ ఐలాండ్ ఉంటుంది. హంపి సంప్రదాయాలకు పట్టుగొమ్మ అయితే.. హిప్పీ ఐలాండ్ వినోదాలకు, విలాసాలకు అడ్డా. చుట్టూ పచ్చని పొలాలు.. మధ్యలో వెదురు కాటేజీలు.. దాబాలు.. హిప్పీ దుస్తులు, అలంకరణ సామగ్రి అమ్మే దుకాణాలు, విదేశీ వాయిద్యాలు అమ్మే కొట్లు, స్థానిక, విదేశీ రుచులు చూపించే ఆహార కేంద్రాలు.. ఇలా ఎన్నో ఉంటాయి. హంపికి వెళ్లే విదేశీయులు ఉదయం అంతా ఆలయాలు, గోపురాలు చుట్టినా.. సాయంత్రం అయ్యేసరికి హిప్పీ ఐలాండ్‌లో హ్యాపీగా కాలం గడిపేస్తారు. రంగుల పండగ ఇచ్చిన ఆనందాన్ని మూటగట్టుకొని తిరుగు ప్రయాణం అవుతారు.

**బసకు భరోసా..**

హంపిలో విడిదికి ఢోకాలేదు. హంపి ప్రధాన వీధుల్లోని దాదాపు అన్ని ఇళ్లు అతిథులకు ఆహ్వానం పలుకుతాయి. రూ.500 నుంచి రూ.1,000 లోపు అద్దె చెల్లిస్తే చాలు వసతి దొరుకుతుంది. విశేషమైన విడిది కావాలనుకుంటే రెస్టారెంట్లు, లాడ్జల తలుపు తట్టాలి. హిప్పీ ఐలాండ్‌లో కాటేజీలు బుక్ చేసుకోవచ్చు. అద్దె రూ.3,000 నుంచి రూ.5,000 వరకు ఉంటుంది. భోజనం గురించి బెంగ అవసరం లేదు. స్థానిక రుచులతో పాటు దేశీ, విదేశీ వంటకాలు అందించే హోటళ్లు ఉన్నాయి.

**పహాడ్ రాగాలు**

హంపీలోని విజయ విఠల ఆలయానికి ఒక ప్రత్యేకత ఉంది. ఆలయంలోని రాతి స్తంభాలు సరిగమలు పలుకుతాయి. ఇసుక, ఇతరలోహాలతో తీర్చిదిద్దిన 56 స్తంభాలను తాకితే చాలు.. సప్తస్వరాలు వీనులవిందు చేస్తాయి. వీటిని సరిగమ స్తంభాలు అని పిలుస్తారు. ఒకప్పుడు ఆలయాన్ని సందర్శించిన వారు స్తంభాలను మీటుతూ సరిగమలు వినేవారు. ఆలయ సంరక్షణలో భాగంగా ఈ స్తంభాలను పరీక్షించడం నిషేధించారు.

**చారిత్రక ఘనత**

హంపిలో రాయల వైభవం అడుగడుగునా కనిపిస్తుంది. రాజుగారి విడిది, రాణిగారి స్నానశాల, గజశాల వంటి నిర్మాణాలు రాయల దర్పాన్ని తెలియజేస్తాయి. తులాభార మంటపం, భూగర్భ గృహం ఆనాటి కళాకారుల నైపుణ్యాన్ని కళ్లముందుంచుతాయి. పుష్కరిణి నిర్మాణం గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. ఏడు అంతస్తులుగా ఉన్న పుష్కరిణి భలేగా ఉంటుంది. ఒకప్పుడు ఈ పుష్కరిణిలోని నీటిని గొట్టాల్లాంటి రాతి నిర్మాణాల ద్వారా రాజప్రాసాదాలకు సరఫరా చేసేవారట. ఏనుగులను ఉంచే గజశాల నిర్మాణం ఇప్పటికీ చెక్కుచెదరలేదు. గజశాలకు ఎదురుగా ఉన్న పచ్చటి ప్రాంగణంలో హాయిగా సేదతీరవచ్చు.

**ఎంత దూరం?**

హైదరాబాద్ నుంచి సుమారు 378 కి.మీ (వయా రాయ్‌చూర్)
అనంతపురం నుంచి 163 కి.మీ
విజయవాడ నుంచి 560 కి.మీ (వయా అనంతపురం)

**ఎలా వెళ్లాలి?**

హంపికి 13 కిలోమీటర్ల దూరంలోనే హొస్పేట్ రైల్వే జంక్షన్ ఉంది. హైదరాబాద్, విజయవాడ, అనంతపురం, కర్నూలు నుంచి హొస్పేట్‌కు రైళు అందుబాటులో ఉన్నాయి. అక్కడి నుంచి హంపి వెళ్లడానికి బస్సులు, ప్రైవేట్ ట్యాక్సీలు దొరుకుతాయి.

**పౌరాణిక చరిత**

హంపిలో కోతులు ఎక్కువ. రాయల కాలంలోనూ ఉండేవి. అంతకు ముందూ ఉన్నాయి. చాలా ఎక్కువగా ఉండేవి. లెక్కలేనన్ని ఉండేవి. రామాయణ కాలంలో అయితే వానర రాజ్యమే ఉండేదిక్కడ. అప్పటి కిష్కింద ఇప్పటి హంపి ఉన్న ప్రదేశంలోనే ఉండేదని స్థానికులు చెబుతారు. అందుకు తగ్గట్టే.. హంపి చుట్టుపక్కల సుగ్రీవ గుహ, అంజనాద్రి, హేమకూట పర్వతం, రుష్యమూక పర్వతం ఇవన్నీ కనిపిస్తాయి. వానరులు సీతాన్వేషణకు వెళ్లడానికి ముందు వర్షరుతువులో రామలక్ష్మణులు విశ్రమించిందిగా చెప్పే ఆలయం తుంగభద్ర చెంతన కనిపిస్తుంటుంది. ఐతిహాసక ప్రాముఖ్యాన్ని తెలియజేసే ఈ ప్రదేశాలను సందర్శించడం మనసుకు ఆనందాన్నిస్తుంది. మాతంగి పర్వతం, అంజనాద్రి వ్యూ పాయింట్ల నుంచి సూర్యోదయం చాలా అందంగా కనిపిస్తుంది. ఈ కొండలపై ట్రెక్కింగ్ విన్యాసాలు జరుగుతుంటాయి.

**ఆధ్యాత్మిక విశిష్టత**

రాయలకాలానికి ముందు నుంచే హంపిలో ఆధ్యాత్మిక గాలులు వీచాయి. అందుకు ఉదాహరణ విరూపాక్షస్వామి దేవాలయమే. దీనిని క్రీస్తుశకం ఏడో శతాబ్దంలోనే నిర్మించారు. హంపిలో జరిగే ఉత్సవాలన్నిటికీ విరూపాక్ష స్వామి ఆలయ వీధి ప్రధాన కేంద్రం. అచ్యుతదేవరాయలు నిర్మించిన తిరువెంగళ నాథాల యం ప్రముఖమైనది.

# సాహసగాళ్లకు సరైన అడ్డా!



వారంతం వచ్చిందంటే చాలు.. సాహస యాత్రికులు రామదండులా అక్కడికి వెళ్లిపోతారు. వీరతాళ్లను గుట్టలపైకి విసురుతారు. పైన పట్టుచిక్కగానే.. కింద నడుం బిగిస్తారు.. ఏకబిగిన పైకి ఎగబాకుతారు. కొత్తవాళ్లు పట్టుకు అవకాశమున్న చిన్నకొండలను అధిరోహించి హీరోలు అయిపోతారు. అలవాటు ఉన్నవాళ్లు ఎలాంటి పొరపాట్లకూ తావివ్వకుండా 150 మీటర్ల ఎత్తున్న భారీగుట్టను బిరబిరా ఎక్కేస్తారు. రాక్‌క్లైంబింగ్ సెంటర్‌గా పర్యాటక ప్రపంచానికి పరిచయమైన పాండవులగుట్టలో ప్రతీ వారం ఇదీ దృశ్యం. ఈ గుట్టలు జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం సమీపంలో ఉన్నాయి.

ఒకప్పుడు పాండవులు నడయాడిన ప్రాంతంగా చెప్పే ఈ గుట్టల్లో వింతలు అన్నీఇన్నీ కావు. కొండపై పెద్ద పెద్ద రాళ్లతో నిర్మించిన ద్వారం అందరినీ ఆకర్షిస్తుంది. అక్కడికి సమీపంలో నాగుపాము పడగ ఆకారంలో పెద్ద గుహ తారసపడుతుంది. ఈ గుహకు ఎదురుగా మేకల బండ, కిందివైపు కుంతీ గుహలు ఉంటాయి. వీటి పక్కనే మంచినీటి గుహ ఉంటుంది. గుహలోని మంచినీటి చెలిమెలో రుచికరమైన చల్లని నీళ్లుంటాయి. మండువేసవిలోనూ చెలిమె ఎండిపోవడం ఉండదు. గుట్టలపై పాండవులు రథాలపై తిరిగిన గుర్తులు, భీముడి పాదాల గుర్తులు, భారీ రాళ్లతో నిర్మించిన కోట కనబడతాయి. ఇవన్నీ పర్యాటకులను ఆశ్చర్యపరుస్తాయి. వర్షాలు కురిసే వేళ.. పాండవుల గుట్టపై నుంచే జాలువారే నీళ్లు.. అందమైన జలపాతాలను మరిపిస్తాయి.

**రాక్‌క్లైంబింగ్‌కు ప్యాకేజీ**

ప్రతి శని, ఆదివారాల్లో భూపాలపల్లి జిల్లా ఎకోటూరిజం విభాగం ఆధ్వర్యంలో రాక్‌క్లైంబింగ్ జరుగుతుంటుంది. ప్యాకేజీ ధర రూ.500. రాక్‌క్లైంబింగ్, హైకింగ్, ర్యాపెలింగ్ క్రీడలు ఉంటాయి. మధ్యాహ్నం రుచికరమైన భోజనం అందిస్తారు. క్రీడల్లో పాల్గొనేవారికి హెల్మెట్, గ్లౌజెస్ వంటివి ఇస్తారు. మరిన్ని వివరాల కోసం సందర్శించవచ్చు.

**ఇలా చేరుకోవచ్చు**

వరంగల్– భూపాలపల్లికి మధ్యలో రేగొండ మండలంలోని తిరుమలగిరి సమీపంలో ఈ గుట్టలున్నాయి. వరంగల్ నగరానికి 50 కిలోమీటర్ల దూరంలో, భూపాలపల్లికి 30 కిలోమీటర్ల దూరంలో ఉంటాయి. వరంగల్ నుంచి భూపాలపల్లి, కాళేశ్వరం వెళ్లే బస్సులు రేగొండ మీదుగానే వెళ్తాయి. రేగొండ నుంచి 5 కిలోమీటర్లు వెళ్తే పాండవులగుట్టలు చేరుకోవచ్చు. ఆటోలు అందుబాటులో ఉంటాయి.

**వరద పాశం..**

పాండవుల గుట్టల్లో శిలాయుగం నాటి ఆనవాళ్లున్నాయి. చెట్ల ఆకుపసరుతో వేసిన వర్ణచిత్రాలు మరో ఆకర్షణ. నాగుపాము పడగ గుహలో.. పాండవులు హోమం చేస్తున్నట్టున్న చిత్రం దర్శనమిస్తుంది. ఈ గుహకో ప్రత్యేకత ఉంది. వర్షాలు సకాలంలో కురువకపోతే చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఇక్కడికి వచ్చి పాలు, బియ్యం, బెల్లంతో అన్నం వండి ప్రత్యేక పూజలు చేస్తారు. దీనిని వరదపాశం అంటారు. దీనిని తయారు చేసే క్రమంలో అన్నం ఎటువైపు పొంగితే.. ఆ దిక్కులో ఉన్న గ్రామాల్లో వర్షాలు పడతాయని ఓ నమ్మకం. ఇన్ని ప్రత్యేకతలున్న పాండవులగుట్ట అభివృద్ధికి అటవీశాఖ ప్రత్యేక ప్రణాళికలు అమలుపరుస్తోంది.

# వెన్నెల్లో.. రామచంద్రుడు దొంగలు కట్టిన గుడి

ఏకశిలానగరం..కానీ ఓరుగల్లు కాదు! తెలుగునాట సీతారామలక్ష్మణులు కొలువుదీరిన పుణ్యధామం.. కానీ భద్రాద్రి కాదు! వాల్మీకి రామాయణంలో కనిపించనిది.. వెన్నెల వెలుగుల్లో మురిపించేది.. ఒకే క్షేత్రం. అదే ఒంటిమిట్ట! ఆంధ్రప్రదేశ్‌లో అపర భద్రాచలంగా పేరొందిన ఈ దివ్యక్షేత్రం శ్రీరామనవమికి సర్వాంగ సుందరంగా ముస్తాబవుతోంది.

ఒంటిమిట్టకు ఆ పేరు ఇద్దరు దొంగల వల్ల వచ్చింది. వంటడు, మిట్టడు అనే ఇద్దరు దొంగలు దారిదోపిడీలు చేస్తూ.. దోచుకున్న ధనాన్ని ఒంటిమిట్ట గుహల్లో దాచుకునేవారు. కోదండరాముడు ఆ దొంగల బుద్ధి మార్చి వారిని సన్మార్గంలో నడిచేలా అనుగ్రహించాడట. ఆ ఇద్దరూ స్వామివారికి గుడి కట్టించారని చెబుతారు. అలా ఈ క్షేత్రానికి ఒంటిమిట్ట అని పేరు వచ్చింది.



ఆంధ్రప్రదేశ్‌లోని కడప జిల్లాలో ఉంది ఒంటిమిట్ట. చుట్టూ కొండలు, పచ్చని పంటపొలాల మధ్యలో ఉంటుంది ఇక్కడి కోదండ రామాలయం. అపురూప శిల్పసంపదతో అలరారుతున్న ఈ దేవాలయ నిర్మాణంలో చోళరాజులు, విజయనగర రాజులు, మట్టిరాజుల కళావైభవం కనిపిస్తుంది. రాజగోపురాలపై అందమైన శిల్పాలు కనువిందు చేస్తాయి. ఆలయ మంటపంలోని ప్రతి స్తంభం ఒక కళారూపాన్ని ప్రదర్శిస్తుంది.

యుగయుగాల క్షేత్రం ఒంటిమిట్ట ఆలయం వెనుక పౌరాణిక గాథలు ఎన్నో ఉన్నాయి. త్రేతాయుగంలో శ్రీరాముడు సీతాలక్ష్మణులతో కలిసి ఇక్కడికి వచ్చి రాక్షసులను సంహరించాడట. దానికి కృతజ్ఞతగా మునులు ఏకశిలపై సీతారామ లక్ష్మణుల రూపాలను చెక్కారట. అందుకే ఇది ఏకశిలానగరమైంది. ద్వాపరయుగంలో జాంబవంతుడు ఈ మూర్తిని శాస్త్రోక్తంగా ప్రతిష్ఠ చేశాడట. చతుర్దశి నాడు.. ఒంటిమిట్ట ఆలయంలో ప్రత్యేకతలు ఎన్నో.



సాధారణంగా శ్రీరామనవమి నాడు సీతారాముల కల్యాణం నిర్వహిస్తుంటారు. ఇక్కడ మాత్రం చైత్ర శుద్ధ చతుర్దశి నాడు కల్యాణం చేస్తారు. రామాయణం ప్రకారం సీతారాముల వివాహం చైత్ర మాసంలో ఉత్తర ఫల్గుణీ నక్షత్రంలో జరిగింది. ఒంటిమిట్టలోనూ అదే రోజున కల్యాణం చేయాలని విజయనగర సామ్రాజ్య నిర్మాతల్లో ఒకరైన బుక్కరాయలు నిర్ణయించారట. తొలికల్యాణ మహోత్సవానికి ఉత్తరఫల్గుణి నక్షత్రం ఘడియలు రాత్రి పూట ఉండటంతో రాత్రివేళలోనే కల్యాణం జరిపించారు. నాటి నుంచి నేటి వరకు చతుర్దశి వెన్నెల్లో స్వామివారి పెళ్లి నిర్వహిస్తున్నారు. ఒంటిమిట్ట గర్భాలయంలో ఆంజనేయుడి విగ్రహం కనిపించదు. పవన సుతుడు.. సంజీవరాయుడిగా ఆలయం ఎదురుగా ఉంటాడు. బమ్మెర పోతన భాగవత కావ్యాన్ని ఇక్కడే రాశారని చెబుతారు. ఒంటిమిట్టకు ఏడాది పొడుగునా పర్యాటకుల తాకిడి ఉంటుంది. శ్రీరామనవమి సందర్భంగా, చతుర్దశి రోజు జరిగే కల్యాణాన్ని తిలకించడానికి ఈ క్షేత్రానికి అసంఖ్యాకంగా భక్తులు తరలివస్తారు. స్వామివారి సేవలో తరించి.. కోదండరాముడి కొండంత దీవెనలు అందుకొని తిరుగు ప్రయాణం అవుతారు.

**ఇలా చేరుకోవచ్చు**

ఒంటిమిట్ట కడప నుంచి 32 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. కడప నుంచి బస్సులు, ట్యాక్సీల్లో ఇక్కడికి చేరుకోవచ్చు. తిరుపతి నుంచి వచ్చే వారు రైలులో నందలూరుకు చేరుకుని అక్కడి నుంచి బస్సులో వెళ్లొచ్చు.

# ఎల్లారికీ స్వాగతం



**కొండలు, గుట్టలు గుండా వెళ్లిపోతుంటే ఎల్లాగ ఉంటుంది?ఆ కొండవాలులో తేయాకు తోటలు పరుచుకుంటే మనసుకు ఎల్లాగ అనిపిస్తుంది?అడపాదడపా జలపాతాలు పలకరిస్తే ఆ ప్రయాణం ఎల్లాగ సాగుతుంది?మధ్యలో ఆధ్యాత్మిక, విహార కేంద్రాలు ఎదురైతే మరి ఎల్లాగ ఉంటుందో చూడాలని ఉందా.. అయితే ఎల్లాకేగాల్సిందే! శ్రీలంకలోని కాండీ నుంచి మొదలయ్యే రైలు మార్గంలో ప్రయాణించాల్సిందే !!!భారతావనిలో కశ్మీరం.. ఇండోనేషియాలో బాలి ఎలాగో.. శ్రీలంకలోనూ ఓ అద్భుతం దాగుంది. చిట్టిదేశం హృదయస్థానంలో పచ్చల పతకంలా మెరిసిపోతూ ఉంటుందా ప్రాంతం. మధ్య శ్రీలంకలోని సింహభాగం ఎత్తయిన కొండలు, గుట్టలే. అంతులేని ప్రకృతి సంపదతో అలరారుతూ దర్శనమిస్తుంది. ఈ సింహళ సౌందర్యాన్ని మనసారా ఆస్వాదించాలంటే అనువైన మార్గం రైలు ప్రయాణమే! లంకలోని ప్రధాన నగరాల్లో ఒకటైన కాండీ నుంచి ఎల్లా మీదుగా బాదుల్లా వరకు ప్రయాణిస్తే చాలు.. లంకెంత అందంగా ఉంటుందో తెలుస్తుంది. లంకంత ఆనందం లభిస్తుంది.**



### వనం ఒడిలో నుంచి..

కాండీ నుంచి బాదుల్లాకు విరివిగా రైళ్లున్నాయి. శ్రీలంక రాజధాని కొలొంబో నుంచీ కాండీ మీదుగా కొన్ని రైళ్లున్నాయి. కాండీ–బాదుల్లా మధ్య దూరం సుమారు 175 కిలోమీటర్లు ఉంటుంది. ఈ చిన్ని దూరమే జీవితానికి సరిపడా జ్ఞాపకాలను ఇస్తుంది. బాదుల్లా కన్నా ముందు ఎల్లా రైల్వేస్టేషన్ వస్తుంది. కాండీ నుంచి ఎల్లా వరకూ ఉన్న 140 కి.మీ. మార్గం పర్యాటకులకు స్వర్గధామంగా చెబుతారు. లంక ప్రకృతి సంపదంతా ఈ దారిలోనే దారికాచిందా అన్నట్టు ఉంటుంది. కాండీ దాటిన కాసేపటికి రైలు వనం ఒడిలోకి ప్రవేశిస్తుంది. దట్టమైన అడవిలో కాసేపు.. కొండల్లో ఇంకాసేపు.. టీ ఎస్టేట్స్ దాటుకుంటూ దూసుకుపోతుంది. రైలు ఎక్కింది మొదలు ప్రయాణికులకు నేత్రపర్వమే! ఎటు చూసినా పచ్చదనమే. ఎటు చూడాలో తెలియదు. ఎంతసేపు చూసినా తృప్తి కలగదు. మేఘాలతో కబుర్లు చెప్పే గిరులు, వాటి నిండా తరులు, వాటి మీదుగా వీచే చల్లటి గాలులతో మనసు ఉల్లాసభరితం అవుతుంది. అంతలోనే వంతెనెక్కిన రైలు లయ మార్చి ప్రయాణికుల ఉత్సాహానికి వంతపాడుతుంది. కాసేపటికి సొరంగంలోకి దూసుకెళ్లి.. నానా హంగామా చేస్తుంది. అందులో నుంచి తేరుకునేలోపే.. ఇరువైపులా జలపాతాలను చూపించి ఆనందం పాలు పెంచుతుంది. ఈ సంతోషం కోసం దేశవిదేశాల నుంచి పర్యాటకులు లంకకేగుతారు. కేవలం కాండీ–ఎల్లా రైలు ప్రయాణం కోసమే ఇక్కడికి వచ్చే పర్యాటకులూ ఉన్నారు. ఆరు గంటల పాటు సాగే ప్రయాణం ఆశ్చర్యానందాలను కలగజేస్తుంది.

### ప్రయాణం పరిపూర్ణం..

కాండీ–ఎల్లా రైలు మార్గానికి ఎంత పేరుందో.. దారి వెంట ఉన్న పర్యాటక కేంద్రాలూ అంతే ప్రాశస్త్యం కలిగి ఉన్నాయి. హాటన్, నువర ఎలియా, హపుతలే తదితర ప్రదేశాలు శ్రీలంక పర్యాటక వింతల్లో గుర్తింపు ఉన్నవే. ఆయా ప్రాంతాల్లో రైలు దిగి.. ఓ రోజంతా అక్కడి విశేషాలు చూసి.. మర్నాడు ప్రయాణాన్ని కొనసాగిస్తారు ఔత్సాహికులు. సమయం లేదనుకున్న వాళ్లు రైలు ప్రయాణంతో సరిపుచ్చుకుంటారు. ఏది ఎంచుకున్నా పర్యటన పరిపూర్ణం అయిందనే అనుభూతి తప్పకుండా కలుగుతుంది.ఆనందం అంచెలంచెలుగా కాండీ–హాటన్ (45 కి.మీ.) కాండీ నుంచి ప్రయాణం మొదలయ్యాక మొదటగా వచ్చే పర్యాటక కేంద్రం హాటన్. కొండ ప్రాంతం కావడంతో వాతావరణం చల్లగా ఉంటుంది. ఇక్కడికి సమీపంలో ఆడమ్స్ పీక్ పర్వతం ఉంటుంది. 2243 మీటర్ల ఎత్తుండే గిరిపై ట్రెక్కింగ్ ఈవెంట్లు జరుగుతుంటాయి. సూర్యోదయానికి ముందే కొండ అంచుకు చేరుకుని తొలిసంధ్యను ఆస్వాదిస్తారు. ఈ గిరిపై హిందూ, బౌద్ధ ఆలయాలున్నాయి. దీనిని శ్రీపాద గిరిగా భావిస్తారు. పరమశివుడు ఇక్కడ పాదం మోపాడని హిందువులు, బుద్ధుడి పాదముద్రగా బౌద్ధులు, ఆడమ్స్ తొలి అడుగు వేసింది ఇక్కడేనని ఇతర మతాల వారు విశ్వసిస్తారు. హాటన్– నాను ఒయా (38 కి.మీ.) లంకలోని ప్రధాన పర్యాటక కేంద్రాల్లో ఒకటి నువర ఎలియా. ఈ పట్టణ శివారులో నాను ఒయా రైల్వే స్టేషన్ ఉంటుంది. హాటన్ నుంచి నాను ఒయా మార్గంలో తేయాకు తోటలు విస్తారంగా ఉంటాయి. నువర ఎలియా పౌరాణిక ప్రాశస్త్యం ఉన్న ప్రాంతం. సీతాదేవిని అపహరించిన రావణుడు.. ఆమెను ఈ ప్రాంతంలోనే ఉంచాడని చెబుతారు. ఇందుకు నిదర్శనంగా నువర ఎలియాకు మూడున్నర కిలోమీటర్ల దూరంలో సీతా అమ్మన్ ఆలయం కనిపిస్తుంది. సీతమ్మను బంధించి ఉంచిన అశోకవనం ఆలయానికి సమీపంలోనే ఉంటుంది. ఈ ప్రాంతంలో ఆంజనేయుడి పాదముద్రలనూ చూడొచ్చు గాల్వేస్ ల్యాండ్ నేషనల్ పార్క్, లవర్స్‌లీప్ జలపాతం ఇక్కడ ప్రధాన ఆకర్షణలు.

### ఇలా వద్దు..

లంకలో ఊరూరా బౌద్ధ ఆరామాలు దర్శనమిస్తాయి. బుద్ధుడి విగ్రహానికి వీపు చేసి నిలబడొద్దు బుద్ధుడికి అభిముఖంగా ఉండి ఫొటోలు దిగొచ్చు కానీ, బుద్ధుడికి వీపు చూపిస్తూ ఫొటోలు దిగకూడదు.

బుద్ధుడి బొమ్మలున్న దుస్తులు ఇక్కడ ధరించకూడదు.

అనుమతి లేకుండా బౌద్ధ భిక్షువుల ఫొటోలు తీయకూడదు. ఒకవేళ అనుమతిచ్చినా.. అతిగా నవ్వడం, వేళ్లతో వింత సంజ్ఞలు చేస్తూ ఫొటోలు దిగకూడదు.

### ఏ కాలం.. అనుకూలం?

భారీ వర్షాలు కురిసే అక్టోబరు–నవంబరు మినహా మిగతా కాలమంతా మధ్య శ్రీలంక పర్యటనకు అనుకూలం. ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో ఆహ్లాదకరమైన వాతావరణం ఉంటుంది.



జనవరి–ఏప్రిల్ వరకు ప్రశాంతంగా ఉంటుంది

### హపుతలే–ఎల్లా(25 కి.మీ.)

కాండీ నుంచి హపుతలే వరకు ప్రయాణమే అద్భుతం అనుకుంటే.. ఇక్కడి నుంచి ఎల్లా మార్గం మహాద్భుతమని అభివర్ణిస్తారు. రైలు మార్గం దట్టమైన అడవి గుండా సాగుతుంది. ఆకాశాన్నంటే చెట్లు, అంతు తెలియని లోయలతో ఆశ్చర్యకరంగా ఉంటుందీ దారి. మార్గం మధ్యలో నైన్‌ఆర్చ్ బ్రిడ్జ్ వస్తుంది. వంతెన చుట్టుపక్కల చూసేందుకు పర్యాటకులు క్యూ కడతారు. ఎల్లా సమీపంలో రావణ జలపాతం అద్భుతంగా ఉంటుంది. రావణ గుహలనూ చూడొచ్చు నగరం శివారులో జలపాతాలు, వ్యూపాయింట్లు మరెన్నో ఉంటాయి. ఈ రైలు మార్గంలోని ప్రధాన పర్యాటక కేంద్రాల్లో బస సౌకర్యం ఉంది. రోజుకు రెండు ప్రాంతాలు చుట్టేసినా.. రెండు రోజుల్లో కాండీ–ఎల్లా ప్రయాణం విజయవంతంగా పూర్తి చేసుకోవచ్చు?

హైదరాబాద్ నుంచి శ్రీలంక రాజధాని కొలొంబో వరకు నాన్‌స్టాప్ విమాన సర్వీసు ఉంది. చెన్నై నుంచి విమానాలు ఎక్కువగా అందుబాటులో ఉంటాయి. టికెట్ ధర రూ.4,200 నుంచి రూ.8,500 మధ్య ఉంటుంది. శ్రీలంక వెళ్లే భారతీయ పర్యాటకులకు వీసా ఆన్ అరైవల్ లభిస్తుంది. దీని కోసం కనీసం ఆరునెలల గడువు ఉన్న పాస్‌పోర్ట్, వ్యక్తిగత ధ్రువీకరణ పత్రం ఉండాలి. 30 రోజుల గడువుతో అనుమతిస్తారు.

### నాను ఒయా–హపుతలే(32 కి.మీ.)

ఈ మార్గంలో వచ్చే మరో అందమైన ప్రాంతం హపుతలే. చిన్న పట్టణంలో టీ ఫ్యాక్టరీని సందర్శించవచ్చు సమీపంలో జలపాతాలున్నాయి. లిప్టన్ వ్యూ పాయింట్ ప్రధాన పర్యాటక కేంద్రం.

### నో ఆన్‌లైన్ సేవలు

లంకలో రైళ్లకు ఆన్‌లైన్‌లో టికెట్లు బుక్ చేసుకునే అవకాశం లేదు. 45 రోజుల ముందు నుంచి అడ్వాన్స్ బుకింగ్ ఇస్తారు. ప్రయాణం రోజే టికెట్లు తీసుకోవచ్చు కాండీ నుంచి ఎల్లాకు గంటకో రైలు ఉంటుంది.



# కింద గుర్రాల బారు తప్పక చూడండి

**తిరువనంతపురం పద్మనాభస్వామి సంపద అనంతం. ఆలయంలోని ఆరు నేలమాళిగల్లో అంతులేని ఐశ్వర్యం ఉందని తెలుసుకొని ఆశ్చర్యపోయాం. ఆయన సన్నిధికి కొంత దూరంలో మరో మాలిగ ఉంది. ఇక్కడా అనిర్వచనీయమైన సంపద ఉంది. కాకపోతే అవి కాసులో, స్వామివారికి ట్రావెన్‌కోర్ రాజులు ఇచ్చిన కానుకలో కావు.. అందమైన సౌధం. అణువణువునా అద్భుతమైన నిర్మాణ వైచిత్రితో అలరారుతున్న ధామం. కట్టడంలో, కళాసేవలో కేరళ సంస్కృతికి అద్దం పడుతున్న కుటీర మాలిగ గురించి మరింత వివరంగా..**



కుటీర మాలిగలో ఏటా సంగీత సమ్మేళనం జరుగుతుంటుంది. మహల్ నిర్మాత రాజా స్వాతి తిరునల్ పేరిట ప్రతి సంవత్సం జనవరిలో వారం రోజుల పాటు సంగీత కచేరీలు జరుగుతాయి. దేశంలోని లబ్ధప్రతిష్ఠులైన సంగీతకారులు ఈ పండగలో పాల్గొని ఆహూతులకు వీనులవిందు చేస్తారు. సంగీతోత్సవాన్ని తిలకించేందుకు ప్రత్యేకంగా తిరువనంతపురం విచ్చేస్తుంటారు పర్యాటకులు.

అనంతపద్మనాభస్వామి ఆలయానికి ఆగ్నేయం దిక్కున అందమైన భవనం ఒకటుంది. కేరళలో సంప్రదాయ శైలిలో.. ఏటవాలు పైకప్పుతో, పెద్దపెద్ద అరుగులతో అలరిస్తూ కనిపిస్తుంది. ట్రావెన్‌కోర్ మహారాజు స్వాతి తిరునల్ రామ వర్మ హయాంలో ఈ భవనం నిర్మితమైంది. 18వ శతాబ్దం ద్వితీయార్థంలో దీనిని కట్టారు. టేకు, రోజ్ కలపతో తీర్చిదిద్దిన స్తంభాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. గుర్రాలతో తీర్చిదిద్దిన స్తంభాలు పైకప్పును మోస్తుంటాయి. బయట నుంచి చూస్తే చూరు కింద నిలబడిన గుర్రాల బారులా కనిపిస్తుందీ దృశ్యం. భవనం చుట్టూరా పదుల సంఖ్యలో గుర్రాలు ఉన్నా.. అన్నీ కవలల్లా కనువిందు చేస్తుంటాయి. కుటీర అంటే మలయాళంలో గుర్రం అని అర్థం. అందుకే గుర్రాల భవనాన్ని కుటీర మాలిగ అంటారు.

### గదికో నమూనా

కుటీర భవనం ఆవలి వైపు అచ్చెరువొందే శిల్పాలు ఉంటే.. లోపలి వైపు మహత్తరమైన దృశ్యాలు కనిపిస్తాయి. గ్రానైట్, మార్బుల్‌తో తీర్చిదిద్దిన గచ్చు నిగనిగలాడుతూ దర్శనమిస్తుంది. కేరళ సంప్రదాయాన్ని ప్రతిబింబించే విగ్రహాలు, హస్తకళాకృతులు సందర్శకులకు ఆహ్వానం పలుకుతాయి. రెండు శతాబ్దాల చరిత్ర ఉన్న కుటీర మాలిగ మ్యూజియంగా తీర్చిదిద్దారు. 1995 నుంచి సందర్శకులను లోనికి అనుమతిస్తున్నారు. భవనంలో ఎనభై గదులు ఉండగా.. 20 గదులు మాత్రమే తెరిచి ఉంచుతున్నారు. ఇందులో 16 గదులు 16 నమూనాల్లో ఉండటం విశేషం. ఈసారి తిరువనంతపురం వెళ్లినప్పుడు పద్మనాభుడి దివ్యమంగళ విగ్రహంతో పాటు కుటీర భవన సౌందర్యాన్ని తప్పక దర్శించండి.



# విహారంలో వికారమా?



ప్రయాణం చేస్తే చాలు..కొంతమంది తలనొప్పి, నీరసం, శరీరమంతా నొప్పిగా ఉంటుంది. బస్సుల్లో, రైళ్లలో అయితే చెప్పనక్కర్లేదు. వరుసపెట్టి వాంతులు చేస్తుంటారు. అలా వాంతులు రాకుండా ఉండాలంటే ఈ చిట్కాలు ఫాలో అవ్వండి.

- మద్యం సేవించడం, పొగ తాగడం చేయరాదు. ఇలా చేస్తే సమస్యను మనమే కొని తెచ్చుకున్నట్టు. ఉప్పు ఎక్కువగా ఉన్న ఆహారాలను కూడా తినరాదు.
- ప్రయాణం చేసేటప్పుడు చివరి సీట్లో కూర్చోకండి. చాలామంది కిటీకి పక్క సీటును ఇష్టపడి మరీ కూర్చుంటారు. అది కూడా ఒక కారణమే.
- ముఖ్యంగా ప్రయాణంలో పుస్తకాలు చదువకూడదు. అలా చదువడం వల్ల కంటిచూపు తగ్గే ప్రమాదం ఉంటుంది. అలాంటి భావన కలిగి వాంతులు రావొచ్చు.
- వాహనాల నుంచి వచ్చే ఉద్ఘారాలు, డీజిల్, పెట్రోల్, ఇతర వ్యక్తుల చెమట వాసన వల్ల కూడా ఒక్కోసారి వాంతులు అవుతాయి. సువాసన వెదజల్లే పువ్వుల వాసన పీల్చుకుంటే ఫలితం ఉంటుంది.
- అన్నింటికంటే ఎక్కువ ఉపయోగపడేది నిమ్మకాయ. దూర ప్రయాణాలు చేసేటప్పుడు ఒక నిమ్మకాయను వెంటపెట్టుకుంటే చాలు. వాంతి వచ్చేటట్టు ఉంటే దాని వాసన పీల్చుకుంటే సరిపోతుంది. నిమ్మరసం తాగినా ఫర్వాలేదు.
- ముందస్తుగానే వాంతి వస్తుందన్న భావన ఉన్నవారు ప్రయాణానికిముందు అల్లం రసాన్ని తీసుకోవాలి.